మన సమగ్ర

# ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY








| రాజన్న సిరిసిల్ల | శనివారం | 08.08.2026 | సంపుటి : 01 | సంచిక : 217 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SATURDAY | 08.08.2026 | Volume : 01 | Issue :217 | Pages : 12 | Cost : 2/- |


# 10న 'సాగర్'లో వరుణయాగం

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- పూర్ణాహుతిలో పాల్గొననున్న రేవంత్



**హైదరాబాద్,ఆగస్టు 7 :** రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి నదులు, జలాశయాలు జలకళ సంతరించుకోవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం వరుణ యాగం నిర్వహిం చాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఆగస్టు 10వ తేదీన ఉమ్మడి నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ ప్రాంగణ ంలో ఈ యాగం వైభవంగా జరగనుంది. ఎల్ నినో ప్రభావం నుంచి విముక్తి కలిగి, కృష్ణా-గోదావరి నదులతో పాటు రైతాంగం సుభిక్షంగా ఉండాలనే ప్రత్యేక సంకల్పంతో ఈ మహా క్రతువును చేపడుతున్నారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన వేద పండితులు, అర్చకులతో పాటు మొత్తం 108 మంది రుత్వికులు మిగతా2లో...



# తెలంగాణలో అధికారంలోకి రావడమే బీజేపీ లక్ష్యం

**ఒంటరి పోరాటంతోనూ అధికారం సాధిస్తాం**

**బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు వెల్లడి**

**న్యూఢిల్లీ,ఆగస్టు 7 :** తెలంగాణలో అధికారంలోకి రావడమే బీజేపీ టార్గెట్ అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. అధికారం చేపట్టే విషయంలో ఎవరితోనూ పొత్తు ఉండదని పేర్కొన్నారు. తెలంగాణలో జనసేనతో సహా ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోబోమని ఆయన తేల్చి చెప్పారు. అయితే, ఎన్డీయే కూటమిలో జనసేన పార్టీ భాగస్వామి అని, దానిపై జాతీయస్థాయిలోనే నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ భేటీ అయ్యారు.

మిగతా2లో...



# చిన్నతరహా పరిశ్రమలకు పెద్దపీట

- చేతివృత్తులు, రైతులకు మార్కెట్ అవకాశాలు
- బ్రిక్స్ మంత్రుల సమావేశంలో నిర్ణయం
- కేంద్రమంత్రి పీయూష్ గోయల్

**జైపూర్,ఆగస్టు 7 :** దేశంలోని చిన్న తరహా పరిశ్రమలు, చేతివృత్తుల కళాకారులు, రైతులు, మత్స్యకారుల ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో అవకాశాలు పెంచేందుకు వీలుగా కేంద్రం సరికొత్త చర్యలు తీసుకుంది. ఇందుకోసం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల మిగతా2లో...



# అమెరికాలో జన్మహక్కు పౌరసత్వం కఠినతరం

**- కీలక నిర్ణయం దిశగా ట్రంప్ ముందడుగు**

**న్యూఢిల్లీ,ఆగస్టు 7 :** అమెరికాలో జన్మహక్కు పౌరసత్వం నిబంధనలను కఠినతరం చేసే దిశగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక ముందడుగు వేశారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు నుంచి ఎదురుదెబ్బ తగిలిన కొన్ని వారాలకే, ఆ నిబంధనలను పరిమితం చేసేలా రెండు కొత్త ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై గురువారం ఆయన సంతకం చేశారు. గతంలో జారీ చేసిన విస్తృత ఆదేశాలతో పోలిస్తే ఇవి పరిమిత స్థాయిలో ఉన్నప్పటికీ, వీటిపై మిగతా2లో...

# చేనేత సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

- పీపుల్స్ ప్లాజాలో చేనేత ప్రదర్శన ప్రారంభం
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి


2లో

# మనం నాటే మొక్క... భవిష్యత్ తరాలకు మేలు

**చేనేత వస్త్రాలు వినియోగించాలి : మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్, మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు ఎంతో మేలు**


2లో

# రైతులు ఆందోళన చెందొద్దు

**- కృష్ణా జలాల్లో రాష్ట్ర హక్కులను సాధించి తీరుతాం : మంత్రి (జూపల్లి కృష్ణారావు**


2లో





Scanned with OKEN Scanr







# నేతన్న కడుపు కొడుతున్న కాంగ్రెస్ సర్కారు

**బీజేపీ నిర్ణయాలతో చేనేత రంగానికి తీవ్ర అన్యాయం**

**5 శాతం జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి**

**చేనేత సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలి**

**సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ బహిరంగలేఖ**

**హైదరాబాద్,ఆగస్టు 7 :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నేతన్నల కడుపు కొడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రంలోని నేతన్నల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శుక్రవారం ఆయన బహిరంగ లేఖ రాశారు. కేసీఆర్ హయాంలో అమలైన మిగతా2లో...

# చేనేత సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

**హైదరాబాద్,ఆగస్టు 7 :** తెలంగాణలో అధికారంలోకి రావడమే బీజేపీ చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.
జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. పీపుల్స్ ప్లాజాలో 100కు పైగా చేనేత స్టాల్స్ ప్రారంభించినట్లు తెలిపారు. ఆగస్టు 7 నుంచి 16 వరకు చేనేత వస్త్ర ప్రదర్శన కొనసాగుతుందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత పురస్కార గ్రహీతలను సత్కరిస్తామని చెప్పారు. చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి నేతన్నలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. భారతీయ సంస్కృతి, వారసత్వానికి చేనేత ప్రతీకన్నారు. గద్వాల, పోచంపల్లి, నారాయణపేట చేనేతకు ప్రపంచస్థాయిలో గుర్తింపు ఉందని మంత్రి తెలిపారు. చేనేత కార్మికుల జియో ట్యాగింగ్‌లో తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు.
యువతకు ఆధునిక చేనేత నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. 'నేతన్న భరోసా' కింద ఏడాదికి రూ.18 వేల ఆర్థిక సాయం అందజేస్తున్నామని, 'నేతన్నకు భద్రత' పథకంలో రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. చేనేత రుణమాఫీకి రూ.49.27 కోట్లు విడుదల చేశామన్నారు. చేనేత రంగానికి మొత్తం రూ.980 కోట్లు ప్రభుత్వ విడుదల చేసినట్లు చెప్పారు. వేములవాడ యార్న్ డిపో ద్వారా 3096 మెట్రిక్ టన్నుల నూలు సరఫరా అవుతోందని అన్నారు. పెండింగ్‌లో ఉన్న చేనేత సహకార సంఘాల ఎన్నికల నిర్వహిస్తామన్నారు. రైతన్నకు, నేతన్నకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# నీట్ ప్రశ్నలు లీక్ చేసింది ఆ ముగ్గురే

**న్యూఢిల్లీ,ఆగస్టు 7 :** నీట్ యూజీ పేపర్ లీకేజీ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన విషయం విదితమే. పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనంటూ న్యూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు చేసిన సుదీర్ఘ పోరాటం విజయాన్ని సాధించింది. ఎట్టకేలకు మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. అయితే 2026 నీట్ యూజీ పేపర్ ఎలా లీకైందన్న అంశంపై సీబీఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. 94 పేజీలతో సీబీఐ ఓ నివేదికను తయారు చేసింది. సీబీఐ ఛార్జ్‌షీట్ వివరాల ప్రకారం ... ముగ్గురు సబ్జెక్టు నిపుణులు ప్రశ్నలను కంఠస్థం చేసి, చిట్టాల మీద రాసుకుని, బుక్స్‌లో సంబంధిత పేరాగ్రాఫ్‌లను మార్క్ చేసి మరీ పేపర్ లీకేజీకి పాల్పడ్డారు. **క్వశ్చన్ పేపర్ల తయారీ బృందంలో ఆ ముగ్గురు ....**నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి సంబంధించిన బృందంలోని ముగ్గురు సబ్జెక్ట్ నిపుణులు పేపర్ లీకేజీకి పాల్పడ్డారని సీబీఐ తెలిపింది. క్వశ్చన్ పేపర్లను తయారు చేసే బృందంలో ఆ ముగ్గురూ ఉన్నారనీ, పీవీ కులకర్ణి, మనీశ్ మాంధారే, మనీషా హవల్దార్.. అనే ముగ్గురు నీట్ యూజీ పేపర్ లీకేజీకి కారణమని ప్రాథమికంగా గుర్తించినట్టు తెలిపింది. కెమిస్ట్రీ సబ్జెక్టులో కులకర్ణి నిపుణుడు. వృక్ష శాస్త్రంలో మాంధారే, భౌతిక శాస్త్రంలో హవల్దార్ నిపుణులు. నీట్ పేపర్ లీకేజీ కేసులో ఇప్పటివరకు మొత్తం 13 మంది నిందితులను సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. ఎన్టీఏ సెంటర్‌లో ప్రశ్నాపత్రాలను తయారు చేస్తున్న సమయంలో... ఈ ముగ్గురు నిందితులు ప్రశ్నలను కాపీ చేసి వాటిని చీటీలపై రాసుకున్నారనీ, కొన్ని ప్రశ్నలను ఎన్సీఈఆర్టీ బుక్స్‌లో ఉన్న పేరాగ్రాఫ్‌ల్లో మార్క్ చేసినట్టు సీబీఐ ఛార్జ్‌షీట్ ద్వారా వివరించింది. **డిజిటల్ వాడకుండా ...**ఆ ముగ్గురు నిందితులకు ఎన్టీఏలో క్వశ్చన్ సెట్టింగ్, ట్రాన్స్‌లేషన్ సెక్షన్లకు యాక్సెస్ ఉందని సీబీఐ ఛార్జ్‌షీట్ ద్వారా తెలిసింది. ఎన్టీఏ సెంటర్ నుంచి సేకరించిన సమాచారాన్ని నమ్మకమైన వ్యక్తులు, కోచింగ్ సెంటర్ల ద్వారా విద్యార్థులకు చేరేలా చేశారనీ, అయితే ఈ ప్రక్రియ డిజిటల్ విధానాలను వాడకుండా .. నిందితులు తప్పించుకునే ప్రయత్నం చేశారని తెలిపింది. ఆర్థికంగా లాభపడేందుకు, ట్యూషన్ విద్యార్థుల్లో సక్సెస్ రేటును పెంచేందుకు నిందితులు ఇలా చేశారని సీబీఐ పేర్కొన్నది. ప్రయివేటు కోచింగ్ సెషన్స్ సందర్భాల్లో లీక్ చేసిన ప్రశ్నలను విద్యార్థులతో రాయించారని, వాటికి సంబంధించిన ఆధారాలను సేకరించినట్టు కూడా సీబీఐ తన ఛార్జ్‌షీట్‌లో తెలిపింది. తేలికైన ప్రశ్నలను కంఠస్తం చేసి, ఆ తర్వాత తమ హోటల్ రూమ్‌లో వాటిని పేపర్‌పై రాసుకునేవారని ఛార్జ్‌షీట్‌లో సీబీఐ అధికారులు తెలిపారు.**అనేక బ్యాంక్ అకౌంట్లు, లాకర్లు, డీమాట్ అకౌంట్లు సీజ్ ..!** గత మే 12 వ తేదీన పేపర్ లీకేజీ కేసులో సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. 72 మంది ఆఫీసర్లతో బృందాలను ఏర్పాటు చేసింది. 8 మంది సైబర్ ఫోరెన్సిక్ నిపుణులు కూడా సీబీఐ విచారణకు సహకరించారని తెలిపింది. మహారాష్ట్ర, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీతో పాటు ఇతర రాష్ట్రాల్లోని 92 ప్రాంతాలలో సోదాలు చేపట్టారు. ఆ తనిఖీల్లో డిజిటల్, కమ్యూనికేషన్ డివైస్‌లు, డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న ఆధారాలకు చెందిన ఫోరెన్సిక్ ఇమేజింగ్ జరిగినట్లు సీబీఐ వెల్లడించింది. మే 13వ తేదీన ఈ కేసులో తొలి నిందితుడిని అరెస్టు చేశారు. కోచింగ్ సెంటర్లకు చెందిన ఇద్దరిని అరెస్టు చేశారు. డబ్బు లావాదేవీల కోణంలోనూ కూడా దర్యాప్తు చేపట్టారు. అనేక బ్యాంక్ అకౌంట్లు, బ్యాంక్ లాకర్లు, డీమాట్ అకౌంట్లను సీజ్ చేసినట్లు సీబీఐ తన రిపోర్టులో పేర్కొన్నది. **360 మంది సాక్షులు.. 13 మంది నిందితులు..** ఎన్టీఏ విధి నిర్వహణలోనూ లోపాలు ఉన్నట్టు ఏసీబీ అధికారులు గుర్తించామన్నారు. ఎన్టీఏ కేంద్రం వద్ద చెకింగ్ కానీ ఫ్రిస్కింగ్ కానీ సమర్థవంతంగా లేవని తెలిపారు. పీవీ కులకర్ణి ఈ కేసులో ఏ2 నిందితుడని, అతను మూడు సెట్ల ప్రశ్నాపత్రాలకు చెందిన ట్రాన్స్‌లేషన్ వర్క్ కూడా చేశారని తెలిపారు. మూడు రోజుల వ్యవధిలో అతను 135 ప్రశ్నలను ట్రాన్స్‌లేట్ చేశాడని తన ఛార్జ్‌షీట్‌లో సీబీఐ పేర్కొన్నది. 13 మంది నిందితుల్లో ముగ్గురు ఎన్టీఏ సబ్జెక్ట్ నిపుణులు, కోచింగ్ వ్యక్తులు, మధ్యవర్తులు, లాభపడిన విద్యార్థులు ఉన్నారని తెలిపింది. ఎన్టీఏలో పనిచేస్తున్న కొందరు తమ అధికారాన్ని వాడుకుని రహస్య సమాచారాన్ని సేకరించినట్టు గుర్తించామన్నారు. ఈ కేసుతో లింకున్న సుమారు 20 వేల పేజీల ఆధారాలను ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టులో సీబీఐ సమర్పించింది. విచారణలో భాగంగా 360 మంది సాక్ష్యులను పేర్కొన్నది. ప్రస్తుతం 13 మంది నిందితులు జుడిషియల్ కస్టడీలోనే ఉన్నారు.

# రైతులు ఆందోళన చెందొద్దు

**హైదరాబాద్,ఆగస్టు 7 :** ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తుందనీ, పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని వంద శాతం పూర్తి చేసి రైతులకు సాగునీరందిస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు హామీనిచ్చారు. ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నా, సాగునీటి అధికారుల ప్రణాళిక మేరకే జూరాల, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు నీటి నిర్వహణ జరుగుతోందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లాకు నీళ్లు ఇవ్వడం లేదంటూ బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, ప్రజలను తప్పుదోవ పట్టించి రాజకీయ లబ్ది పొందేందుకే ఆ పార్టీ నేతలు ప్రాజెక్టుల వద్ద హంగామా చేస్తున్నారని పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయం మీడియా సెంటర్‌లో ఎమ్మెల్యేలు మధుసూదన్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, ఈఎన్సీ (జనరల్) రమేష్‌బాబు, సీఈ విజయభాస్కర్‌రెడ్డితో కలిసి మంత్రి మీడియాతో మాట్లాడారు.ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా జూరాలతో పాటు ఇతర ప్రాజెక్టులకు ఇన్‌ఫ్లో పెరుగుతోందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పై నుంచి వస్తున్న నీటికి అనుగుణంగా సాగునీటి అధికారులు ప్రణాళిక ప్రకారం కిందికి విడుదల చేస్తున్నారని చెప్పారు. ఈ విషయం ముందే తెలిసిన బీఆర్ఎస్ నేతలు ప్రాజెక్టుల వద్ద హంగామా, డ్రామాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. తమ ఒత్తిడితోనే అధికారులు నీటిని విడుదల చేశారంటూ ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. పాలమూరు బిడ్డ సీఎం రేవంత్‌రెడ్డి, ఆ జిల్లా అల్లుడు సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతులకు నీరివ్వటం లేదంటూ గులాబీ పార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమన్నారు. రేవంత్, ఉత్తమ్ సారథ్యంలోనే ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు కాంగ్రెస్ హయాంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. లక్షల ఎకరాలకు సాగునీరందించే ఆ ప్రాజెక్టులను పదేండ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.

## హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

ఫీజు చెల్లించాలని షరతు విధించడంతో ఈ ప్రతిపాదనను టీజీఎస్ఆర్టీసీ తిరస్కరించిందని గడ్కరీ వివరించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో హెచ్ఎంటీ భూములకు సమీపంలోనే 100 ఎకరాల స్థలాన్ని టీజీఎస్ఆర్టీసీకి కేటాయించిందని గడ్కరీ స్పష్టం చేశారు. ప్రస్తుతం జగద్గిరిగుట్ట మీదుగా 28 జిల్లా బస్సులు, 47 సిటీ బస్సులు రోజూ 404 ట్రిప్పులు నడుపుతున్నాయని, కొత్త డిపోతో ఈ ప్రాంతంలో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతిపాదిత గాజులరామారం డిపోను అత్యంత ఆధునికంగా తీర్చిదిద్దనున్నారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చే బస్సుల కోసం ప్రత్యేకంగా ఇంటర్ స్టేట్ బస్ టెర్మినల్, సిటీ బస్సుల కోసం మరో టెర్మినల్ ఏర్పాటు చేస్తారు. పర్యావరణ హితమైన రవాణాను ప్రోత్సహించేందుకు ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేక ఛార్జింగ్ స్టేషన్‌ను కూడా నిర్మించనున్నారు. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి వచ్చే బస్సులు నగరం నడిబొడ్డుకు రాకుండా ఇక్కడి నుంచే తమ సర్వీసులను నడుపుతాయి. తద్వారా ఎంజీబీఎస్, జేబీఎస్ వంటి బస్టాండ్లపై ఒత్తిడి తగ్గి, నగరంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించగలదని ప్రభుత్వం భావిస్తోంది.

# ఇంటింటికీ తాగునీటి విప్లవానికి దశాబ్ది

- మిషన్ భగీరథ దేశానికే ఆదర్శం
- ఫ్లోరోసిస్ రక్కసిని రూపుమాపిన వ్యవస్థ
- కాంగ్రెస్ నిర్లక్ష్యంతో నిర్వీర్యం : మాజీమంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్,ఆగస్టు 7 :** తెలంగాణలో ప్రతి ఇంటికీ సురక్షిత, స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రారంభమైన మిషన్ భగీరథ పథకం నేటితో పదేండ్లు పూర్తి చేసుకోవడం సంతోషకరమని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి టి హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణలో ఇంటింటికీ తాగునీటి విప్లవానికి దశాబ్ది కాలం పూర్తయ్యిందని ఎక్స్ వేదికగా శుక్రవారం వీడియోను షేర్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ.. దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణలో ఫ్లోరోసిస్ రక్కసిని రూపుమాపిన సుజల వ్యవస్థగా పేరుగాంచిందని వివరించారు. మాజీ సీఎం కేసీఆర్ దూరదృష్టితో రూపుదిద్దుకున్న మిషన్ భగీరథ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో నిర్వీర్యమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సరిగ్గా పదేండ్ల క్రితం ఇదే రోజు గొప్ప ఆలోచనతో ప్రారంభమైన ఈ పథకం ప్రజల తాగు నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపిందని తెలిపారు. మిషన్ భగీరథ దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్న అతిపెద్ద తాగునీటి మౌలిక వసతుల ప్రాజెక్టుగా నిలిచిందని గుర్తు చేశారు. దేశానికి రోల్ మోడల్‌గా నిలిచి హర్ ఘర్ జల్ పథకం అయిందని పేర్కొన్నారు. మిషన్ భగీరథ ఒక పథకం కాదనీ, తెలంగాణ ప్రజల జీవితాలను మార్చిన మహత్తరమైన ప్రణాళిక అని వివరించారు.రాష్ట్రంలో ఏ ఇంట్లోనూ తాగునీటి కోసం ఇబ్బంది ఉండకూడదనీ, ఏ తల్లి కూడా బిందె పట్టుకుని కిలోమీటర్ల దూరం నడవకూడదనీ, ఏ గ్రామం కూడా వేసవిలో నీటి ఎద్దడి ఎదుర్కోకూడదనే సంకల్పంతో కేసీఆర్ ప్రభుత్వం ఈ బృహత్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు.

## చిన్నతరహా పరిశ్రమలకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

నిబంధనలను సవరించినట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. జైపూర్‌లో జరిగిన 'బ్రిక్స్' వాణిజ్య, పరిశ్రమల మంత్రుల సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ-కామర్స్ ద్వారా అంతర్జాతీయ లబ్ధి: హ్యాండ్‌లూమ్స్, హస్తకళలు, టెక్స్‌టైల్స్, పాదరక్షలు, ఆహార ఉత్పత్తులను పెద్ద ఎత్తున ఈ-కామర్స్ వేదికల ద్వారా విదేశాలకు ఎగుమతి చేసేందుకు నిబంధనలను సరళీకృతం చేశారు. భారతదేశంలోని గ్రామీణ కళాకారులు, ఎంఎస్ఎంఈలు , రైతులకు ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద వినియోగదారుల మార్కెట్లను అందుబాటులోకి తేవడమే లక్ష్యమని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి బ్రిక్స్ దేశాల్లో పెట్టుబడులు, కొత్త ఉద్యోగ అవకాశాలు సృష్టించడంపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. సభ్య దేశాల మధ్య వాణిజ్య పక్రియను మరింత డిజిటలైజ్ చేయడం, కాగిత రహిత పక్రియగా మార్చడం, ఓ‡ూఓఇలకు అవసరమైన ఆర్థిక సాయం వేగంగా అందించడంపై నిర్ణయాలు తీసుకున్నారు. కాగా, బ్రిక్స్ కూటమికి కామన్ కరెన్సీ ఏర్పాటు చేసే ఆలోచనకు భారతదేశం మద్దతు ఇవ్వడం లేదని ఈ సందర్భంగా పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. జాతీయ చేనేత దినోత్సవం (ఆగస్టు 7) సందర్భంగా తీసుకున్న ఈ నిర్ణయం ఖాదీ, కుటీర పరిశ్రమలు, తోలు రంగానికి చెందిన కళాకారులకు ఎంతో మేలు చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## అమెరికాలో జన్మహక్కు పౌరసత్వం కఠినతరం

(మొదటి పేజీ తరువాయి)

కూడా న్యాయపరమైన సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. మొదటి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం, కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో అమెరికాలో జన్మించిన పిల్లలకు పౌరసత్వం దక్కకుండా నిబంధనలు విధించారు. ఇద్దరు తల్లిదండ్రులు అమెరికా పౌరులు కానప్పుడు, వారిలో ఒకరిని 'శత్రు దేశస్థుడు'గా, అంటే విదేశీ ఉగ్రవాద సంస్థల్లో సభ్యుడిగా గుర్తిస్తే, వారి పిల్లలకు పౌరసత్వం వర్తించదు. దీంతోపాటు దౌత్యపరమైన మినహాయింపులు ఉన్న విదేశీ ప్రభుత్వ ఉద్యోగులు, కేవలం పౌరసత్వం కోసమే చేసుకున్న వాణిజ్య ఒప్పందాలు (కొన్ని సరోగసీ కేసులు), ఫెడరల్ చట్టం ద్వారా పౌరసత్వం కల్పించని యూఎస్ టెరిటరీలలో జన్మించిన వారికి కూడా ఈ నిబంధన వర్తిస్తుంది. ఇక, రెండో ఆదేశం పూర్తిగా 'బర్త్ టూరిజం'ను లక్ష్యంగా చేసుకుంది. కేవలం బిడ్డకు అమెరికా పౌరసత్వం ఇప్పించడం కోసమే దేశానికి వచ్చేవారిని అడ్డుకోవాలని ఈ ఉత్తర్వులో స్పష్టం చేశారు. ఇలాంటి వారికి వీసాలు నిరాకరించడం, అధికారిక అనుమతులు రద్దు చేయడం, దేశంలోకి ప్రవేశాన్ని నిరోధించడం వంటి కఠిన చర్యలు తీసుకోవాలని హోంల్యాండ్ సెక్యూరిటీ, విదేశాంగ శాఖలను ఆదేశించారు. కాగా, 14వ రాజ్యాంగ సవరణ కింద అమెరికాలో పుట్టిన దాదాపు ప్రతి ఒక్కరికీ పౌరసత్వం లభిస్తుందని జూన్ 30న 'ట్రంప్ వర్సెస్ బార్బరా' కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు జన్మహక్కు పౌరసత్వాన్ని ఒక 'జోక్'గా మార్చిందని ట్రంప్ విమర్శించారు. అందుకే తమ ప్రభుత్వం 'కొన్ని సర్దుబాట్లు' చేస్తోందని వ్యాఖ్యానించారు. చారిత్రకంగా దౌత్యవేత్తలు, ఆక్రమణ దళాలకు చెందిన వారికి మాత్రమే ఈ నిబంధన నుంచి మినహాయింపులు ఉండేవి. ఇప్పుడు ట్రంప్ జారీ చేసిన ఈ కొత్త ఆదేశాలు సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొన్న మినహాయింపుల పరిధిలోనే ఉన్నప్పటికీ, వాటి సరిహద్దులను పరీక్షించేలా ఉన్నాయని, ఇవి కూడా న్యాయస్థానంలో సవాలుకు గురయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు.

## 10న 'సాగర్'లో వరుణయాగం

(మొదటి పేజీ తరువాయి)

11 హోమకుండాలలో ఈ యాగాన్ని నిర్వహించనున్నారు. యాగ పూర్ణాహుతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొననున్నారు. రాష్ట్ర శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ మహా వరుణ యాగాన్ని నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారని యాదగిరిగుట్ట దేవస్థానం పాలక మండలి చైర్మన్ తెలిపారు.

## తెలంగాణలో అధికారంలోకి రావడమే బీజేపీ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా రాష్ట్రంలో బీజేపీ బలోపేతంపై కీలకంగా చర్చించారు. నియోజకవర్గాల వారీగా పార్టీ పరిస్థితిని సమీక్షించారు. సంస్థాగత విస్తరణ, భవిష్యత్ కార్యాచరణపైనా చర్చ జరిగింది. అనంతరం రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. సందర్భంగా తెలంగాణ బీజేపీ చీఫ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారం కోసం రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. 937 మండలాల్లో పార్టీని బలోపేతం చేస్తున్నామని వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీదే గెలుపని, కచ్చితంగా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ తరహాలో ఇక్కడా విజయం సాధించి అధికారం చేపడతామన్నారు. రాష్ట్రంలోని కీలక నేతలంతా బీజేపీలో చేరేందుకు సమయం కోసం వేచి చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ నేతల మధ్య విభేదాలు లేవని, భేదాభిప్రాయాలు మాత్రమే ఉన్నాయని రాంచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని, కలిసి పోరాటం చేయాలని నితిన్ నబీన్ దిశానిర్దేశర చేశారని చెప్పుకొచ్చారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం రాష్ట్ర బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో మరో సారి సమావేశం నిర్వహిస్తామని రాంచందర్ రావు తెలిపారు. ఇకపై ప్రతి మూడు నెలలకు ఒకసారి నితిన్ నబీన్.. రాష్ట్రానికి వస్తారని, ఇక్కడి నేతలతో సమావేశమై దిశానిర్దేశర చేస్తారన్నారు. ప్రజా సమస్యల విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడుతామని ఈ సందర్భంగా ఆయన తేల్చి చెప్పారు. కాగా, ఈ సమావేశంలో సునీల్ బన్సల్, అభయ్ పాటిల్ వంటి నేతలు కూడా పాల్గొన్నారు.ద

## నేతన్న కడుపు కొడుతున్న కాంగ్రెస్ సర్కారు

(మొదటి పేజీ తరువాయి)

చేనేత సంక్షేమ పథకాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. నేతన్నలకు ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీ అమలు కాలేదని తెలిపారు. చేనేత రంగం విషయంలో బీజేపీ-కాంగ్రెస్ వైఖరి ఒక్కటేనని విమర్శించారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలకు భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిర్ణయాలతోనూ నేతన్నలకు తీవ్ర నష్టం జరుగుతున్నదని తెలిపారు. చేనేత రంగానికి కేంద్రం తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ బోర్డు, హ్యాండీక్రాఫ్ట్స్ బోర్డు, పవర్‌లూమ్ బోర్డులను రద్దు చేయడం, హౌస్ కమ్ వర్క్‌షెడ్ వంటి పథకాలను ఎత్తేయడం, చేనేత ఉత్పత్తులపై ఐదు శాతం జీఎస్టీ విధించడం వంటి నిర్ణయాలు చేనేత రంగాన్ని తీవ్రంగా దెబ్బతీశాయని పేర్కొన్నారు.

## మనం నాటే మొక్క... భవిష్యత్ తరాలకు మేలు

**హుస్నాబాద్,ఆగస్టు 7 :** మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేకూరుతుందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మార్కండేయ ఆలయంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వన మహోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. "చేనేత వస్త్రాలు ప్రోత్సహిస్తామని, చేనేత వస్త్రాలు ధరిస్తామని" జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఇటీవల మరణించిన చేనేత కార్మికుడు అల్వాల రాములు కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ.5 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అతిథులకు శాలువాల కప్పే బదులు చేనేత కార్మికులు నేసే వస్త్రాలను వాడాలన్నారు. దీని వల్ల పర్యావరణానికి మేలు జరగడంతో పాటు నేతన్నకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఇప్పటికే చేనేత వస్త్రాలు ఉపయోగించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. గతంలో చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకునేవారని, మా ప్రభుత్వం తరుపున ఎప్పటికప్పుడు అండగా ఉంటూ ఉపాధి అవకాశాలు పెంచుతూ వారికి ఆర్థికంగా భరోసా ఇస్తున్నామన్నారు. ఆర్థిక పరమైన ఏ అంశాలు పెండింగ్‌లో లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# కూటూరులో రైతన్న మీకోసం కార్యక్రమం

- నీటి ఎద్దడిని తట్టుకునే ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన




**ప్రజావాణి ప్రతినిధి, కూనవరం మండలం । ఆగస్టు 7:** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం కూటూరు గ్రామపంచాయతీ పరిధిలోని కూటూరు గ్రామంలో శుక్రవారం 'రైతన్న మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పలు వ్యవసాయ అంశాలపై అవగాహన కల్పించారు. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని, తక్కువ నీటితో సాగు చేసుకునే ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని అగ్రికల్చర్ అసిస్టెంట్ వినోద్ రైతులకు సూచించారు. అలాగే పంటల బీమా కోసం చెల్లించాల్సిన ప్రీమియం, పంట నష్టం సంభవించినప్పుడు రైతులకు అందే ప్రయోజనాల గురించి వివరించారు. నీటిని పొదుపుగా వినియోగించుకునేందుకు బిందు సేద్యం, తుంపర సేద్యం వంటి పద్ధతులతో పాటు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో సేంద్రీయ ఎరువుల తయారీ, విత్తన శుద్ధి, తక్కువ విస్తీర్ణంలో వివిధ రకాల కూరగాయలను సాగు చేసే విధానాలపై కూడా వివరించారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొని వ్యవసాయ సంబంధిత అంశాలపై చర్చించారు.

# కౌకొండ గ్రామంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు



**నడి కూడా ప్రజావాణి ఆగస్టు 7:** ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీలత భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పుట్టిన శిశువుకు తల్లిపాలు అమృతంతో సమానమని, తొలి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల శిశువు ఆరోగ్యంగా ఎదగడంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. తల్లులు తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకుని ప్రతి బిడ్డకు తల్లిపాలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు ఎండి కాగ్రూన్ మేకల అరుణ, మేకల స్వరూప తల్లిపాల ప్రాముఖ్యత, పోషకాహారం, తల్లి–శిశు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ ఆయమ్మ మాదారం ఎలీషా, మేకల సుగుణ మాచర్ల మనోహర కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సునీత మేడం, లావణ్య మేడం పాల్గొని తల్లిపాల వల్ల శిశువుల శారీరక, మానసిక వికాసానికి కలిగే ప్రయోజనాలను వివరించారు. గ్రామ మహిళలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో ఘనంగా బోనాల వేడుకలు




**చందానగర్ :( ప్రజావాణి) అగస్టు 7** ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో బోనాల వేడుకలను నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, బోనాల కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలోఆక్స్ఫర్డ్ స్కూల్ ప్రిన్సిపల్ మాలిని, ప్రశాంతి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.ద

# జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు ఘన సన్మానం



**ప్రజావాణి శాయంపేటద:** జాతీయ చేనేతదినోత్సవాన్ని పురస్కరించు కుని హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో సంఘ పెద్దలు, చేనేత కార్మికుల ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ, చేనేత భారతీయ సంస్కృతికి ప్రతీక అని, చేనేత కార్మికుల శ్రమను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. సందర్భంగా శాయంపేటకు చెందిన చేనేతకార్మికులుహైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో పాల్గొని సన్మానం అందుకున్నారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పలువురు చేనేత కార్మికులు ఘన సన్మానం పొందారు. ఈ కార్యక్రమాలు చేనేత కార్మికుల సేవలను గుర్తించి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా జరిగాయని తెలిపారు. చేనేత రంగ అభివృద్ధికి ప్రభుత్వం మరిన్ని ప్రోత్సాహక చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో చేనేత సహకార సంఘం ప్రతినిధులు, సంఘ పెద్దలు, కార్మికులు, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# పెద్ది చిత్రపట్టం వద్ద నివాళులార్పించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు.




**ప్రజావాణి శాయంపేట :** ఉద్యమకారులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగ్రామం నల్లబెల్లి గ్రామానికి వెళ్ళి వారి చిత్ర పట్టం వద్ద పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించి, పెద్ది స్వప్న వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ గండ్ర జ్యోతి నివాళులర్పించారు వారి వెంట చిట్యాల మండల మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్ మరియు నర్సంపేట నియోజకవర్గం మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పలాస నియోజవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి..

- రైతాంగ సమస్యల సాధన కమిటీ డిమాండ్




**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస నియోజకవర్గం కరువు ప్రాంతంగా ప్రకటించాలనీ రైతాంగ సమస్యల సాధన కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సమావేశం మామిడి మాధవరావు అధ్యక్షతన హరిపురం మార్పు ట్రస్ట్ గ్రంథాలయంలో నిర్వహించడం జరిగింది పలాస శాసనసభ నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి మందస, పలాస ,వజ్రపు కొత్తూరు మండలాల్లో గత రెండు నెలల్లో సరైన వర్షాలు లేకపోవడం వలన కరువు చాయలు ఏర్పడుతున్నాయి. వర్షపాతం తక్కువగా నమోదు కారణంగా సాగునీటి వనరులైన చెరువులు కాలువలు రిజర్వాయర్లలో నీటి వనరుల జాడ లేకపోవడం వలన రైతులు భూములు బీడి భూములుగా మారిపోయాయని అవేదన వ్యక్తము చేశారు. జూన్ జూలై నెలలో బంగాళాఖాతంలో అల్పపీడనాలు ఏర్పడి నప్పటికీ వర్షాలు కురవని పరిస్థితి నెలకొంది. జూన్ నెలలో పొలాల్లో దుక్కులు దున్ని వరి నారు కోసం వరి విత్తనాలు చల్లారు. అలాగే అనేక చోట్ల రైతులు పొలాల్లో వరి పంట పండేందుకు ఎదలో కూడా వేశారు వర్షాభావ పరిస్థితులు వలన తీవ్రమైన ఎండలతో విత్తనాలు మొలకెత్తలేని పరిస్థితి ఏర్పడింది మొలకెత్తిన వర్షాలు లేక నారు ఎండిపోయే స్థితి నెల గుంది. ప్రభుత్వం వెంటనే స్పందించి పలాస నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి పంట నష్టపరిహారాన్ని రైతులు ఖాతాల్లో జమ చేయాలని రైతులు తీసుకున్న అన్ని రకాల రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను మంజూరు చేయాలని ప్రత్యన్నమాయ పంటలు పండించుటకు రైతులకు సబ్సిడీ రేట్లు కు ఎరువులు విత్తనాలు మంజూరు చేయాలని రైతాంగ సమస్యల సాధన కమిటీ డిమాండ్ చేస్తుంది. అలాగే ఈ నెల 10వ తేదీన జరుగు జైలు భోరోకార్యక్రమం కూడా విజయవంతం చేయాలని పిలుపునిస్తుంది. ఈ సమావేశంలో పాల్గొన్నవారు మామిడి మాధవరావు. దాసరి శ్రీరాములు. మద్దిల ధర్మారావు. ఎం ముకుందరావు. మార్పు. మన్మధరావు. ధర్మాపు వెంకట్రావు. కొమర వాసు. బొడ్డు సింహాద్రి. మిలటరీ రామారావు. బత్తిని వాసుదే. వివి ప్రసాద్ కుత్తు హేమలయ్య. తామాడ గంగయ్య. హేమారావు చౌదరి. మొదలగు వారు పాల్గొన్నారు.

# తక్కువ ధరకు నాణ్యమైన బియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శిరీష..

- రైతు బజార్లు, రైస్ మిల్లు వద్ద బియ్యము అమ్మకాలు





**పలాస ప్రజావాణి ప్రతినిధి :** ప్రభుత్వము పేద, మధ్య తరగతి వర్గాలకు తక్కువ ధరకు నాణ్యమైన బియ్యము అందించడమే సర్కారు లక్ష్యమని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.. ఈ మేరకు పలాస లోని సిశీదిరి కిశోర్ రైస్ మిల్లు వద్ద బియ్యము పథకాన్ని ప్రారంభించి, అనంతరము జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ "ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని సబ్సిడీ ధరకు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ ఉద్దేశ్యం. మన్నారు .మార్కెట్ ధర కంటే రూ 10 వరకు తక్కువకు బియ్యం అందించడం ద్వారా మధ్యతరగతి, పేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గుతుంది. 'మాటల్లో కాదు – చేతల్లో సంక్షేమం' అనే నినాదంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది" అని తెలిపారు. ప్రతి కుటుంబానికి సరిపడా బియ్యం అందేలా చూడాలని, ఎలాంటి అక్రమాలు జరగకుండా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశము సీనియర్ నేత రైస్ మిల్లుల సంఘము నాయకుడు శాసనపురి మురళీ కృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లా శ్రీనివాస్, ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబురావు, జిల్లా గ్రంగలయు చైర్మన్ పీరుకట్ల విఠల్ రావు, మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో ఆషాఢ బోనాల వేడుకలు






**రాయికల్: ఆగస్టు 07 (ప్రజావాణి):** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలను శుక్రవారం రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. విద్యతో పాటు విద్యార్థుల్లో సాంస్కృతిక స్పృహ పెంపొందించడమే లక్ష్యంగా పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఉదయం నుండే పాఠశాల ఆవరణమంతా పండుగ వాతావరణంతో నిండిపోయింది. విద్యార్థులు రంగురంగుల సాంప్రదాయ వస్త్రాలు ధరించి అలరించారు. బాలురు ఒంటినిండా విభూతి, మెడలో రుద్రాక్షలు, నెత్తిపై వేపమండలు, మొలకు గజ్జెలు కట్టుకుని పోతరాజులుగా అవతారమెత్తారు. బాలికలు పట్టు చీరెలు, బంగారు ఆభరణాలు ధరించి అమ్మవారి వేషంలోనెత్తిపై బోనాలు ఎత్తుకుని దేవీ స్వరూపాలుగా దర్శనమిచ్చారు. పాఠశాల నుండి బయలుదేరిన ఈ భక్తి ర్యాలీ పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా డప్పు చప్పుళ్లు, డీజె పాటల మధ్య సాగింది. ర్యాలీలో విద్యార్థులు చేసిన నృత్యాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ర్యాలీ సాగిన మార్గంలో పట్టణ ప్రజలు పూలవర్షం కురిపించి విద్యార్థులను అభినందించారు. "మా సంస్కృతిని ఇంత అందంగా చూపించిన కృష్ణవేణి స్కూల్ ఉపాధ్యాయులకు ధన్యవాదాలు" అని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ర్యాలీ చివరగా స్థానిక పోచమ్మ తల్లి అమ్మవారి దేవాలయానికి చేరుకుంది. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులు భక్తితో బోనాలు సమర్పించారు. అమ్మవారికి నైవేద్యం పెట్టి, గ్రామంలో సుఖసంతోషాలు, వర్షాలు కురవాలని, విద్యార్థులందరూ ఉన్నతంగా ఎదగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు మాట్లాడుతూ "నేటి పిల్లలకు మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు తెలియజేయడం మా బాధ్యత. పుస్తకాల జ్ఞానంతో పాటు మన పండుగల గొప్పదనాన్ని కూడా పిల్లలకు అందించాలి. అప్పుడే వారు మంచి పౌరులుగా ఎదుగుతారు" అని అన్నారు. "బోనాలు అంటే అమ్మవారికి కృతజ్ఞతగా సమర్పించే నైవేద్యం. ఈ ఉత్సవం ద్వారా విద్యార్థుల్లో భక్తి, క్రమశిక్షణ, సేవాభావం పెరుగుతాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాల్ రావు, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ జూపల్లి మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చెయ్యాలి..

- అధికారులు, ఆదివాసి సంఘాల ప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచెయ్యాలి.
- సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్




**భద్రాచలం/మన ప్రజావాణి (07 ఆగస్టు 26):** ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి గౌరవ శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్లతో పాటు జిల్లా అధికారులు, వివిధ ఆదివాసి సంఘాల ప్రతినిధులు పాల్గొనే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి జయప్రదం అయ్యే విధంగా సంబంధిత గిరిజన ఆదివాసి ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. శు క్రవారం రోజు ఐటీడీఏ సమావేశం మందిరంలో ఐటీడీఏ పీవో బి. రాహుల్ ఆదేశాల మేరకు గిరిజన ఆదివాసి ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు, అధికారులతో ఈ నెల 9న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమం సందర్భంగా ఏర్పాట్లపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి వచ్చే ప్రముఖులకు ఆదివాసి గిరిజనుల సాంప్రదాయ ప్రకారము ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు, ఆదివాసి వంటకాలతో వారిని ఆనందింప చేసే విధంగా కార్యక్రమాలు ఏర్పాట్లు చేయాలని అన్నారు. వచ్చే అతిథులకు మనమిచ్చే ఆతిథ్యంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూడాలని సభ్యులకు సూచించారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం నాడు వివిధ ఆదివాసి తెగల గిరిజనులతో ర్యాలీలు, మహనీయులకు శ్రద్ధాంజలి ఘటించడం, జెండా ఆవిష్కరణ కార్యక్రమం అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుపై చాయి చిత్ర ప్రదర్శనశాలలో ఏర్పాటులు చేయాలని, ఈ కార్యక్రమానికి విచ్చేసే ప్రముఖులతో పాటు ప్రజలకు ఆదివాసి వంటకాలతో భోజన సౌకర్యం కల్పించాలని సంఘ సభ్యులకు తెలిపారు. అలాగే వివిధ తెగల సాంప్రదాయానికి సంబంధించిన సాంస్కృతిక నృత్యాలు ఏర్పాటు చేసి కనువిందు చేయాలని అన్నారు. ఐటీడీఏ కార్యాలయంలో పనిచేయుచున్న యూనిట్ అధికారులు మీకు అప్పగించిన పనులను సకాలంలో పూర్తిచేసి ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని శ్రీమతి చందన, ఆర్సిఓ గురుకులం అరుణకుమారి, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, డిఎంజిసిసి సమ్మయ్య, ఏపిఓ పవర్ వేణు, ఏసీఎంఓ రమేష్, డి ఈ విజయ్ కుమార్, ఏటీడీవో రాధమ్మ, స్పోర్ట్స్ అధికారి గోపాలరావు, డీఎస్ఓ ప్రభాకర్ రావు, జిసిసి మేనేజర్ జయరాజ్, ఆదివాసి ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుదాం...

● సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపు.





**ఆగస్టు 07 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం , రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతి రేక విధానాలకు వ్యతి రేకంగా ప్రజలు పోరాటాల కు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. సమాజంలో కొన సాగుతున్న దోపిడి పోవాలని ఎర్రజెండా రాజ్యం రావాలని , ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన అమరజీవి కామ్రేడ్ రాసాల వెంకటేష్ ఆశయ సాధనలో కామ్రేడ్స్ అందరూ కృషి చేయాలని కోరారు. గురువారం రోజు రాత్రి భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో సీపీఎం సీనియర్ నాయకులు , మాజీ సర్పంచ్ కామ్రేడ్ రాసాల వెంకటేశం ప్రథమ వర్ధంతి సందర్భంగా గ్రామంలో నిర్మించిన స్మారక స్తూపాన్ని సీపీఎం కేంద్రకమిటీ సభ్యులు ఎస్. వీరయ్య , జిల్లా కార్యదర్శి యండి. జహంగీర్ , కుటుంబ సభ్యులకు కలిసి జాన్ వెస్లీ ఆవిష్కరించిన అనంతరం జరిగిన భారీ బహిరంగ సభలో పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నాయకత్వం వహించిన పరిపాలన కొనసాగిస్తున్న నరేంద్రమోడీ నియంత లాగా , నేనే రాజు నేనే మంత్రి అన్నట్టుగా ఉన్నారని విమర్శించారు. నీట్ పరీక్షలో జరిగిన తప్పుల పైన చర్యలు తీసుకోవాలని పోరాటం చేస్తున్న విద్యార్థులు , యువకుల పైన నిర్బంధం కొనసాగిస్తూ పైశాచిక ఆనందం పొందుతూ అనిచివేతకు గురి చేస్తూ విద్యార్థులను తీవ్రమైన ఇబ్బందుల గురి చేస్తు న్నారని విమర్శించారు. బిజెపి అనుసరిస్తున్న కార్పొరేట్ శక్తుల అకూల విధానాలకు వ్యతిరేకం , లేబర్ కోడ్లను , విబీజి గ్రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని , విద్యుత్ , విత్తన , జాతీయ ఆహార భద్రత చట్టాల సవరణ లను విరమించుకోవాలని డిమాండ్ల సాధన కోసం ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం లో ఆర్ గ్యారంటీల పేరుతో అధికారంలో వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రోజురోజుకు విద్య , వైద్యం వ్యాపారం గా మారుస్తూ పేదలను విద్య , వైద్యానికి దూరం చేస్తున్నారని విమర్శించారు. ఎందుకు ఉచిత విద్య , వైద్యం ఇవ్వడం లేదో సమాధానం చెప్పాల్సిన డిమాండ్ చేశారు. ఇంకా పేదలు ఇండ్లు , ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడు తున్నారు. ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్య మాలు చేపడతామని తెలిపారు. సీపీఎం కేంద్ర సభ్యులు ఎస్. వీరయ్య మాట్లాడుతూ ఇక్కడికి వచ్చినటువంటి అశేష మైన జనాన్ని చూస్తుంటే రాసాలం వెంకటేశం ప్రజల కోసం ఏ స్థాయిలో పని చేసిన అర్థం చేసు కోవాల్సిన అవసరం ఉందనే అన్నారు. ప్రపంచంలో ఎర్రజెండా నాయకత్వంలో పరి పాలన కొనసాగిస్తున్న అనేక చిన్న దేశాలు , ప్రపంచంలో అతిపెద్ద దేశంలో కూడా ప్రజలకు అన్ని రకాలైన సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. ప్రధానంగా విద్య , వైద్యం , ఉపాధి , ఉండడానికి ఇల్లు , దున్నుకొని జీవించడానికి భూమి , కనీస సౌకర్యాలు కూడా పెద్ద ఎత్తున ఆ దేశంలో ప్రభుత్వ రంగంలో అందిస్తున్నారని తెలిపారు. కానీ ప్రపంచంలో రెండో దేశం ఉన్న మనదేశంలో దోపిడి తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని కార్పొరేట్ శక్తులకు అనుకూలం తప్ప పేదల సంక్షేమం మాత్రం ఈ ప్రభుత్వాలకు పాలకులకు పట్టడం లేదని విమర్శించారు. ఈ సమాజంలో కొనసాగుతున్న దోపిడి పోవాలన్న , హక్కులు పరిష్కారం కావాలన్నా ఎర్ర జెండాతోనే సాధ్య మవుతుందని ప్రజ లందరూ కూడా రానున్న కాలంలో ఎర్రజెండాను ఆదరించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు , కల్లూరి మల్లేశం , దాసరి పాండు , బూరుగు కృష్ణారెడ్డి , జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ , మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , కుటుంబ సభ్యులు , గ్రామ మాజీ సర్పంచ్ రాసాల నిర్మల , శ్రీశైలం , గ్రామ సర్పంచ్ బిక్షపతి , వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాటి " వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట " చరిత్రను పల్లె సుద్దుల ను , కళారూపాలను ప్రదర్శించారు.

## కలెక్టరేట్లో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు...

■ పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.
■ చేనేత కార్మికులకు రుణమాఫీ భరోసా చెక్కుల పంపిణీ.
■ చేనేత ప్రతిభశాలిలకు అవార్డుల ప్రధానం.





**ఆగస్టు 07 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు:** జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని భువనగిరి కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో శుక్ర వారం రోజు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతీయ సంస్కృతి , సంప్రదా యాలకు చేనేత రంగం ప్రతీక అని , మానవాళికి వస్త్రాలను అందిస్తూ సమాజానికి అపూర్వమైన సేవ చేస్తున్న నేతన్నల కృషి చిరస్మరణీయమని అన్నారు. తరతరాలుగా చేనేత వృత్తిని కొన సాగిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు , కళా వైభ వానికి విశిష్టమైన గుర్తింపును తీసుకొచ్చిన ప్రతి చేనేత కుటుంబానికి సమాజం రుణపడి ఉంటుందని పేర్కొన్నారు.చేనేత ఉత్పత్తుల మరింత ప్రోత్సాహం కల్పిస్తూ వినియోగ దారులకు నాణ్యమైన వస్త్రాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని తెలిపారు. వస్త్రాల కొనుగోలు , పంపిణీలో పారదర్శకత పెంచేందుకు క్యూఆర్ కోడ్ విధానాన్ని అమలు చేయడం ద్వారా దూప్లి కేట్ ఉత్పత్తులకు అడ్డు కట్ట పడటమే కాకుండా, అసలైన చేనేత ఉత్పత్తు లకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు చేనేత కళాకారుల ప్రతిభ ను చాటిన పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. చేనేత రంగానికి ఆయన అందించిన విశిష్ట సేవలు యువతకు స్ఫూర్తి దాయకమని కొని యాడారు. నేతన్నల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని , చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం అవసరమైన అన్ని విధాలా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వారి జీవనోపాధి మెరుగు పడేందుకు సంక్షేమ పథకాలు , ఆర్థిక సహాయం , మార్కెటింగ్ అవకాశాలను మరింత విస్తరించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అనంతరం అర్హులైన చేనేత కార్మికులకు రుణమాఫీ భరోసా చెక్కులను ఎమ్మెల్యే అంద జేశారు.అలాగే చేనేత రంగంలో విశిష్ట ప్రతిభ కనబరిచిన నేతన్నలకు అవార్డులను ప్రదానం చేసి అభి నందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తీ , మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల , పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం , చేనేత ఓ జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు , మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరేఖ బాబురావు , యునైటెడ్ వే హైదరాబాద్ సీఈఓ. రేఖా శ్రీనివాసన్ , పోచంపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షులు లవకుమార్ , భువనగిరి చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఏలే సుధాకర్ , జిల్లా అధికారులు , చేనేత శాఖ అధికారులు , ప్రజా ప్రతి నిధులు, కౌన్సిలర్లు , చేనేత సహకార సంఘాల ప్రతినిధులు , నేతన్నలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ఎవరికైనా బాధ్యత ఉందా...?

● ఉచిత పథకాలపై హైకోర్టు సంచలన వ్యాఖ్యలు.



**ఆగస్టు 07 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు** ఉచిత పథకాలు, ప్రభుత్వ పాలనా తీరుపై తెలంగాణ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. సమాజంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని , పెరిగి పోతున్న ప్రమాదకర పరి స్థితులను హెచ్చరించే ఉద్దేశంతోనే ఈ వ్యాఖ్యలు చేస్తున్నట్లు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక స్పష్టం చేశారు. ఉచిత పథకాలను కోటీశ్వరులు కూడా పొందుతున్నారని , రైతుబంధు వంటి పథకాలు వల్ల ఎంతోమంది ధని కులు లబ్ది పొంద తుండటంతో రాష్ట్ర ప్రభుత్వం పై విపరీతమైన ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు. ఒకప్పుడు ఈ దేశానికి మనం ఏమి ఇవ్వాలని ఆలోచించే వాళ్లమని , గాంధీ , నెహ్రూ , ప్రకాశం పంతులు వంటి మహనీయులను చూసి దేశానికి ఏదో ఒకటి చేయాలని తపించేవారని గుర్తుచేశారు. కానీ నేడు పరిస్థితులు మారిపోయి , ఈ దేశం మనకేమిచ్చింది లేదా నాకేమిచ్చారనే ధోరణి పెరిగిపోయిందని వ్యాఖ్యానించారు. ఉచిత పథకాల కారణంగా పల్లె టూర్లలో పనిచేయడానికి కూలీలు దొరకని పరిస్థితి ఏర్పడిందని , రైతుల స్థితి ఘోరంగా తయారైందని తెలిపారు. ఉచితంగా లభిస్తుండటంతో నేనెందుకు పనిచేయాలనే అభిప్రాయానికి ప్రజలు వస్తున్నారని , ఇదే పరి స్థితి కొనసాగితే ఒకప్పుడు మనుషులు స్వయంగా పనిచేసేవారట అని చెప్పుకునే రోజులు వచ్చినా ఆశ్చర్యం లే దన్నారు. ప్రభుత్వాలు ఉచితాలను ఇలాగే ఇస్తూ పోతే చివరకు కుబేరుడి వద్ద ఉన్న ధనమంతా అయిపోయి , ఆయన కూడా పనికి ఆహార పథకం కింద కూలికి రావాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. కోటి 15 లక్షల కుటుంబాలకు ఉచిత పథకాలు ఇస్తే దేశాన్ని ఎలా నడుపుతారని ప్రశ్నించిన ఆయన , విద్యార్థులకు ఫీజులు చెల్లింపులోనూ అర్హులైన , బాగా చదువుకునే వారికి మాత్రమే ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని సూచించారు. కాలేజీలకు వెళ్లకుండా తిరిగే విద్యార్థులు యాజ మాన్యాలు బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వాలు చేసే తప్పిదాల వల్ల ఉన్నతా ధికారులు బలి అవు తున్నారని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్నందుకే సందీప్ సుల్తానియాపై ఏకంగా 3,000 నుంచి 4,000 కేసులు నమోదు కావడం , వందకు పైగా కోర్టు ధిక్కరణ కేసులు పెండింగ్‌లో ఉండటం పై విచారం వ్యక్తం చేశారు. ఈ లెక్కన చూస్తే ఆయన జీవితకాలం జైల్లోనే ఉండాల్సి వస్తుందని , మీరు ముఖ్యమంత్రి అయితే ఈ కేసులపై ఏం చేస్తారని ప్రభుత్వ న్యాయ వాదిని ప్రశ్నించారు. సందీప్ సుల్తానియా మంచి అధికారి అయిన ప్పటికీ , తప్పనిసరి పరిస్థితుల్లోనే కోర్టుకు పిలిపిస్తున్నామని తెలిపారు. ఇవన్నీ ఏ ప్రభుత్వాన్నైనా విమర్శలు లేదా రాజకీయ ఉపన్యాసాలు కాదని , ఒక పౌరుడిగా ఆవేదనతో , ప్రమాద ఘంటికలు మోగు తున్నాయనే పాత వాస్త వాలను తెలియజేసేందుకే చెబుతున్నామని స్పష్టం చేశారు.

## ఎస్‌టిపిపి లో వార్షిక బహుళ-శాఖల మాక్ డ్రిల్ నిర్వహణ



**జైపూర్, ఆగస్టు 7,ప్రజావాణి:** మంచిర్యాల జిల్లా జైపూర్ లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లోని సీఐఎస్ఎఫ్ యూనిట్ ఆధ్వర్యంలో వార్షిక బహుళ-శాఖల మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్టీపీపీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిహెచ్. చిరంజీవి హాజరయ్యారు. ఈ మాక్ డ్రిల్‌లో "పరిపాలనా భవనంలో యాజమాన్య అధికారులను బందీలుగా తీసుకున్న అత్యవసర పరిస్థితి" అనే కల్పిత ఘటనను ఆధారంగా తీసుకొని భద్రతా బలగాల , అత్యవసర సేవల విభాగాలు సమన్వయంతో స్పందించే విధానాన్ని ప్రదర్శించాయి. ఈ విన్యాసం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో భద్రతా బలగాల సంసిద్ధత, స్పందన వ్యవస్థ, పరస్పర సమన్వయం, సమాచార ప్రసారం, ఉమ్మడి కార్యాచరణ సామర్థ్యాలను అంచనా వేసి మరింత మెరుగుపరచడం ప్రధాన లక్ష్యంగా చేపట్టారు.ఈ సందర్భంగా ఈడి సిహెచ్. చిరంజీవి మాట్లాడుతూ ఇలాంటి బహుళ-శాఖల మాక్ డ్రిల్లు అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడమే కాకుండా, వివిధ శాఖల మధ్య సమన్వయం, సమాచార మార్పిడి, వేగవంతమైన స్పందనను మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ మాక్ డ్రిల్‌లో సీఐఎస్ఎఫ్, తెలంగాణ పోలీసు శాఖ, ఎస్ఎస్‌సీఎల్ రెస్క్యూ టీమ్, ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌టిపిపి ఫైర్ ఓ సేఫ్టీ విభాగంతో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సీఐఎస్ఎఫ్ కమాండెంట్ చంచల్ సర్కార్ , ఏజీఎం వి.వి. సుధాకర్ రెడ్డి , చీఫ్ ఆఫ్ (ఓ ఓ ఎం) కె. శివ ప్రసాద్ , జైపూర్ ఎస్.ఐ. భూమేష్ , సేఫ్టీ ఆఫీసర్ పులి సురేష్ , ఇతర అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్మూర్ చేనేత సహకార సంఘంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు





**ఆర్మూర్ టౌన్, ఆగస్టు 07 (మన సమగ్ర ప్రజావాణి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జాతీయ చేనేత దినోత్సవాన్ని శుక్రవారం ఆర్మూర్ చేనేత సహకార సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. చైర్పర్సన్ చెన్న రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జెనికె గంగామోహన్, కార్యదర్శి కొంగి రాము, కోశాధికారి శ్యాంసుందర్, కార్యవర్గ సభ్యులు గురుడు రామచందర్, వంగ ఆనంద్ కృష్ణ, అవధూత అరుంధతి, రేగుల కవిత, మాటేటి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సహకార సంఘ మాజీ అధ్యక్షుల సతీమణులు, వారి కుటుంబ సభ్యులు, మాజీ డైరెక్టర్లను ఘనంగా సన్మానించారు. అలాగే చేనేత కార్మికులు, నేతన్నలు, సహకార సంఘంలో విధులు నిర్వహిస్తున్న డిజైనర్, సేల్స్‌మ్యాన్, కో-సేల్స్‌మ్యాన్, అకౌంటెంట్‌లను శాలువాలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ చెన్న రవికుమార్ మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తానని తెలిపారు. అలాగే ఆర్మూర్ చేనేత సహకార సంఘానికి పూర్వవైభవం తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది చేనేత కార్మికులు పాల్గొని జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

## హర్ ఘర్ తిరంగా విజయవంతానికి బీజేపీ సన్నాహక సమావేశం

● ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయడమే లక్ష్యం

● మండల ఇన్చార్జి ముత్యాల జగన్ రెడ్డి



**బెజ్జంకి, ఆగస్టు 7 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం బీజేపీ బెజ్జంకి మండల అధ్యక్షులు కొలిపాక రాజు అధ్యక్షతన జరిగిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగస్టు 10 నుంచి 14 వరకు చేపట్టనున్న తిరంగా యాత్రలు, జాతీయ జెండాల పంపిణీ, ఇతర కార్యక్రమాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. మండల ఇన్‌చార్జి ముత్యాల జగన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసేలా ప్రజల్లో దేశభక్తి, జాతీయతపై చైతన్యం తీసుకురావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. యువత, మహిళలు, రైతులు సహా అన్ని వర్గాల ప్రజలను కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని సూచించారు.బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ జెండా దేశ ఐక్యత, సమగ్రత, త్యాగానికి ప్రతీక అన్నారు. ప్రతి గ్రామంలో తిరంగా యాత్రలు నిర్వహించి, ప్రతి కార్యకర్త కనీసం పది కుటుంబాలకు జాతీయ జెండాలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బుర్ర మల్లేశం గౌడ్, గుగ్గిళ్ల సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య, మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు ఘన సన్మానం



**బెజ్జంకి, ఆగస్టు 7 (ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ బెజ్జంకి టౌన్ అధ్యక్షులు కత్తి రమేష్ ఆధ్వర్యంలో చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ బెజ్జంకి మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలిపి,స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో మహాత్మా గాంధీ రాట్నంపై నూలు వడుకుతూ స్వాతంత్ర్య సమపార్జనలో చేనేతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు.చేనేతలోని ప్రతి నూలు పోగులో కార్మికుల కృషి దాగి ఉంటుందని, చేనేత వస్త్రాల ప్రతి రంగులో భారతదేశ సాంప్రదాయాలు ప్రతిబింబిస్తాయని అన్నారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను వినియోగించి కార్మికులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అక్కరవేణి పోచయ్య, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, వార్డు సభ్యులు బోనగం రమేష్, పూర్మ నారాయణ రెడ్డి, ఐఛ్లిల్ల పర్శ రాములు, సంగ రమేష్, గుండారం గ్రామ శాఖ అధ్యక్షులు ప్రశాంత్, రవి, బోనగిరి శ్రీనివాస్, బక్కోళ్ల రాజలింగం తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నత్తనడక పనులు!! నాణ్యతకు తూట్లు!

● అధికారుల పర్యవేక్షణ పట్టింపులేనితనం

● కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు





**టేక్మాల్ ఆగస్టు 7: (మన ప్రజావాణి)** టేక్మాల్ మండలం ఎల్లుపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు పూర్తి చేసి చుట్టుపక్క గ్రామాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించేది ఎప్పుడు అని ఎదురుచూస్తున్న ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వేచించి భవనాలను నిర్మిస్తుంటే కొందరు గుత్తాదారులు మాత్రం కనీస నాణ్యత పరిమాణాలు లేకుండా ప్రభుత్వ ధనాన్ని దోచుకుంటున్నారు.భవన నిర్మాణంలో పనులు ఎలా జరుగుతున్నాయో అనే విషయంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడానికి ఈ భవనమే నిదర్శనం.. అని తెలుసుకోవచ్చు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా 2024 లో 2.45 కోట్లతో నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే కానీ అప్పటినుండి ఇప్పటివరకు ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు నత్త నడక విధంగా కొనసాగుతున్నాయి. కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారని ప్రజలలో చాలా విమర్శలు ఉన్నాయి. భవన స్లాబ్ పై ఉన్న ట్రిక్సును సక్రమంగా వేయకపోవడంతో కంకర ఇసుక రాడ్లు తేలి ఉన్నాయి. నాసిరకం ఇసుక సిమెంట్ తక్కువ వాడటం వల్ల భవనం కొన్ని ఏళ్లలోనే శిథిలావస్థకు చేరే ప్రమాదం ఎంతైనా ఉంది ప్రస్తుతం స్లాబ్ వరకు పనులు పూర్తయి నిలిచిపోయాయి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం కోసం బోరు వేసినప్పటికీ మోటర్ బిగించిన బోరులో నీరు లేకపోవడంతో గ్రామానికి సంబంధిత వాటర్ ట్యాంక్ నుండి పైపు బిగించి అక్రమంగా నీటిని తీసుకొని నిర్మాణం కోసం వినియోగిస్తున్నారు. దీంతో గ్రామానికి వచ్చే మిషన్ భగీరథ త్రాగునీరు ఇబ్బందులు ఎదురవుతున్నాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం పనులు ప్రస్తుతం స్లాబ్ పూర్తిగా నీటి క్యూరింగ్ సక్రమంగా చేయకపోవడంతో భవిష్యత్తులో ప్రమాదంగా మారే అవకాశం ఉంది. తక్షణమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం పూర్తిచేసే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# గ్రామాల్లో డాక్టర్లుగా చలామణి అవుతున్న ఆర్ఎంపీలు



**టేక్మాల్ ఆగస్టు 7: (మన ప్రజావాణి)** అర్హత కలిగిన డాక్టర్ల కంటే ఆర్ఎంపీ డాక్టర్లు ఎక్కువ వారి సంపాదన కూడా రూ,,లక్షలు వెచ్చించి వైద్య విద్య చేసిన ఎంబిబిఎస్ డాక్టర్ల కంటే కూడా రెండు రెట్లు అధికంగా సంపాదిస్తున్నారని చర్చ వినిపిస్తుంది ఇక టేక్మాల్ మండల వ్యాప్తంగా ఆర్ఎంపీలు మోతాదుకు మించి రోగులకు మందులు ఇస్తున్నారు రోగి త్వరగా కోలుకోవడానికి చికిత్స పద్ధతులకు విరుద్ధంగా ఓవర్ డోస్ ట్రీట్మెంట్ ఇస్తున్నారు, విచ్చలవిడిగా యాంటీబయాటిక్స్ తో పాటు ఏకంగా స్టెరాయిడ్స్ ఇస్తుండటం ఆందోళన కలిగిస్తుంది. దీనివలన మూత్రపిండాలు ఊపిరితిత్తుల సమస్యలు ఎదురవుతున్నాయి చిన్న చిన్న సర్జరీలు చేస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు తరచు తనిఖీలు చేపట్టకపోవడం మొక్కుబడిగా దాడులు చేయడం వల్ల ఈ అక్రమ వైద్యం యదేచ్ఛగా కొనసాగుతుంది ఇంత జరుగుతున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్లు ఉంటున్నారని విమర్శలు వస్తున్నాయి ఇకనైనా సంబంధిత అధికారులు తనిఖీలు చేసి ఆర్ఎంపి డాక్టర్ల నుండి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు

# రాష్ట్ర ప్రభుత్వం ఫీజు మెంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలి

- రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సిరిసిల్ల బిజెపి యువ మోర్చా పట్టణ అధ్యక్షులు వంగ అనిల్ కుమార్



**సిరిసిల్ల, ప్రజావాణి** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని సిరిసిల్ల బీజేపీ యువ మోర్చా పట్టణ అధ్యక్షులు వంగా అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వంగ అనిల్ కుమార్ మాట్లాడుతూ... బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 15,000 కోట్ల రూపాయలు విద్యార్థులకు చెల్లించాలని సిరిసిల్ల పట్టణంలోని డిగ్రీ ఇంటర్ కళాశాలలో విద్యార్థులకు మద్దతుగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది రానున్న రోజులలో ప్రభుత్వం స్పందించకుంటే రాస్తారోకాలు ధర్నా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని తమ మంత్రులను పర్యటనలో నిరసనలు తెలియజేస్తామన్నారు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు చింతలఠాణ నరేష్, బీజేవైఎం తంగళ్ళపల్లి మాజీ అధ్యక్షులు కోలా ఆంజనేయులు, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి నేరేళ్ల శ్రీధర్, బీజేవైఎం నాయకులు ఎల్గం అభిలాష్, అభిలాష్ ఏష సాయిదీప్ వంగ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వీరాపూర్లో ఏకలవ్య మాత శిశు కేంద్రం ప్రారంభం

- "నేటి బాలలే రేపటి ధర్మ పరిరక్షకులు"



**రాయికల్:ఆగస్టు 07(ప్రజావాణి)** దేశం కోసం,సనాతన హిందూ ధర్మరక్షణ కోసం చిన్నతనం నుండే పిల్లల్లో నైతిక విలువలు,దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందించే లక్ష్యంతో రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో ఏకలవ్య మాత శిశు కేంద్రాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు.ప్రతిరోజు సాయంత్రం 6:30 నుండి 7:30 వరకు ఈ కేంద్రం నిర్వహించబడుతుందని,గ్రామంలోని 5 నుండి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు భారతీయ సంస్కృతి,దేశ చరిత్ర, దేశభక్తి గీతాలు,యోగా, ధార్మిక కథలు బోధిస్తారని నిర్వాహకులు తెలిపారు.నేటి బాలలే దేశ భవిష్యత్తుకు పునాది అని,సనాతన ధర్మం అంటే మానవత్వమేనని, ఈ కేంద్రం ద్వారా పిల్లలకు సాంస్కృతిక స్పృహ, ఆధ్యాత్మికత, దేశభక్తిని నేర్పి, వారిని సంస్కారవంతమైన పౌరులుగా తీర్చిదిద్దుతాం" అని వారు పేర్కొన్నారు.గ్రామంలోని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా ఈ కేంద్రానికి పంపించి,భావి తరాలను ధర్మ పరిరక్షకులుగా తయారు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు,యువకులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కేంద్రానికి మద్దతు తెలిపారు.

# రాజపురాము ,దాలసరిలో అంగన్వాడీ నూతన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస ప్రజావాణి ప్రతినిధి :**రూ.24 లక్షలతో సవర రాజపురం, దాలసరిలో నూతన భవనాలను ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రారంభించారు.శ్రీకాకుళం జిల్లా మందస మండలంలోని సవర రాజపురం, దాలసరి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాలను పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రారంభించారు. సుమారు రూ.24 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ భవనాలు గిరిజన ప్రాంతాల్లో చిన్నారులకు మెరుగైన వసతులు అందించేందుకు ఉపయోగపడనున్నాయి. నూతన భవనాలను ప్రారంభించిన అనంతరం అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే.. చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, విద్యా కార్యక్రమాలు, సిబ్బంది విధులు తదితర అంశాలపై ఆరా తీశారు.గిరిజన గ్రామాల్లోని ప్రతి చిన్నారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మారుమూల ప్రాంతాలపైనా దృష్టి కొండలు, అటవీ ప్రాంతాల్లోని మారుమూల గిరిజన గ్రామాల్లో కూడా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని గౌతు శిరీష తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు ,అధికారులు పాల్గొన్నారు .

# ప్రతి సోమవారం మండల కేంద్రంలో ప్రజావాణి

- ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
- ఎంపీడీవో జమలా రెడ్డి, బూర్గంపాడు మండలం.,



**బూర్గంపాడు, ఆగస్టు,7 (ప్రజావాణి): న్యూస్ రిపోర్టర్, భూక్యా.రాంబాబు.** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇకపై ప్రతి సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బూర్గంపాడు ఎంపీడీవో జములా రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, వినతిపత్రాలను నేరుగా అధికారులకు అందజేయవచ్చని చెప్పారు. అందిన ప్రతి వినతిని సంబంధిత శాఖలకు పంపించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేయడం, వారి సమస్యలను పారదర్శకంగా, వేగంగా పరిష్కరించడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.కావున మండల ప్రజలు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జమలా రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# సరస్వతి శిశు మందిర్లో క్లాస్రూమ్ ఫర్నిచర్, క్రీడా సామగ్రి పంపిణీ

- కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి-BLR

**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 07**మిర్యాలగూడ: పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో రోటరీ క్లబ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో నిర్వహించిన క్లాస్రూమ్ ఫర్నిచర్, క్రీడా సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి–దీూ= ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాలు, క్రీడా అవకాశాలు కల్పించడం వారి సమగ్ర అభివృద్ధికి ఎంతో అవసరమని అన్నారు. పాఠశాలల్లో విద్యా వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడంలో ఫర్నిచర్, క్రీడా సామగ్రి వంటి సౌకర్యాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.సామాజిక సేవా కార్యక్రమాల్లో రోటరీ క్లబ్ మిర్యాలగూడ నిరంతరం ముందుండి సేవలందించడం అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు.



విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములై ముందుకు రావడం సమాజ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శిశు మందిర్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు రవికుమార్ స్కూల్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ డీసీసీ జనరల్ సెక్రటరీ చిలుకూరి బాలు,




కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నవీన్, పట్టణ అధ్యక్షులు మోయిజ్, కోడిరెక్క ఇంద్రకుమార్, కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్, రోటరీ క్లబ్ ప్రతినిధులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# పంద్రాగస్టు వేడుకలను పగడ్బందీగా నిర్వహించాలి...

- సంబంధిత అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ వెంక రెడ్డి.

**ఆగస్టు 07 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు** స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి సంబంధిత అధికారులను ఆదే శించారు. శుక్రవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో అన్ని శాఖల అధికారు లతో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్ల పై ఆయా శాఖల వారీగా సమీక్షించారు. స్వాతంత్ర దినోత్సవ



వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేడుకలు నిర్వహించ నున్నందున అందుకను గుణంగా వేదిక , విఐపి లు , అధికారులకు , ఇతరులకు అనుకూలంగా సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా శాఖల వారీగా , స్టాల్స్ , శకటాల ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ , అభి వృద్ధి పథకాలు ప్రతి బింబించేలా స్టాల్స్ , శకటాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుస రిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధ వంతంగా నిర్వహిస్తూ , వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ , భువనగిరి ఆర్డిఓ కృష్ణా రెడ్డి , మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి , వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతోనే మంథని సమగ్ర అభివృద్ధి సాధ్యం

- మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 7, ప్రజావాణి:** ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలోనే మంథని నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి పూర్ణ చందర్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఆర్టీఐ మెంబర్ మంథని సురేష్, తహసీల్దార్, ఎంపిడిఓ కె.శ్రీజా రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

700 కోట్లతో అభివృద్ధి పనులు

ఈ సందర్భంగా కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రోడ్లు, రవాణా సదుపాయాల మెరుగుదల, మంథని గోదావరి నదిపై వంతెన, వెంకటాపూర్ వద్ద మానేరు నదిపై వంతెన నిర్మాణం, మంథని పట్టణంలో రోడ్ల విస్తరణ వంటి కీలక మౌలిక వసతులతో పాటు నియోజకవర్గంలో సుమారు రూ.700 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులను శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయితే ప్రజలకు




మరింత మెరుగైన రవాణా, మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

4.26 లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా గత ఖరీఫ్ 2025–26 సీజన్లో 4,26,000 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయగా, ప్రస్తుత రబీ 26 సీజన్లో 5,05,000 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎరువులు, నాణ్యమైన విత్తనాలు, పంట రుణాలను సకాలంలో అందజేస్తూ వ్యవసాయాభివృద్ధికి సంఘం నిరంతరం కృషి చేస్తోందని వివరించారు.

సోలార్ విద్యుత్ ప్రాజెక్టు

అదేవిధంగా గుంజపడుగు శివారులో రూ.3.40 కోట్ల వ్యయంతో



పీఎం కుసుమ్ పథకం కింద సోలార్ విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావచ్చిశీదని, త్వరలోనే విద్యుత్ ఉత్పత్తి, సరఫరా ప్రారంభం కానుందని తెలిపారు.ఈ ప్రాజెక్టు ద్వారా సహకార సంఘానికి ఆదాయం పెరగడంతో పాటు రైతులకు పరోక్షంగా ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో మంథని నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన, వ్యవసాయాభివృద్ధి, ఐటీ, పరిశ్రమల విస్తరణకు మంత్రి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బడుగు కుటుంబానికి అండగా నిలిచిన బీఎస్పీ నాయకులు డాక్టర్ అంబాల ప్రభాకర్

**జమ్మికుంట ఆగస్టు 7 (ప్రజావాణి):**ఆపదలో ఉన్న ఓ నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుకున్న బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) హుజూరాబాద్ అసెంబ్లీ ఇంచార్జీ డాక్టర్ అంబాల ప్రభాకర్ సుమారు ఐదు సంవత్సరాల క్రితం సుమలత అనే మహిళ మెదడు సంబంధిత తీవ్రమైన అనారోగ్యానికి గురై నాలుగు సార్లు శస్త్రచికిత్స చేయించుకోగా లక్షల్లో అప్పులు అయ్యాయి ఆ క్లిష్ట పరిస్థితిలో దాతల సహకారంతో ఆమెకు ఆర్థిక సహాయం అందేలా డాక్టర్ అంబాల ప్రభాకర్ కృషి చేసినట్లు తెలిపారుఅలాగే జమ్మికుంట సెయింట్ జోసెఫ్ హై స్కూల్ కరస్పాండెంట్ సునీల్ సహకారంతో ఎలాంటి ఫీజులు లేకుండా ఆమె ఇద్దరు పిల్లలకు గత ఐదు సంవత్సరాలుగా నాణ్యమైన ఉచిత విద్య పాటు ఉచిత బస్సు సౌకర్యం అందేలా



కృషి చేసినట్లు తెలిపారుపండుగలు, పుట్టిన రోజులు వంటి సందర్భాల్లో పిల్లలకు కొత్త దుస్తులు అందిస్తూ వారి అవసరాలను తీర్చేందుకు సహకరిస్తున్నట్లుతెలిపారుకుటుంబ పరిస్థితులు మరింత విషమంగా మారిన నేపథ్యంలో కుటుంబానికి భద్రతగా ఉండవలసిన తండ్రి ఆడపిల్లలపై అసభ్యంగా ప్రవర్తించడంతో ఇటీవల జమ్మికుంట పోక్సో చట్టం కింద కేసు నమోదై ప్రస్తుతం జైలులో ఉన్నట్లు తెలిపారుజైల్ నుండి విడుదలైన తరువాత తనను తన పిల్లలను చంపుతాడని భయంతో ప్రభుత్వాన్ని ఆశ్రయించినట్లుతెలిపారుపిల్లల భద్రత, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారిని గురుకుల పాఠశాలలో చేర్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నానని చెప్పారుఅంతే కాకుండా ఈ కుటుంబానికి ఇంకా ఆర్థిక సహాయంపిల్లల విద్య, పోషణ కోసం దాతల సహకారం అవసరమని డాక్టర్ అంబాల ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు సమాజంలోని దాతలు సేవాభావం కలిగిన వ్యక్తులు ముందుకు వచ్చి ఈ తల్లి--బిడ్డలకు అండగా నిలవాలని కోరారు

# బీజేపీ నూతన సారథి శ్రీ యు.రమేష్ కుమార్ కి ఘన స్వాగతం

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,ఆగస్టు, 07:**బీజేపీ వికారాబాద్ జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన అనంతరం తొలిసారిగా,శ్రీ యు.రమేష్ కుమార్ బీజేపీ పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి నివాసానికి విచ్చేశారు.ఈ సందర్భంగా మారుతి కిరణ్ బూనేటి పుష్పగుచ్ఛం అందజేసి శ్రీ యు.రమేష్ కుమార్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం,రానున్న కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై ఆత్మీయంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, మహిళా మోర్చా నాయకురాళ్లు, వివిధ మోర్చాల పదాధికారులు, ప్రజాప్రతినిధులు,యువమోర్చా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నూతన జిల్లా అధ్యక్షులు యు.రమేష్ కుమార్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఆరోగ్యశ్రీ పథకం మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే: ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ

**హనుమకొండ ఆగస్టు 7 ప్రజావాణి:** ఎమ్మార్పీఎస్--ఎంఎస్పి ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవాన్ని హనుమకొండ జిల్లా అంబేద్కర్ కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ, గుండెజబ్బులతో బాధపడుతున్న చిన్నారులకు ఉచిత శస్త్రచికిత్సలు అందించాలంటూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేసిన ఉద్యమ ఫలితంగానే ఆరోగ్యశ్రీ పథకం అమల్లోకి వచ్చిందని పేర్కొన్నారు.ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేద ప్రజల ఆరోగ్య హక్కుల కోసం మందకృష్ణ మాదిగ నిరంతరం పోరాడారని అన్నారు. గుండెజబ్బుతో బాధపడుతున్న



చిన్నారులకు ఉచిత ఆపరేషన్లు నిర్వహించాలని ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చారని, ఆ ఉద్యమం నేపథ్యంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం స్పందించి ఉచిత శస్త్రచికిత్సలను ప్రారంభించిందని తెలిపారు. అనంతరం అదే ఆలోచనతో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు అసెంబ్లీలో ప్రకటించారని గుర్తుచేశారు.అదేవిధంగా వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు సామాజిక భద్రతా పథకాల కింద పెన్షన్లు పెంపు విషయంలో కూడా మందకృష్ణ మాదిగ చేసిన ఉద్యమాలు కీలక పాత్ర పోషించాయని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ మాజీ జిల్లా అధ్యక్షుడు బండారి సురేందర్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు అక్కెనకుంట వెంకటస్వామి మాదిగ, జేరిపోతుల సారంగపాణి మాదిగ, నాయకులు మంద స్వరాజ్ మాదిగ, జేరిపోతుల సతీష్ మాదిగ, బొక్క రాజేష్ మాదిగ, ఎర్ర రాము మాదిగ, రేణుకంట్ల రాజేందర్ మాదిగ, ఇమ్మడి రాజీవ్ మాదిగ, సుంచు కార్తీక్ మాదిగ, గడిపి ప్రభాకర్ మాదిగ, గడ్డం విక్రమ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన చింతచెట్టు తండా - మొల్కచర్ల రోడ్డు: అధికారులు వెంటనే స్పందించాలి



**ప్రజావాణి - మిర్యాలగూడ నియోజకవర్గం (ఆగస్టు 07):** ?అడవిదేవులపల్లి మండలం, బంగారికుంట తండా గ్రామపంచాయతీ పరిధిలోని చింతచెట్టు తండా నుండి మొల్కచర్లకు వెళ్లే చెరువు కట్ట రోడ్డు ప్రస్తుతం తీవ్ర ప్రమాదకరంగా మారింది. ఈ రోడ్డు మార్గంలో ప్రయాణించాలంటే వాహనదారులు, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.ప్రధాన సమస్యలు:అడ్డగా ఉన్న కంప చెట్లు: రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు (పిచ్చి మొక్కలు) విపరీతంగా పెరగడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు అసలు కనిపించడం లేదు. దీనివల్ల నిత్యం ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.విద్యార్థుల ఇబ్బందులు: ఈ మార్గం గుండా వెళ్లే స్కూల్ బస్సులు, పాఠశాలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు రోజూ నరకయాతన అనుభవిస్తున్నారు.గుంతలమయమైన రోడ్డు: రహదారి మొత్తం పెద్ద పెద్ద గుంతలేర్పడి తీవ్రంగా దెబ్బతింది. ద్విచక్ర వాహనదారులు, బాటసారులు ఈ గుంతల వల్ల తరచూ కిందపడి గాయాలపాలవుతున్నారు.రోడ్డు ఇరుకుగా మారి, చూపు ఆనకుండా కంప చెట్లు ఉండటం, దానికి తోడు గుంతల రోడ్డు వల్ల ఏదైనా పెద్ద ప్రమాదం జరగక ముందే సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని, కంప చెట్లను తొలగించి, రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని చింతచెట్టు తండా మరియు బంగారికుంట తండా గ్రామస్తులు, ప్రయాణికులు వేడుకుంటున్నారుద

# వికారాబాద్ జిల్లాలో వాము సాగుకు రైతులు ముందుకు రావాలి..

- **ఎకరానికి రూ.8,000 సబ్సిడీ**

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఆగస్టు07:** వికారాబాద్ జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో రైతులు వాము సాగును విస్తరించాలని జిల్లా ఉద్యాన ఌ పట్టు పరిశ్రమల శాఖాధికారి ఎం.ఏ.సత్తార్మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈమేరకు ఆయన ఇలా అన్నారు. వాము ఒక ముఖ్యమైన ఔషధ మరియు సుగంధ ద్రవ్య పంట.దీనికి ఔషధ పరిశ్రమలు,మసాలా పరిశ్రమలు మరియు ఆహార తయారీ రంగంలో సంవత్సరం పొడవునా మంచి డిమాండ్ ఉంది.తక్కువ పెట్టుబడి, తక్కువ నీటి అవసరం,మంచి మార్కెట్ అవకాశాలతో ఈ పంట రైతులకు అధిక ఆదాయాన్ని అందించే ప్రత్యామ్నాయ పంటగా నిలుస్తుంది. ప్రస్తుతం సమీకృత ఉద్యాన అభివృద్ధిమిషన్,ఎమ్ఐడిఎచ్,పథకం కింద వాము సాగు చేపట్టే రైతులకు ఎకరానికి రూ.8,000/-చొప్పున,గరిష్టంగా 5 ఎకరాల వరకు ఆర్థిక సహాయం అందించబడుతుంది.

వాము సాగు ప్రయోజనాలు

తక్కువ నీటి అవసరంతో సాగు చేయవచ్చు.

స్వల్ప వ్యవధిలో (120--150 రోజులు) పంట కోతకు వస్తుంది.

ఔషధ, మసాలా పరిశ్రమలలో సంవత్సరం పొడవునా డిమాండ్ ఉంటుంది.

నిల్వ సామర్థ్యం ఎక్కువగా ఉండటం వల్ల రైతులు అనుకూల ధరకు విక్రయించుకునే అవకాశం ఉంటుంది.



వర్షాధార ప్రాంతాల్లో కూడా విజయవంతంగా సాగు చేయవచ్చు.

పంటల మార్పిడి విధానంలో క్రాప్ రొటేషన్ అనుకూలమైన పంట.

సాగు విధానాలు

మంచి నీటి పారుదల కలిగిన ఎర్ర నేలలు లేదా ఇసుక మిశ్రమ నేలలు అనుకూలం.

ఆగస్టు నుండి అక్టోబర్ వరకు విత్తడం ఉత్తమ సమయం.

ఎకరానికి సుమారు 2--2.5 కిలోల నాణ్యమైన విత్తనం అవసరం.

వరుసల మధ్య 30 సెం.మీ., మొక్కల మధ్య 10--15 సెం.మీ.దూరం పాటించాలి.

భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల యాజమాన్యం చేపట్టాలి.

ప్రారంభ దశలో కలుపు నివారణ మరియు అవసరమైన సమయంలో తేలికపాటి నీటిపారుదల కల్పించాలి.

సమగ్ర చీడపీడల యాజమాన్య(ఐపీఎం) పద్ధతులను అనుసరిస్తే మంచి దిగుబడి మరియు నాణ్యత లభిస్తుంది.

ఎమ్ఐడిఎచ్ పథకం కింద అందించే సహాయం

ఎకరానికి రూ.8,000/- సబ్సిడీ.

ఒక్క రైతుకు గరిష్టంగా 5 ఎకరాల వరకు సబ్సిడీ.

గత సంవత్సరం,ఎమ్ఐడిఎచ్, పథకం కింద వాము సాగుకు సబ్సిడీ పొందిన రైతులు ఈ సంవత్సరం అర్హులు కారు.

పరిమిత లక్ష్యాల మేరకు ముందుగా దరఖాస్తు చేసుకున్న అర్హులైన రైతులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

దరఖాస్తుకు అవసరమైన పత్రాలు

పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్

ఆధార్ కార్డు జిరాక్స్

బ్యాంకు ఖాతా పాస్‌బుక్ మొదటి పేజీ జిరాక్స్

పాస్‌పోర్ట్ సైజు ఫోటో

అర్హులైన రైతులు తమకు సంబంధించిన మండల ఉద్యాన శాఖ అధికారిని సంప్రదించి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని,ఈ పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని సద్వినియోగం చేసుకుని వాము సాగును విస్తరించి అధిక ఆదాయాన్ని పొందాలని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖాధికారి ఎం.ఏ.సత్తార్ కోరారు.

## తెలంగాణ పేదల రాజ్యాధికార సమితి ఉపాధ్యక్షునిగా సామల భాస్కర్






**ప్రజావాణి శాయంపేట :** తెలంగాణ పేదల రాజ్యాధికార సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగ శాయంపేట మండలం కొప్పుల గ్రామం నివాసి సామల భాస్కర్ ను ఎన్నుకోవడం జరిగింది. టిపిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు సింగారం ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. మరియు ఈ కార్యక్రమానికి టిపిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లాడి రాజకుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకలయాదగిరి , గుండె మహేందర్ మరియు అన్ని జిల్లాల అధ్యక్షులు మరియు కార్యదర్శులు ఈ కార్యక్రమానికిహాజరయ్యారు. సామల భాస్కర్ మాట్లాడుతూ నాకు ఇచ్చినటువంటి ఈ అవకాశాన్ని నేను పేద ప్రజలకు సహాయం అందించడానికి కృషి చేస్తానని అన్నారు. మరియు నిరుపేదల చదువుల కోసం కాలేజీలలో జాయిన్ కావడానికి మరియు స్కూళ్లలో చదువుకోవడానికి డబ్బులు లేని వారికి ఉచితంగా సీట్లు ఇప్పించే కార్యక్రమాన్ని కూడా చేస్తామని అన్నారు. టిపిఆర్ఎస్ కు కొన్ని సీట్లు వచ్చే అవకాశం ఉన్నాయని అన్నారు. వాటిని పేద విద్యార్థుల కోసం తప్పకుండా ఇప్పించే ప్రయత్నంలో మా యొక్క వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు మేము కూడా మరింత ముందుకు తీసుకువెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- **ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్**

**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 07** నాగార్జునసాగర్ నియోజకవర్గం పరిధిలోని త్రిపురారం మండలంలో నిర్వహించిన "గ్రామపంచాయతీ అభివృద్ధి మరియు సామర్థ్య వృద్ధి" కార్యక్రమాలపై జరిగిన మండల ప్రజా పరిషత్ సమీక్షా సమావేశాల్లో గౌరవ శాసన మండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీలు గ్రామాభివృద్ధికి మూలస్తంభాలుగా నిలవాలంటే అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.గ్రామాల్లో మౌలిక




సదుపాయాలు, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, పచ్చదనం పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు, గ్రామపంచాయతీల పరిపాలనా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు.

ప్రతి గ్రామం అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచేలా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమీక్షా సమావేశాల్లో మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం సంబంధిత మండలాల ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా పోచమ్మ బోనాలు



**బెజ్జంకి, ఆగస్టు 7 (ప్రజావాణి) :** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని వీరాపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలు ఎత్తుకొని భక్తిశ్రద్ధలతో వేడుకల్లో పాల్గొన్నారు. పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పాఠశాలలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి శ్రీకాంత్, గ్రామ సర్పంచ్ చిలుముల సతీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భార్గవ్, ఉపాధ్యాయులు శేఖర్, అంగన్వాడీ టీచర్ విజయశ్రీ, ఆయా మౌనిక, వార్డు సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు

- **రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం తిరుమలాయపాలెం మండలం లో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. తిప్పారెడ్డి గూడెం గ్రామంలో రూ.2.10 కోట్ల వ్యయంతో తిప్పారెడ్డిగూడెం నుండి రాకాసి తండా వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, హైదర్ సాయిపేట గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ కార్యాలయ భవననిర్మాణానికి, పాతర్లపాడు గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి, రాజారాం గ్రామంలో 4 కోట్ల 50 లక్షలతో రాజారాం నుండి తుమ్మగూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తోందన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, తిప్పారెడ్డిగూడెం గ్రామ అభివృద్ధికి ఇప్పటివరకు రూ.35.55 కోట్లు, హైదర్ సాయిపేట గ్రామానికి రూ.37 కోట్లు, పాతర్లపాడు గ్రామానికి రూ.29.25 కోట్లు,రాజారాం గ్రామానికి రూ. 8.48 కోట్లు మంజూరు చేసి అంతర్గత సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, వంతెనలు, ఇతర మౌళిక వసతుల కల్పనకు పనులు చేపట్టినట్లు తెలిపారు.హైదర్ సాయిపేట గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని స్వచ్ఛందంగా అందించిన శ్రీనుకు మంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిర్లక్ష్యం చేసిందని, కానీ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. మొదటి దశలో 4.5 లక్షల ఇండ్లు, రెండవ దశలో 2.5 లక్షల ఇండ్లు, హైదరాబాద్‌కు మరో లక్ష ఇండ్లు కలిపి మొత్తం 8 లక్షల ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, డిపిఓ వినోద్ కుమార్, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ విల్సన్, ఎంపీడీఓ సిలార్ సాహెబ్, సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం తక్షణమే పిఆర్సిని పెండింగ్ లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలి



**నడి కూడా ప్రజావాణి ఆగస్టు 7 :** కౌకొండ: ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం తక్షణమే పీఆర్సీని ప్రకటించి, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూ ఎస్ పి సి) నాయకుడు రావుల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.యూఎస్పీసీ పిలుపు మేరకు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా రావుల రమేష్ మాట్లాడుతూ, 2024 జూలై 1 నుంచి అమల్లోకి రావాల్సిన పీఆర్సీని మూడేళ్లు గడిచినా ప్రభుత్వం ప్రకటించకపోవడం బాధాకరమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆరు డీఏలను పెండింగ్‌లో ఉంచి ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీస్తోందని విమర్శించారు.ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు దారితీస్తున్న జీవో నెం.25కు వెంటనే సవరణలు చేయాలని కోరారు. అలాగే 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కోర్టు తీర్పు మేరకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి, సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఆందోళనలను ఉద్ధృతం చేసి, రాష్ట్ర అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో పల్లె శ్రీనివాస్, బాతుల రవీందర్, లకావత్ దేవా తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**ప్రజావాణి,నంగునూరు ఆగస్ట్ 07:** నిరుపేద కుటుంబానికి చెందిన మృతుని కుటుంబానికి అండగా నిలుస్తూ నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్ గౌడ్ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. నంగునూరు మండల కేంద్రానికి చెందిన బొజ్జ గోపి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటాన్ని గుర్తించిన మహేందర్ గౌడ్ కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఆపద సమయంలో తమ వంతు సహాయం అందించడం సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలను ఆదుకోవడంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సమాజ సంఘ సభ్యులు దాసరి శ్రీనివాస్, రచ్చ సిద్దు, నాగుల గోపి, ఆరగొండ శశికుమార్, పోతన వినోద్, బొజ్జ మల్లేశం, బొజ్జ మహేష్, ధీకొండ భాను, కారంపూరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. మృతుని కుటుంబానికి బియ్యం అందించి ఆదుకున్న మహేందర్ గౌడ్‌ను పలువురు అభినందించారు.

## టీ వై జె ఎఫ్ సంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రటరీగా జెల్ల భాగయ్య -- అందోల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మాదిగ బుచ్చయ్య ఏకగ్రీవ ఎన్నిక

**సంగారెడ్డి మన ప్రజావాణి ఆగస్ట్ :07** టీ వై జె ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ ఆదేశాల మేరకు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కామగల్ల నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో నూతన నియామకాలు చేపట్టారు.ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా సెక్రెటరీ బి రాజు జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ ప్రభు జిల్లా జాయింట్ సెక్రటరీగా జెల్ల భాగయ్యను, అందోల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మాదిగ బుచ్చయ్యను అందోల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి నాగరాజ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులకు జిల్లా అధ్యక్షుడు కామగల్ల నరేష్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు సంఘ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ టీ వై జె ఎఫ్ అభివృద్ధికి కృషి చేస్తామని జెల్ల భాగయ్య, మాదిగ బుచ్చయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ గుప్తా సంగారెడ్డి టౌన్ వైస్ ప్రెసిడెంట్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# సెప్టెంబర్ 1 మహాధర్నాను జయప్రదం చేయాలి

- జిల్లా ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు ఆనంద్ రావు పిలుపు



**రాయికల్:ఆగస్టు 07 (ప్రజావాణి)** జీతాల సవరణ, కరువు భత్యాల సాధన కోసం ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న తలపెట్టిన మహా ధర్నాను ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సంఘ జిల్లా అధ్యక్షులు ఆనంద్ రావు పిలుపునిచ్చారు.రాయికల్ మండలంలోని అల్లీపూర్, ఉప్పుమడుగు, అయోధ్య,రాయికల్, ఇటిక్యాల,కొత్తపేట, మూటపల్లి తో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు.2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో పేర్కొన్న విధంగా ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ వర్తింపజేయాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో జాప్యం చేయడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు అంతడుపుల గంగారాజం, రాపర్తి నర్సయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్, బొమ్మకంటి రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి గాజంగి రాజేశం, లక్కడి రాజరెడ్డి, తాటిపల్లి వేణుగోపాల్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేణి మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్, ఊసకోల రాము, బాపురావు తదితరులు పాల్గొన్నారు.ం

# పీఎం శ్రీ మోడల్ స్కూల్ సందర్శించిన స్పెషలాఫీసర్

**ప్రజావాణి,నెల్లికుదురు:**మండల కేంద్రం నెల్లికుదురు లోని పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల, హాస్టల్ ను స్పెషల్ ఆఫీసర్ సాయి శ్రీ శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల,హాస్టల్‌లోని పలు అంశాలను పరిశీలించారు.



అనంతరం హాస్టల్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, భోజనం నాణ్యత, రుచి,నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందిస్తున్నందుకు వంట సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.హాస్టల్ నిర్వహణకు సంబంధించి కేర్‌టేకర్ అనితతో మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు.విద్యార్థులతో ముచ్చటించి వారి చదువు, హాస్టల్ వసతులు, సంక్షేమం గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నవభారతి మెడల్ స్కూల్లో బోనాల మహోత్సవం




**చిలిపిచెడ్. ఆగస్టు 7 ప్రజావాణి** :చిలిపిచెడ్,మండలం,జగ్గంపేట గ్రామంలో నవ భారతి మోడల్ స్కూల్, జగ్గంపేటలో బుధవారం తెలంగాణ సంప్రదాయ పండుగ "బోనాల మహోత్సవం" ను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులు రంగురంగుల చీరలతో, పసుపు-కుంకుమ ధరించి తలపై బోనం కుండలు, వేపాకులతో అమ్మవారికి పూజలు నిర్వహించారు. కొంతమంది విద్యార్థులు వీరన్న, పొట్టేలు, పులి వేషధారణలతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల ఆవరణ మొత్తం భక్తి శ్రద్ధలతో, సాంస్కృతిక వాతావరణంతో నిండిపోయింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, "తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చిన్నతనం నుంచే విద్యార్థులకు తెలియజేయడమే ఈ వేడుకల ఉద్దేశ్యం. బోనాలు మన రాష్ట్ర గొప్ప సంప్రదాయం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిరంజన్, దేవి గంగవేణి, సరోజ, భవాని, శిరీష, షరీఫా, లావణ్య, నాగరాణి, ప్రతిషా, మధులత తదితరులు పాల్గొని విజయవంతం చేశారు. చివరగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, విద్యార్థులకు ప్రసాద వితరణ జరిగింది.

## పట్టణ పరిధిలోనీ ప్రధాన రహదారిలో ఉన్నటువంటి గుంతల మరమ్మతులు చేపించిన

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్

**జమ్మికుంట ఆగస్టు 7 (ప్రజావాణి)**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రధాన రహదారులపై ఏర్పడిన గుంతల వల్ల వాహనదారులు,పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ దగ్గరుండి మరి గుంతల మరమ్మతు పనులను చేపించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణం వర్తక,వాణిజ్య వ్యాపార నిలయం కాబట్టి పట్టణానికి అనునిత్యం వచ్చివెళ్లే వారు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది కాబట్టి ప్రమాదాలను నివారిస్తూ ప్రజలకు సురక్షితమైన రాకపోకలు కల్పించాలనే ఉద్దేశంతో రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చివేసి మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేశాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్,కౌన్సిలర్లు ఫిరోజ్,కొలుగూరి సురేష్,మంద రాజేష్ తదితరులు పాల్గొన్నారు



# ప్రశ్నించే గొంతులను అణగదొక్కాలని చూస్తే పుట్టగతులుండవ్

- మా ఉద్యమాన్ని జనం పట్టించుకోకపోతే మీకెందుకు ఉలికిపాటు?
- అక్రమ కేసులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ భయపడదు
- డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరగకపోతే విచారణకు ఎందుకు భయం?
- వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి
- అనంతపురంలో రెండో రోజు రిలే నిరాహార దీక్షలు

**అనంతపురం బ్యూరో ఆగస్టు 7 మన ప్రజా వాణి** రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజాపాలన కాకుండా నారాసుర పాలన సాగుతోందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. ప్రశ్నించే గొంతులను అణగదొక్కడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నారని.. అక్రమ కేసులు, అరెస్టులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భయపడదని స్పష్టం చేశారు. డీఎస్సీ--2025 నియామకాల్లో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. మెగా డీఎస్సీ పేరుతో దగా డీఎస్సీ నిర్వహించి నిరుద్యోగుల జీవితాలతో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లు చెలగాటం ఆడారని మండిపడ్డారు. విద్యార్థి,



నిరుద్యోగుల సమస్యలతో పాటు డీఎస్సీ అక్రమాలపై వైసీపీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయకర్త అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం రెండో రోజుకు చేరుకున్నాయి. శిబిరంలో వైసీపీ మహిళా విభాగం, విద్యార్థి విభాగం, సాంస్కృతిక, వాలంటీర్స్, వాణిజ్య, గ్రీవెన్స్, పంచాయతీరాజ్, దివ్యాంగుల, ఇంటెలెక్చువల్ విభాగాలతో పాటు నగరంలోని 14వ నుంచి 23వ డివిజన్ల నేతలు, ఎ.నారాయణపురం పంచాయతీ నాయకులు కూర్చున్నారు. దీక్షా శిబిరం వద్ద నల్లబెలూన్లు ఎగురవేసి అనంత వెంకటరామిరెడ్డి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్సీ అక్రమాలతో పాటు నిరుద్యోగ భృతి, ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.9500 కోట్లు చెల్లించాలన్న డిమాండ్‌తో రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం ఉలిక్కిపడుతోందని చెప్పారు. శాంతియుతంగా నిరసనలు తెలుపుతుంటే విజయవాడ, గుంటూరు, కనిగిరి, రేపల్లె వంటి ప్రాంతాల్లో అధికార పార్టీ నేతలు దౌర్జన్యాలకు దిగుతున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో ప్రశ్నించడమే నేరం అనే విధంగా అరెస్టులు, అక్రమ కేసులు పెడుతున్నారని, ఇలాంటి వాటికి వైఎస్ఆర్ పార్టీ ఎప్పుడూ భయపడదని చెప్పారు. డీఎస్సీ నియామకాల్లో అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘించి అర్హులకు అన్యాయం చేశారని విమర్శించారు. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలోనూ ఇలాంటి పరిస్థితి లేదని గుర్తు చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న యువతను ఉద్దేశించి గంజాయి బ్యాచ్.. రెండు నిమిషాల్లో ఉద్యమాన్ని అణచివేస్తాం అంటూ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండించారు. అంటే రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి దొరుకుతోందని చంద్రబాబు అంటున్నారా? అని ప్రశ్నించారు. నీట్ వ్యవహారంలో ఉద్యమించిన యువతను ఢిల్లీలో అణచివేయాలని చూస్తే ఏం జరిగిందో తెలుసుకోవాలని హితవు పలికారు. అధికార, పోలీస్ బలంతో తమ ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఉద్యమాన్ని ప్రజలు పట్టించుకోవడం లేదని కొంత మంది ఎమ్మెల్యేలు చెబుతున్నారని.. మరి జనం పట్టించుకోకపోతే మీరెందుకు ఉలిక్కిపడుతున్నారని చురకలంటించారు. డీఎస్సీ వ్యవహారంలో ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టే తమ ఉద్యమాన్ని చులకన చేసేలా మాట్లాడుతున్నారని తెలిపారు. అధికార పార్టీ నేతలు చెప్పినట్లు పోలీసులు నడుచుకోవద్దని కోరారు. అక్రమ అరెస్టులు, కేసులు పెడితే తిరుగుబాటు వస్తుందని హెచ్చరించారు.

# చిన్న వర్షానికే బురదమయమవుతున్న పటాన్‌చెరు కూరగాయల మార్కెట్

- వ్యాపారులు, కొనుగోలుదారుల తీవ్ర ఇబ్బందులు -- వెంటనే శాశ్వత సౌకర్యాలు కల్పించాలని డిమాండ్

**పటాన్‌చెరు, ఆగస్టు 7 (ప్రజావాణి):**పటాన్‌చెరు పట్టణంలోని స్థానిక కూరగాయల మార్కెట్ చిన్నపాటి వర్షాలకే బురదమయంగా మారుతుండటంతో వ్యాపారులు, కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్కెట్‌లో సీసీ రోడ్లు, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీరు నిలిచిపోయి అడుగుపెట్టలేని పరిస్థితి నెలకొంది. దీంతో రోజువారీ అవసరాల కోసం మార్కెట్‌కు వచ్చే ప్రజలు, మహిళలు బురద నీటిలోనే నడుస్తూ అవస్థలు పడుతున్నారు.మార్కెట్‌లో నీరు నిల్వ ఉండటంతో దుర్వాసన వ్యాపించడమే కాకుండా ఈగలు, దోమలు పెరిగి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు బురద కారణంగా వినియోగదారులు మార్కెట్‌కు రావడానికి వెనుకంజ వేస్తుండటంతో తమ వ్యాపారం తీవ్రంగా దెబ్బతింటోందని కూరగాయల వ్యాపారులు వాపోతున్నారు. వర్షాకాలంలో



ప్రతిరోజూ ఇదే పరిస్థితి నెలకొంటున్నప్పటికీ సంబంధిత అధికారులు శాశ్వత పరిష్కారంపై దృష్టి సారించడం లేదని వారు ఆరోపిస్తున్నారు.మార్కెట్‌కు వచ్చే వృద్ధులు, చిన్నపిల్లలు జారిపడి గాయపడే ప్రమాదం ఉందని, ప్రజల భద్రత దృష్ట్యా వెంటనే బురదను తొలగించి మార్కెట్ ప్రాంగణంలో సీసీ రోడ్లు లేదా ఫ్లోరింగ్ చేయాలని వ్యాపారులు, స్థానికులు కోరుతున్నారు. అలాగే



వర్షపు నీరు నిల్వ కాకుండా సమర్థవంతమైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి, మార్కెట్‌ను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజలకు నిత్యావసర కూరగాయలు అందించే ఈ మార్కెట్‌లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం స్థానిక సంస్థల బాధ్యత అని, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు, వ్యాపారులు కోరుతున్నారు.

# పీఆర్సీ ఎక్కడ? డీఏలు ఎక్కడ?

- హక్కుల కోసం నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన.
- యు.ఎస్.పి.సి భాగస్వామ్య పక్షాల నాయకులు గుండు సురేందర్ (టి పి టి ఎఫ్ ), భూక్య శ్రీను (యుటిఎఫ్), కీర్తి నాగయ్య (డిటిఎఫ్ ) ల డిమాండ్
- జీపీఎఫ్ సొమ్ముకూ ఎదురుచూపులే.. పెండింగ్ బిల్లులు చెల్లించాలి .

**కేసముద్రం ఆగష్టు 07,ప్రజావాణి.** పీఆర్సీ ప్రకటనలో జాప్యం.. డీఏల విడుదలలో నిర్లక్ష్యం.. జీపీఎఫ్ సొమ్ము, రీయింబర్స్‌మెంట్, సరెండర్ లీవ్ బిల్లుల చెల్లింపులో జాప్యం. దీంతోఉపాధ్యాయుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. మా హక్కులు ఎప్పుడు? అంటూ యూఎస్‌పీసీ భాగస్వామ్య ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం కేసముద్రం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు.ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు కేసముద్రం విలేజ్ పాఠశాలలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు గుండు సురేందర్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అర్పణపల్లి పాఠశాలలో టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎన్.నర్సింహరాజు, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు భూక్య శ్రీను ఆధ్వర్యంలో,కేసముద్రం హైస్కూల్‌లో డిటిఎఫ్ బాధ్యులు గంగుల శ్రీను నేతృత్వంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ



ఉపాధ్యాయులు ఉద్యమానికి సంఘీభావం తెలిపారు.

**హక్కులు అడగాల్సిన పరిస్థితి ఎందుకు?**

ఈ సందర్భంగా గుండు సురేందర్, భూక్య శ్రీను, కీర్తి నాగయ్య మాట్లాడుతూ.. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయడంతో పాటు,ఉపాధ్యాయులు తమ వేతనాల నుంచి దాచుకున్న జీపీఎఫ్ సొమ్ము, మెడికల్ రీయింబర్స్‌మెంట్, సరెండర్ లీవ్ బిల్లులను ఎలాంటి జాప్యం లేకుండా చెల్లించాలని కోరారు.

**జాప్యం చేస్తే ఉద్యమం ఉధృతం.**

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఇకనైనా స్పందించాలని నాయకులు కోరారు. న్యాయమైన హక్కుల సాధన కోసం టిపిటిఎఫ్ రాష్ట్ర పోరాట కమిటీ ప్రకటించే తదుపరి కార్యాచరణలో మండలంలోని ఉపాధ్యాయులంతా ఐక్యంగా పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేస్తారని స్పష్టం చేశారు.ఈ





కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల బాధ్యులు కొమ్ము రాజేందర్, వీసం నర్సయ్య, బొల్లెద్దు చందర్ అప్పాల నాగరాజు, ఊటుకూరి ప్రణయ్ కుమార్, మోహన్ కృష్ణ,ముదిగిరి సదయ్య, జి.శ్రీనివాస్, కడారి శ్రీనివాస్, సురేష్, డి టి ఎఫ్ బాధ్యులు గంగుల శ్రీను,బద్రు యూటీఎఫ్ బాధ్యులు కళ్యాణ్, కేసముద్రం విలేజ్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాజశేఖర్, ఉపాధ్యాయులు పద్మ, రోజా రాణి, శిరీష , నాగమణి, శ్రీను సుధాకర్ సౌరం, బి విజయ్, స్వామి, ఏ రమాదేవి తదితరులు పాల్గొన్నారు

## సిద్దిపేట కేసీఆర్ నగర్ లో బంగారు మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి

- ఆలయ అభివృద్ధి కొరకు 20ఇరువై వేల రూపాయలు విరాళంగా అందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి





**ప్రజావాణి, సిద్దిపేట,ఆగస్టు 07:**సిద్దిపేట నర్సాపూర్ కేసీఆర్ నగర్‌లో శ్రీ బంగారు మైసమ్మ తల్లి ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి వంగ రాజేశ్వర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి మరియు నిర్వహణ కోసం 20,000 ఇరువై వేల రూపాయలు విరాళాన్ని అందించారు. అనంతరం వంగ రాజేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ శ్రీ బంగారు మైసమ్మ తల్లి దీవెనలు సిద్దిపేట నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. ప్రజలతో మమేకమై, వారి ప్రతి కార్యక్రమంలో ఆత్మీయంగా భాగస్వామ్యం కావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, కాలనీవాసులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నంగునూరులో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

- చేనేత కళ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: పద్మశాలి సమాజం

**ప్రజావాణి,నంగునూరు,ఆగస్టు 07 :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పద్మశాలి సమాజం అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘం నాయకులు, పద్మశాలి సమాజం పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని బాపుకొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం చేనేత రంగం ప్రాధాన్యత, చేనేత కార్మికుల సమస్యలు, వారి సంక్షేమంపై నాయకులు చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేనేత రంగం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిదని అన్నారు. తరతరాలుగా తమ



నైపుణ్యంతో అద్భుతమైన వస్త్రాలను తయారు చేస్తూ దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతున్న చేనేత కార్మికుల సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. ఆధునిక కాలంలో చేనేత రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు ప్రభుత్వం, ప్రజలు, యువత సహకరించాల్సిన అవసరం ఉందన్నారు.
చేనేత కళను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత చేనేత రంగంపై ఆసక్తి పెంచుకుని ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఈ రంగం అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా కార్మికులకు ఉపాధి, ఆర్థిక భరోసా కల్పించవచ్చని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు అరగొండ శశికుమార్, కార్యవర్గ సభ్యులు పోతన వినోద్, దాసరి రవికుమార్, రచ్చ సిద్దు, సాదుల పవన్‌కుమార్, వేముల రాజమౌళితో పాటు సంఘం పెద్దలు దాసరి రామలింగం, దాసరి ఆంజనేయులు, దాసరి నరసింహులు, కారపురి శ్రీనివాస్, సాదుల నరేందర్, విష్ణు, బొజ్జ మహేష్, బింగి రవీందర్, దాసరి శేఖర్, సంగు రమేష్, గాజర్ల సిద్దు, యంజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్‌లో మృతి చెందిన దొబ్బల దాస్ కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా కోరిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




**ప్రజావాణి వేములవాడ టౌన్ 7 ఆగష్టు 2026:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన దొబ్బల దాస్ అలియాస్ దేవదాస్ గల్ఫ్ దేశమైన రియాద్‌లో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరారు.ఈ మేరకు తెలంగాణ శాసనసభ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్‌కు లేఖ రాశారు. దొబ్బల దాస్ ఉపాధి కోసం రియాద్‌కు వెళ్లి 17-06-2026న గుండెపోటుతో మృతి చెందినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలను లేఖలో పేర్కొన్నారు. కుటుంబ పోషణ బాధ్యతను ఒక్కరే నిర్వహిస్తున్న దొబ్బల దాస్ మృతితో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని తెలిపారు.2024 సెప్టెంబర్ 16న జారీ చేసిన జి.ఓ. ఎంఎస్. నెం.205 ప్రకారం జీవనోపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం (ఎక్స్‌గ్రేషియా) అందించే నిబంధన ఉందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ నిబంధనల ప్రకారం దివంగత దొబ్బల దాస్ కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆయన కోరారు. ఈ ఆర్థిక సహాయం కుటుంబానికి ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో ఎంతో ఉపశమనం కలిగిస్తుందని, వారి ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు దోహదపడుతుందని లేఖలో పేర్కొన్నారు.

# సర్కారు బడి.. ఐఐటీల గుడి!

- బాసర ట్రిబుల్ ఐటీలో 'కల్వల' విద్యార్థుల ప్రభంజనం.
- ముగ్గురు విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ సీట్లు.
- తెలుగు మీడియం విద్యార్థుల ప్రతిభా పాటవాలు.
- ఘనంగా సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్, గ్రామ పెద్దలు.

**కేసముద్రం, ఆగస్టు 7, ప్రజావాణి.**
గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లో సరైన వసతులు ఉండవనే అపవాదును పటాపంచలు చేస్తూ, ఆ బడి అక్షరాల బాటలో నడిచి కార్పొరేట్ విద్యాసంస్థలకు సవాల్ విసిరారు ఆ విద్యార్థులు. కేసముద్రం మండలంలోని కల్వల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిష్టాత్మక బాసర ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించి పాఠశాల కీర్తిని దశదిశలా చాటారు. ఒకే ప్రభుత్వ పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు ఈ ఘనత సాధించడం యావత్ గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.
ప్రతిభకు పట్టం.. బాసర వైపు అడుగులు.
కల్వల ప్రభుత్వ పాఠశాలలో చదివిన మండ సహస్ర, బానోత్ నవ్య, బాదావత్ అనూషలు తమ అసాధారణ ప్రతిభతో ట్రిబుల్ ఐటీ బాసరలో సీట్లు కైవసం చేసుకున్నారు. వీరితో పాటు తెలుగు మీడియంలో విద్యనభ్యసించి అత్యధిక మార్కులతో టాప్‌గా నిలిచిన భానోత్ సింధు, బోడ శిరీషలు కూడా తమ ప్రతిభతో





అందరి ప్రశంసలు అందుకున్నారు.విజేతలకు ఘన సన్మానంఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అధ్యక్షతన విద్యార్థులకు ఘన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు జిలకర ఏకాంతం విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ.. తన సొంత నిధుల నుండి ప్రతి విద్యార్థికి రూ.1,000 నగదు బహుమతితో పాటు శాలువాలు, మెమొంటోలు అందించి ఘనంగా సత్కరించారు.
నేటి విజయం.. రేపటి భవిష్యత్తుకు నాంది: గంటా సంజీవరెడ్డి.
ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి మాట్లాడుతూ...నేడు ఈ గ్రామీణవిద్యార్థులు సాధించిన విజయం, రేపటి వారి గొప్ప భవిష్యత్తుకు బలమైన నాంది. విద్యార్థుల నిరంతర కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల నిరంతర మార్గదర్శకత్వానికి ఈ విజయమే నిదర్శనం. ప్రభుత్వ పాఠశాలల్లోని నాణ్యమైన విద్యకు ఈ ఫలితాలే అద్దం పడుతున్నాయి అని కొనియాడారు. ఈ విజయాలు భావితర విద్యార్థులకు ఎంతో స్ఫూర్తినిస్తాయని ఆయనపేర్కొన్నారు.ఈ అభినందన సభలో గ్రామ సర్పంచ్ వేల్పుల సుజాత రామచందర్, ఉపసర్పంచ్ పెద్దగాని రవి, వార్డు సభ్యుడు గంటా బాలకృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు చింతనూరి వీరయ్య, పెరుమాండ్ల ఎల్లగౌడ్ లతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉపాధ్యాయులు ఆర్.ఏకాంబరం, బి.సత్యనారాయణ, తండ సదానందం, వేముల నాగేందర్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజేతలను ఆశీర్వదించారు.

# సిద్దిపేట జిల్లా టీఐసీసీఐ సమన్వయకర్తగా భూక్యా బిక్షపతి




Appointment Letter

Dear Mr. Bukya Bikshapathi,

In continuation with the discussions, we had several times and your keen interest and passion to contribute time for empowering the tribal entrepreneurs and growth of and TICCI (Tribal Indian Chamber of Commerce and Industry) we are very glad to inform you that you have all the qualities and abilities to serve for the good cause of Tribal entrepreneurship.

Hence, you are appointed as District Co- Ordinator Siddipet -Telangana Chapter with immediate effect and looking forward for your association with us and wishing you all the best.

This offer is the following terms and conditions:

- Your position in the organization is the non-Employment basis where you will not get and salary or monetary benefits from the organization for your service. Your service in the organization will be governed by the rules and regulations in force from time to time.
- You can devote as much time as you wish for the Tribal welfare and organization growth.
- In case you want to add some tribal welfare activities on behalf of TICCI, you have to take written approval from organization. Without such approval you will not be able to perform the activities behalf of organization.
- You will not use name of organization (TICCI) in any manner (For Example: advertisement(media) and etc.) unless you get written approval from management to do so.

Cont...

**ప్రజావాణి,నంగునూరు ఆగస్టు 07:** గిరిజన పారిశ్రామిక, వ్యాపారవేత్తలను ప్రోత్సహించే ట్రైబల్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(టీఐసీసీఐ) తెలంగాణ విభాగం సిద్దిపేట జిల్లా సమన్వయకర్తగా నంగునూరు మండలం జేపీ తండాకు చెందిన భూక్యా బిక్షపతి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంస్థ తెలంగాణ విభాగం అధ్యక్షుడు డా. శ్రీనివాస నాయక్ ధరావత్ శుక్రవారం నియామక పత్రం జారీ చేశారు. జిల్లాలోని గిరిజన యువతలో వ్యాపార, పారిశ్రామిక రంగాలపై ఆసక్తిని పెంపొందించడం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవసరమైన మార్గదర్శకత్వం అందించడం, ప్రభుత్వ పథకాలు, రుణ సదుపాయాలు, మార్కెట్ అవకాశాలపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను ఆయన చేపట్టనున్నారు. గిరిజన వ్యాపారవేత్తలకు అవసరమైన సహకారం అందిస్తూ వారి వ్యాపార అభివృద్ధికి తోడ్పడనున్నారు.ఈ సందర్భంగా టీఐసీసీఐ తెలంగాణ విభాగం అధ్యక్షులు డా.శ్రీనివాస్ నాయక్ ధరావత్ మాట్లాడుతూ..సిద్దిపేట జిల్లాలో గిరిజన యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు టీఐసీసీఐ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.గిరిజన యువతలో వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు, వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకునేలా మార్గనిర్దేశం చేస్తామని పేర్కొన్నారు. బుక్యా బిక్షపతి నాయకత్వంలో సిద్దిపేట జిల్లాలో టీఐసీసీఐకార్యకలాపాలు మరింత విస్తరించి, గిరిజన పారిశ్రామికవేత్తలకు అండగా నిలుస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలోని గిరిజన యువత వ్యాపార రంగంలో ముందుకు వచ్చి ఆర్థికంగా స్వావలంబన సాధించేలా కృషి చేస్తామని తెలిపారు.

# తల్లిపాలు శిశువుకు అమృతధార

- సనాదుల బాలపోచయ్య, సర్పంచి నంగునూరు,
- నంగునూరులో తల్లిపాలపై అవగాహన

**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 7:** తల్లిపాలు శిశువుకు అమృత ధార వంటివని నంగునూరు సర్పంచి సనాదుల బాల పోచయ్య అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని నంగునూరు మండలం నంగునూరులో ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు రమాదేవి ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ సర్పంచి సనాదుల బాల పోచయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తల్లులు, అంగన వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిశువుకు పుట్టిన మొదటి గంటలోపే తల్లిపాలు పట్టించాలని, శిశు వు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలనే ఇవ్వాలని సిబ్బంది సూచించారు. ఆరు నెలలు నిండిన తర్వాత పిల్లలకు తగిన అనుబంధ ఆహారాన్ని ప్రారంభించి, రెండు




సంవత్సరాల వరకు తల్లిపాలను కొనసాగించాలని తల్లులకు వివరించారు.తల్లులు వ్యక్తిగత పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. శిశువుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి నెలా పిల్లల బరువు, ఎత్తును నమోదు చేయించి వారి ఎదుగుదలను పరిశీలించాలని తెలిపారు. పిల్లల్లో పోషకాహార లోపాలను ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా ఆరు నెలలు పూర్తి చేసుకున్న చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు శిశువులకు అందించాల్సిన అనుబంధ ఆహారం, పోషకాహారం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సనాదుల బాల పోచయ్య, వార్డు సభ్యులు స్వప్న, అఖిల, గ్రామ పంచాయతీ కార్యదర్శి నితీష్ కుమార్, అంగన్ వాడీ టీచర్లు తోట పద్మ, గాజర్ల ఇందిర, విమల, ఎస్.లక్ష్మి, ఎం.లక్ష్మి, రాజ మల్లవ్వ, సీఆర్పీ శిరీష, పలువురు తల్లులు పాల్గొన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై గ్రామీణ ప్రాంతాల్లో మరింత విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా.. రైతు దుర్మరణం

- పొలం దున్నుతుండగా ప్రమాదం.. ట్రాక్టర్ కిందపడి మృతి
- జేసీబీతో ట్రాక్టర్ తొలగించి మృతదేహం వెలికితీత..
- భార్య, ఇద్దరు పిల్లలకు తీరని విషాదం





**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 7:** వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన ఓ రైతు ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడటంతో దాని కింద చిక్కుకుని మృతి చెందిన విషాద ఘటన సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. మండలంలోని రాజగోపాల్‌పేట గ్రామపంచాయతీ పరిధిలోని శివాజీనగర్‌కు చెందిన సందబోయిన సంతోష్(32) తన పొలంలో శుక్రవారం స్వంత ట్రాక్టర్‌తో వ్యవసాయ పనులు చేస్తున్నాడు. పొలం దున్నుతున్న సమయంలో ట్రాక్టర్ ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో సంతోష్ ట్రాక్టర్ కింద చిక్కుకుని అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.జేసీబీతో ట్రాక్టర్ తొలగింపు ప్రమాదం గురించి తెలుసుకున్న స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ట్రాక్టర్ కింద సంతోష్ చిక్కుకుపోవడంతో అతడిని బయటకు తీసేందుకు ప్రయత్నించారు. అనంతరం జేసీబీ సహాయంతో బోల్తాపడిన ట్రాక్టర్‌ను పైకి లేపి, దాని కింద చిక్కుకున్న మృతదేహాన్ని వెలికితీశారు.ఈ ఘటనతో శివాజీనగర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. సంతోష్ మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు.భార్య, ఇద్దరు పిల్లలకు తీరని లోటు మృతుడు సంతోష్‌కు భార్యస రిత, ఇద్దరు పిల్లలు నిత్యశ్రీ, అన్విక ఉన్నారు. కుటుంబాన్ని పోషిస్తూ వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న సంతోష్ ఆకస్మిక మృతితో కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. పొలం పనులకు వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.తండ్రిని కోల్పోయిన ఇద్దరు పిల్లలు, భర్తను కోల్పోయిన భార్య రోదనలు స్థానికులను కలచివేశాయి. సంతోష్ మృతితో కుటుంబానికి ఆర్థికంగా, మానసికంగా తీరని లోటు ఏర్పడింది.రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి వ్యవసాయ పనుల్లో భాగంగా జరిగిన ఈ ప్రమాదం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. మృతుడి కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించి ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు పిల్లల భవిష్యత్తుకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.పంట కోసం పొలంలోకి వెళ్లిన రైతు.. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో ఓ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. సంతోష్ మృతి గ్రామంలో విషాదాన్ని మిగిల్చింది.సంతోష్ భార్య సరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని రాజగోపాల పేట పోలీసులు పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కుంభం పౌండేషన్ చైర్మన్ కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు.

- మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభోత్సవం.
- పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

**ఆగస్టు 07 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు** కుంభం ఫౌండేషన్ చైర్‌పర్సన్ కుంభం కీర్తి రెడ్డి జన్మదినాన్ని పురస్క రించుకుని స్థానిక దివ్య ఫంక్షన్ హాల్‌లో శు క్రవారం రోజు ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్‌ను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సందర్శించారు. ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో నీలాద్రి హాస్పిటల్ , అభినవ్ కంటి దవాఖాన వైద్య బృందాలు ప్రజలకు ఉచిత వైద్య సేవలు , ఆరోగ్య పరీక్షలు అందించడంతో పాటు రక్తదాన శిబిరాన్ని కూడా నిర్వహించాయి. ఈ సందర్భంగా పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటు కున్నారు. వైద్య శిబిరంలో అందిస్తున్న సేవలను ఎమ్మెల్యే పరిశీలించి వైద్యులను , నిర్వా హకులను ఆయన అభినందించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం గొప్ప సేవ అని పేర్కొంటూ , ప్రతి






ఒక్కరూ తమ ఆరోగ్యం పై శ్రద్ధ చూపుతూ ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసు కోవాలని సూచించారు.
అనంతరం రక్తదాన శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే రక్తదాతల ను అభినందించి , రక్తదానం మహాదానం..ఒకరి రక్త దానం మరొకరి ప్రాణాలను కాపాడు తుందని పేర్కొన్నారు. యువత అధిక సంఖ్యలో స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొని సమాజ సేవలో భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి , మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తీ , మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరేఖ బాబురావు , కౌన్సిలర్లు , కో-ఆప్షన్ సభ్యులు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు , ప్రజా ప్రతి నిధులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు , నీలాద్రి హాస్పిటల్, అభినవ్ కంటి దవాఖాన వైద్య బృందాలు, రక్త దాతలు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం కార్యక్రమం ఈరోజు కుటూరులో నిర్వహించచడం జరిగింది

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఆగస్టు. 7.** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం కూటూరు గ్రామపంచాయతీ కూటురు గ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమం ఈ రోజు కూటూరు గ్రామంలో నిర్వహించడం జరిగినది.కార్యక్రమంలో వశ్రీ అఆఅశీ ప్రభావం వలన పంటల మార్పు నీటి ఎద్దడిని తట్టుకునే ఆరుతడి పంటల సాగు అగ్రికల్ అసిస్టెంట్ వినోద్ రైతులతో చర్చించడం జరిగినది,అదే విధంగా పంట బీమా కొరకు ప్రీమియం మరియు పంట నష్టం జరిగితే వచ్చే లబ్ధి గురించి వివరించడం జరిగినది,నీటిని సరిగా వినియోగించుట కొరకు బిందు సేద్యం, sprinkler ల వినియోధం పథకాల గురించి చెప్పడం జరిగినది,మరియు ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు తక్కువ ఖర్చుతో సేంద్రీయ ఎరువులు,విత్తన శుద్ధి, తక్కువ ప్రదేశంలో వివిధ రకాల కూరగాయల పెంపకం గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొనడం జరిగింది





Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం ఘనంగా నిర్వహణ



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి ఆగస్టు 07 (ప్రజావాణి):** పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ, జగిత్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ రేణిగుంట్ల సాగర్ మాదిగ ఆదేశాల మేరకు ఎండపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి వెల్గటూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మోకెనపల్లి సతీష్ మాదిగ మాట్లాడుతూ... మంద కృష్ణ మాదిగ చేసిన సుదీర్ఘ ఉద్యమ పోరాట ఫలితంగానే గుండె జబ్బులతో బాధపడుతున్న పిల్లలకు ఉచితంగా వైద్యం అందించేలా జీవో వచ్చిందని తెలిపారు. దీని ఫలితంగానే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దళిత, నిరుపేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ వర్గాల ప్రజలందరికీ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం అందుతోందని, ఈ ఘనత మంద కృష్ణ మాదిగకే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంతెన లక్ష్మణ్, గజ్జెల రాజేష్, మండల ఉపాధ్యక్షులు మామిడిపల్లి సంతోష్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎనగందుల రమేష్, అశోక్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులకు తగు న్యాయ సేవలందిస్తాం...

- మానసిక వైకల్యం ఉన్న వృద్ధులకు ఉచిత చికిత్సలు చేయిస్తాం.
- జిల్లా న్యాయసంస్థ కార్యదర్శి వి. మాధవి లత.



**ఆగస్టు 07 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు:** న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తులు ఎ. జయరాజు ఆదేశాల మేరకు మేరకు ఆ సంస్థ కార్యదర్శి వి.మాధవి లత రాయగిరిలోని సహృదయ వయోవృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆశ్రమం లోని వయోవృద్ధులతో మాట్లాడి వారికి కావలసిన న్యాయ సేవల పై విచారించి తగు న్యాయ సేవలు అందిస్తామని తెలిపారు. ఆశ్రమంలో ఉంటున్న మానసిక వైకల్యము ఉన్న వారికి తగినవిదంగా చికిత్స అందచేయాలని , వారి పేర్లను మిస్సింగ్ పోర్టల్ లో కూడా ఉంచేలా చర్యలు తీసుకోవాలని, ఆశ్రమంలో ఉన్న వయో వృద్దులకు ప్రభుత్వ పథకాలు అందేలా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రఫి వృద్దులు పాల్గొన్నారు.

# మాలి సంఘ నూతన కమిటీ ఎన్నిక



**ప్రజావాణి ప్రతినిధి, నక్క సునీల్ కుమార్, ఆగస్టు 07:** కౌటాల: మండల మాలి సంఘ నూతన కమిటీని రాష్ట్ర, జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఆదే శ్రీనివాస్, యువజన అధ్యక్షుడిగా మోర్లె పాండురంగ్, మహిళా అధ్యక్షురాలిగా మోర్లె పద్మ ఎన్నికయ్యారు. అలాగే మండల స్థాయి ఇతర పదవులకు నాయకులను ఎంపిక చేసి పూర్తి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, మాలి సంఘాన్ని మండలంలోని ప్రతి గ్రామంలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. మాలి సామాజిక వర్గ హక్కుల సాధనతో పాటు ఎస్టీ హోదా కోసం రాష్ట్ర, జిల్లా నాయకత్వం సూచనల మేరకు ఐక్యంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. సంఘ సభ్యులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సామాజిక, విద్యా, ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర, జిల్లా నాయకత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, సంఘ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తామని నూతన కమిటీ సభ్యులు స్పష్టం చేశారు. సమావేశంలో సంఘ నాయకులు, యువజన ప్రతినిధులు, మహిళా సభ్యులు, మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాలి సంఘ సభ్యులు పాల్గొని నూతన కమిటీని అభినందించారు.

# ఆషాఢ బోనాల వేడుకల్లో పాల్గొన్న టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి



**మంచిర్యాల,జూలై7, ప్రజావాణి:** ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో, టీఎన్జీవో మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్ నాయకత్వంలో నిర్వహించిన ఆషాఢ మాస బోనాల వేడుకలు తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల ప్రకారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ముఖ్య అతిథిగా, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గడియారం శ్రీహరి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఆషాఢ మాసంలో ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తారని పేర్కొన్నారు. అమ్మవారి దివ్య ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా, అభివృద్ధి పథంలో పయనించాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ముఖ్య అతిథి గడియారం శ్రీహరిని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా సంయుక్త కార్యదర్శి రోశయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ మోసిన్, ప్రతినిధులు చంద్రశేఖర్ రెడ్డి, అంజయ్య, ముత్తన్న, జ్యోతి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిధిలోని కేజీబీవీ పాఠశాలలో బాలికలకు భద్రత లేకుండా పోయింది......

- పాఠశాలలోకి అర్ధరాత్రి ప్రవేశించిన యువకుడు......
- రెండు గంటలపాటు పాఠశాలలో గడిపిన గమనించని సిబ్బంది......




**ప్రజావాణి మోతే ఆగస్టు 07:** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన ఘటన తీవ్ర కలకలం రేపింది రావిపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గంజాయి సేవించి ప్రహరీ గోడ దూకి వసతి గృహంలోకి ప్రవేశించి ఓ మైనర్ బాలికపై లైంగిక దాడి యత్నానికి పాల్పడ్డాడని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఈ వసతి గృహంలో సుమారు 200 మంది బాలికలు ఉంటున్నారు వీరి తల్లిదండ్రులు మా పిల్లలకు రక్షణ లేకుండా పోయిందని వాపోతున్నారు సరైన ప్రహరీ గోడ లేదు ఇందులో ఉండే ఉపాధ్యాయులు గాని సిబ్బంది గాని పిల్లలను ఏ మాత్రం పట్టించుకోవడంలేదని వారి పని తీరు బెల్లు మరియు బిల్లుగా ఉందని మౌలిక వసతుల కల్పన ఏమాత్రం లేదని చెబుతున్నారు దీనిపై పై అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి మా పిల్లల భవిష్యత్తుకు,రక్షణకు భరోసా ఇవ్వాలని ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని అభ్యర్థిస్తున్నారు.

# తల్లి పాలతో శిశువుకు సంపూర్ణ ఆరోగ్య రక్షణ

- సిద్ధన్నపేటలో తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ.. సదస్సు



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 7:** శిశువుల సంపూర్ణ ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతో కీలకమని సిద్ధన్నపేట సర్పంచి సంగు పురేందర్ అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామంలో శుక్రవారం తల్లి పాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి, తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. గర్భిణులు, బాలింతలు, గ్రామ మహిళలకు తల్లిపాల ప్రాముఖ్యత, శిశువుకు అందించాల్సిన పోషకాహారం, పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ అంశాలపై వివరించారు. బిడ్డ ఆరోగ్యవంతంగా ఎదగడానికి తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని, కుటుంబ సభ్యులు కూడా బాలింతలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. సమాజం భాగస్వామ్యంతోనే చైతన్యం

శిశువుల ఆరోగ్య పరిరక్షణలో తల్లిపాల ప్రాధాన్యతపై ప్రతి కుటుంబంలో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగించి, శాస్త్రీయమైన ఆరోగ్య సమాచారాన్ని ప్రజలకు చేర వేయడంలో ఆరోగ్య, అంగన్వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషించాలని తెలిపారు. పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు అందించడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు.

తల్లిపాలు శిశువుకు మొదటి టీకా

నవజాత శిశువుకు తల్లిపాలే అత్యుత్తమ ఆహారమని బహుళ ప్రయోజన ఆరోగ్య సహాయకులు(ఎంపీహెచ్ఏ) సరస్వతి చెప్పారు. శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాలు తల్లి పాలలో సమృద్ధిగా ఉంటాయని వివరించారు. ముఖ్యంగా బిడ్డ పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలు (కొలస్ట్రం) శిశువుకు ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. వాటిని తప్పనిసరిగా అందించాలని చెప్పారు. తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా వంటివని తెలిపారు. తల్లిపాలు శిశువుకు వ్యాధి నిరోధక శక్తిని పెంచడంతో పాటు, వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ కల్పిస్తాయని పంచాయతీ కార్యదర్శి అనితా రెడ్డి తెలిపారు. తల్లిపాలు అందించడం వల్ల తల్లీ బిడ్డల మధ్య అనుబంధం మరింత బలపడుతుందని అన్నారు. తల్లికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు.

ర్యాలీతో అవగాహన

తల్లి పాల ప్రాధాన్యతపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో ప్రజాప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. "తల్లిపాలే బిడ్డకు తొలి ఆహారం", "తల్లిపాలతో ఆరోగ్యవంతమైన బాల్యం" వంటి సందేశాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సంగు పురేందర్, ఉప సర్పంచి చిలుకల తిరుపతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అనితా రెడ్డి, వార్డు సభ్యులు రాజు, డాకూరి రాజిరెడ్డి, ఏఎన్ఎం సరస్వతి, అంగన్వాడీ కార్యకర్తలు కత్తుల భవాని, కాచగోని లావణ్య పాల్గొన్నారు. గ్రామస్థులు ఉడుతల దుర్గయ్య, తదితరులు కార్యక్రమంలో పాల్గొని తల్లి పాల ప్రాముఖ్యతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

ఆరోగ్యవంతమైన తరానికి బలమైన పునాది

బిడ్డ జీవితంలో తొలి దశ అత్యంత కీలకమైనదని, ఈ దశలో సరైన పోషకాహారం, తల్లిపాలు, ఆరోగ్య సంరక్షణ అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన తరాన్ని నిర్మించవచ్చని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. తల్లి పాలపై అవగాహనను కేవలం ఒకరోజు కార్యక్రమానికే పరిమితం చేయకుండా ప్రతి గ్రామంలో నిరంతరం కొనసాగించాలని కోరారు.

# అధికారుల సమన్వయంతో మండలాభివృద్ధిని వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- మంథని మండల సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్







**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు-7ఆగస్టు-7, ప్రజావాణి:** మండలంలో అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు పూర్తి స్థాయిలో చేరేలా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంథని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వ్యవసాయం, వైద్యం, విద్య, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, ఐసీడీఎస్, విద్యుత్, ఉద్యానవనం, రవాణా, నీటిపారుదల, ఆర్ అండ్ బీ తదితర శాఖల అమలు చేస్తున్న కార్యక్రమాల పురోగతిని శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ వీబీజీ-- రామ్‌జీ పథకం కింద చేపడుతున్న జలసిరి కార్యక్రమం, ఇంకుడు గుంతలు, పంటకుంటలు, ఇతర సహజ వనరుల అభివృద్ధి పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి గ్రామాలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

వ్యవసాయ రంగంలోలి ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, రైతులకు క్షేత్రస్థాయిలో సాంకేతిక సలహాలు అందించాలని తెలిపారు. యూరియా పంపిణీ పారదర్శకంగా జరిగేలా పర్యవేక్షించడంతో పాటు సేంద్రియ సాగు విధానాలపై రైతులను మరింతగా ప్రోత్సహించాలని సూచించారు.

మిషన్ భగీరథలి పరిధిలో నీటి సరఫరా వ్యవస్థలో ఉన్న సమస్యలను గ్రామాల వారీగా గుర్తించి, శాశ్వత పరిష్కారాల కోసం సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా ఎక్కడా నిలిచిపోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వ వైద్య సేవలపైలి ప్రత్యేక దృష్టి సారించాలని, ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రతి వైద్యాధికారికి ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు.

విద్యుత్ శాఖలి అధికారులు గ్రామాల్లో విద్యుత్ అంతరాయాలు తగ్గించేలా నిర్వహణ పనులు చేపట్టాలని, దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్లను ఆలస్యం చేయకుండా మరమ్మతు చేయడం లేదా అవసరమైతే కొత్తవి ఏర్పాటు చేయాలని సూచించారు.

సమావేశంలో ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలను శాఖల అధికారులు కేవలం నమోదు చేయడానికే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో అధికారులు తరచూ పర్యటించడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలపై మరింత విశ్వాసం కల్పించవచ్చని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి పూర్ణచందర్ ఈ ఈ గ్రిడ్, ఏఎంసి చైర్మన్ – కుడుదుల వెంకన్న, పీఏసీఎస్ పర్సన్ ఇంచార్జి కోత శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సలహా మండలి సభ్యుడు – శశిభూషణ్ కాశే, ఆర్టిఏ సభ్యుడు – మంథని సురేష్ , ఎంపీడీవో శ్రీజ రెడ్డి, తహసీల్దార్ ఆరిఫుద్దీన్, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితెలా ప్రణయ్ బాబు గారి చొరవతో కమలాపూర్ మండలంలో నిర్మించిన 42 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు పంపిణీ కి సిద్ధం

- తౌటం ఝాన్సీ రవీందర్ కమలాపూర్ ఏఎంసీ చైర్మన్





**ప్రజావాణి 7 ఆగస్ట్** ఎన్నో రోజులుగా లబ్ధిదారులు ఎదురుచూస్తున్న కమలాపూర్ మండలంలో డబుల్ బెడ్ రూమ్ గృహములను పంపిణీ చేయుటకు అధికారులు సిద్ధమైనారు ఈ సందర్భంగా నేడు కమలాపూర్ గూడూరు మర్రిపల్లిగూడెం గ్రామాల్లో నిర్మించిన గృహములను హన్మకొండ ఇంచార్జ్ కలెక్టర్ ఎన్ రవి గారు డబుల్ బెడ్ రూమ్ గృహంలోని సందర్శిని ఛీ పంపిణీకి సర్వం సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడమైనది ఇట్టి గృహములను రాష్ట్ర రెవిన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రిలు ఉన్నాం ప్రభాకర్ గౌడ్ గారి చేతుల మీదుగా పంపిణీ చేయుటకు హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి ప్రణయ్ బాబు గారు కృషి చేస్తున్నారు సొంతింటి కల నెరవేరబోతున్న 42 మంది నిరుపేద లబ్ధిదారుల తరపున వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రవీందర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి కొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి పొన్నం ప్రభాకర్ గౌడ్ గారికి కృతజ్ఞతలు తెలియజేయడమైనది . ఈ కార్యక్రమంలో హనుమకొండ గారు హౌసింగ్ పీడి గారు స్థానిక ఎంపీడీవో గుండె బాబు గారు తాసిల్దార్ సురేష్ గారితో పాటు సర్పంచులు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులైన బాలసాని రమేష్ పుల్ల శోభన్ అట్లా శ్రావణ్ పాక చంద్రమౌళి భాష బోయిన రమేష్ మనిష్ నవీన్ రాజు శివానందం చెందబోయిన సాయికుమార్ రామకృష్ణ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# హర్ ఘర్ తిరంగా యాత్రను విజయవంతం చేయాలి

- బీజేపీ జిల్లా సమావేశంలో నాయకుల పిలుపు




**మెదక్, ఆగస్టు 7:** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో ఆగస్టు 10 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్న 'హర్ ఘర్ తిరంగా యాత్ర' కార్యక్రమాలను విజయవంతం చేయాలని బీజేపీ మెదక్ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న ఈ కార్యక్రమాలపై చర్చించేందుకు శుక్రవారం మెదక్ జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా ఇన్‌చార్జి బొక్క నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'హర్ ఘర్ తిరంగా యాత్ర' నిర్వహణ, ప్రజల భాగస్వామ్యం, మండల స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు తదితర అంశాలపై నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటిచెప్పేలా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని ప్రతి గ్రామం, ప్రతి మండలంలో ఘనంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించడం, ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించడం, జాతీయ జెండాల పంపిణీ, జాతీయ పతాక ఆవిష్కరణ, దేశభక్తిని ప్రతిబింబించే కార్యక్రమాలు నిర్వహించడం, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసేలా ప్రజలను చైతన్యపరచడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని నాయకులకు సూచించారు. జాతీయ జెండా పట్ల గౌరవం, దేశభక్తి భావనను ప్రతి ఒక్కరిలో పెంపొందించేలా కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రతి స్థాయిలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు. గ్రామాలు, పట్టణాలు, మండలాల్లో ప్రజలను భాగస్వాములను చేస్తూ జాతీయ జెండా ప్రాధాన్యతను వివరించాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గడ్డం కాశీనాథ్, జిల్లా ఉపాధ్యక్షులు కౌన్సిల్ శంకర్ గౌడ్, రాజేందర్, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, జిల్లా కార్యదర్శులు కల్కి నాగరాజు, అశోక్, సాదుల బిక్షపతి, జిల్లా అధికార ప్రతినిధి మల్లారెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎంఎల్ఎన్ రెడ్డి, విజయ్ కుమార్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సత్యనారాయణ, ఓబీసీ మోర్చా అధ్యక్షులు జనార్దన్, యువ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్లిక, గిరిజన మోర్చా అధ్యక్షులు రాములు నాయక్, మైనారిటీ మోర్చా అధ్యక్షులు ఖిచ్చి జ్ఞాన్ సింగ్, జిల్లా నాయకులు పబ్బ సత్యం, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏసీ రెడ్డి, మండల అధ్యక్షులు, సర్పంచులు బెండె వీణ, సంతోష్ చారి, శ్రీనివాస్, నగేష్, హరీష్, వివిధ మోర్చాల మండల, పట్టణ అధ్యక్షులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చదువుకున్న పాఠశాలకు రూ, లక్ష రూపాయలు విరాళం

**చిలుకూరు ఆగస్టు 07(ప్రజావాణి):**విద్యాబుద్ధులు నేర్పిన బడులను మరువకుండా సేవలు అందించే వారికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుంది. అందుకోసం ఎంతోమంది తమ తల్లిదండ్రులను కంటికి రెప్పలా చూసుకోవడంతో పాటు పుట్టిన గడ్డకు సేవలు అందిస్తూ తాము చదువుకున్న పాఠశాలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఇందులో భాగంగానే చిలుకూరు మండల కేంద్రానికి చెందిన ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు పొందూరి రామయ్య కూతురు పొందూరి విజయలక్ష్మి,(ఎస్ ఎస్ సోషల్ స్టడీస్ ) రిటైర్డ్ టీచర్ వాళ్ల తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా తాను చదువుకున్న పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తమవంతు సహాయంగా




సోదరుడు పొందూరి సత్తిబాబు, శుక్రవారం ప్రధానోపాధ్యాయులు రాజారావుకు లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఆ డబ్బులు డిపాజిట్ చేసి వీటి మీద వచ్చేటువంటి వడ్డీతో ఆరు నుంచి పదో తరగతి వరకు ప్రథమ,ద్వితీయ విద్యార్థులకు బహుమతులు ఇవ్వాలని సూచించారు.విద్యార్థులు అవసరాలను దృష్టిలో ఉంచుకొని మునుముందు మరింత సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోదండ రామయ్య, కైలాసం వెంకటేశ్వర్లు, కస్తూరి అప్పారావు, హామీద ,శ్యామ్సన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. పొందూరి విజయలక్ష్మి, చదువుకున్న పాఠశాలను మర్చిపోకుండా పేద వర్గాల పిల్లల ప్రయోజనాల కోసం లక్ష రూపాయలు విరాళాలు ప్రకటించడంతో వారి దాతృత్వానికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు,

# తప్పుడు జనన ధృవీకరణ పత్రం జారీ చేసిన పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

- జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆగస్టు 7, 2026:**జిల్లాలోని సిర్పూర్ (టి) మండలం సిర్పూర్ (టి) గ్రామపంచాయతీలో తప్పుడు జనన ధృవీకరణ పత్రం జారీ చేసినట్లు నిర్ధారణ కావడంతో పంచాయితీ కార్యదర్శి సస్పెండ్ చేస్తూ కంప్యూటర్ ఆపరేటర్ ను విధుల నుండి తొలగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. విచారణలో జనన మరణాల నమోదు చట్టం, 1969 నిబంధనలను ఉల్లంఘిస్తూ గ్రామపంచాయతీ కార్యదర్శి షైనీ తిరుపతి విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు నిర్ధారణ అయిందని, విచారణ నివేదిక ప్రకారం, సంబంధిత వ్యక్తి పొన్నం శ్రీనిధి కి సంబంధించిన జనన తేదీ రిజిస్టర్‌లో నమోదు లేకపోవడం, దరఖాస్తు స్వీకరించకపోవడం, అవసరమైన ఎటువంటి ఆధార పత్రాలను పరిశీలించకపోవడం జరిగినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా నేరుగా యూనిఫైడ్ బర్త్ అండ్ డెత్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి జనన ధృవీకరణ పత్రాన్ని జారీ చేసినట్లు విచారణలో తేలిందని వివరించారు. విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం, అధికార దుర్వినియోగం, ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన పంచాయతీ కార్యదర్శి షైనీ తిరుపతిని తక్షణమే సస్పెండ్ చేస్తూ, తదుపరి శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. తప్పుడు నమోదు ప్రక్రియలో బాధ్యత వహించిన కంప్యూటర్ ఆపరేటర్ నీలేష్‌ను విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘన, తప్పుడు ధృవీకరణ పత్రాల జారీ వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, గ్రామపంచాయతీలలో ప్రజలకు అందించే సేవలు పూర్తిగా పారదర్శకంగా, చట్టబద్ధంగా ఉండాలని, ప్రతి దరఖాస్తును సంబంధిత ఆధారాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించిన అనంతరమే పరిష్కరించాలని తెలిపారు.

# కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

- అనంతపురం అభివృద్ధి కోసం కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ అంబికా వినతులు
- జాతీయ రహదారి విస్తరణ, సర్వీస్ రోడ్లు, లింక్ రోడ్లు, అండర్‌పాస్‌లపై తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

**అనంత పురం బ్యూరో ఆగస్టు 07 ప్రజా వాణి** అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల రవాణా సౌకర్యాల మెరుగుదల, రోడ్డు భద్రత, పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వాల్మీకి కేంద్ర రహదారుల రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి 3 కీలక వినతిపత్రాలను సమర్పించారు.అనంతపురం జిల్లా భవిష్యత్ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత కలిగిన జాతీయ రహదారి ప్రాజెక్టులను వేగవంతం చేయాలని, ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎంపీ కోరారు.హైదరాబాద్--బెంగళూరు జాతీయ రహదారి ఎన్ హెచ్ 44 విస్తరణకు ప్రాధాన్యత ఇవ్వాలి :హైదరాబాద్--బెంగళూరు మధ్య ఉన్న ఎన్ హెచ్ -44 దేశంలో అత్యంత రద్దీగా ఉండే



జాతీయ రహదారులలో ఒకటని ఎంపీ పేర్కొన్నారు. ప్రస్తుతం నాలుగు లేన్లుగా ఉన్న ఈ మార్గం సామర్థ్యానికి మించి వాహన రాకపోకలు సాగుతున్నందున తరచూ ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వివరించారు.ఈ రహదారిని విస్తరించేందుకు గతంలో డీపీఆర్‌లు సిద్ధమైనప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని గుర్తుచేస్తూ, తక్షణమే పరిపాలనా, ఆర్థిక అనుమతులు మంజూరు చేసి ప్రాధాన్యత ఆధారంగా విస్తరణ పనులు ప్రారంభించాలని కోరారు.అలాగే గుత్తి - గుంతకల్లు జాతీయ రహదారి టెండర్ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించమని కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని ఎంపీ కోరారు.అనంతపురం నగరంలో ఎన్. హెచ్44 పై సర్వీస్ రోడ్లు, వాహన అండర్‌పాస్‌లలో మార్పులు అవసరం :అనంతపురం పట్టణ పరిధిలోని సాక్షి కార్యాలయం అండర్‌పాస్ నుంచి ప్రసన్నాయపల్లి అండర్‌పాస్ వరకు సుమారు 750 మీటర్ల మేర సర్వీస్ రోడ్డు లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీ తెలిపారు. ఈ కారణంగా ప్రధాన రహదారిని దాటాల్సి రావడంతో ప్రమాదాల ముప్పు పెరుగుతోందని వివరించారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో సర్వీస్ రోడ్డును పూర్తి చేయాలని కోరారు.

# మహిళలను రక్షించడం పోలీసుల బాధ్యత

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 7 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో సహచరి మహిళా అవగాహన సదస్సు ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గొల్లూరి అంజయ్య మల్కాజిగిరి పోలీస్ కమీషనరేట్ పరిధిలోని కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సౌజన్యంతో సహచరి అవగాహన సదస్సు శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ హెచ్‌బి కాలనీ ,మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య కుషాయిగూడ పిఎస్ సి ఐ భాస్కర్ రెడ్డి , ఎస్ ఐ లు మహిళా కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మహిళా రక్షణ పోలీసుల బాధ్యత పోలీస్ స్టేషన్ మీ కోసమే మీ రక్షణ మా కర్తవ్యం అనే సందేశంతో మహిళా భద్రత, కుటుంబ వ్యవస్థ బలోపేతం చట్టాలపై అవగాహన కల్పించారు.గొల్లూరి అంజయ్య మాట్లాడుతూ పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహిళల రక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని జి ఎచ్ ఎమ్ సి స్టాండింగ్ కౌన్సిల్ మాజీ సభ్యులు గొల్లూరి అంజయ్య



తెలియజేశారు. మహిళా సంఘాల నాయకులు చట్టాలపై అవగాహన పెంచుకొని, తమ పరిధిలోని వారికి కూడా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ సేవలు మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, కుటుంబ సమస్యల పరిష్కారం కోసం సహచరి కేంద్రాల ద్వారా




అందుతున్న సేవల గురించి సిఐ భాస్కర్ రెడ్డి వివరించారు. కార్యక్రమంలో కుషాయిగూడ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, సిడిఇడబ్ల్యూ ప్రతినిధులు, వివిధ మహిళా కమిటీల సభ్యులు మరియు స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధికి రూ.50 కోట్ల కేటాయింపు:

- ప్రభుత్వ విప్ విజయరమణారావు

**పెద్దపల్లి ఆగస్టు 07**సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో సుల్తానాబాద్‌లో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ పాఠశాల కార్యకలాపాలు ప్రారంభమవుతాయని తెలిపారు. నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు అత్యున్నత విద్యా ప్రమాణాలతో విద్య అందించేలా ఈ పబ్లిక్ స్కూల్‌ను తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు.నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.50 కోట్ల నిధులు కేటాయించిందని వెల్లడించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు.సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన అనేక మంది విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకున్నారని పేర్కొన్నారు. తాను కూడా ఇదే కళాశాలలో విద్యనభ్యసించడం గర్వకారణమని, పూర్వ విద్యార్థిగా







కళాశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని చెప్పారు. కళాశాలను ఉత్తమ ఫలితాలు, క్రమశిక్షణతో నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పుష్పలత, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేట మైనార్టీ గురుకుల పాఠశాల, వసతి గృహాన్ని తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి కిషన్‌లి





**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 07 (జోగిపేట్ )సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**అందోల్ మండలం జోగిపేటలోని మైనార్టీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల మరియు వసతి గృహాన్ని మండల ప్రత్యేక అధికారి కిషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత, వంటశాల పరిశుభ్రత, హాస్టల్‌లో కల్పిస్తున్న వసతి సౌకర్యాలు, తాగునీరు, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, పరిశుభ్రమైన వాతావరణంలో వసతి కల్పించాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు సక్రమంగా అమలవుతున్నాయా అనే అంశాన్ని పరిశీలించి అవసరమైన సూచనలు అందించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో), మండల పంచాయతీ అధికారి (ఎంపీవో), మండల విద్యాధికారి (ఎంఈఓ) తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**గూడూరు మండల ప్రతినిధి:- ఆగస్టు 07. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, శుక్రవారం రోజున గూడూరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో, తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నా, గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ మాట్లాడుతూ.. తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు. తల్లిపాల విశిష్టత: శిశువు పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు (ముర్రుపాలు) పట్టించడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని, అది బిడ్డకు తొలి టీకా వంటిదని వివరించారు. ఆరు నెలల సంరక్షణ: కనీసం మొదటి ఆరు నెలల వరకు చిన్నారులకు కేవలం తల్లి పాలు మాత్రమే అందించాలని బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు సిడిపిఓ నీలిమ, సూపర్ వైజర్లు, కళావతి, అంగన్ వాడీ టీచర్లు, ఏఎన్ఎం లు ఆశా వర్కర్లు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# చౌడేపల్లి పీహెచ్‌సీలో డాక్టర్ కాతి కావ్యకు ప్రశంసా పత్రం

- ఆరోగ్య శిక్షణ కార్యక్రమంలో సేవలకు గుర్తింపు

**చౌడేపల్లి, ఆగస్టు 7:** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు డాక్టర్ కాతి కావ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ఆరోగ్య శిక్షణ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్సులు, సమాజ ప్రతినిధులకు మాతా--శిశు ఆరోగ్యం, పోషకాహారం, రోగనిరోధకత, మహిళల ఆరోగ్య సంరక్షణ,




ఇన్ఫెక్షన్ల నివారణ తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.శిక్షణలో భాగంగా క్లినికల్ నైపుణ్యాలు, రోగులకు కౌన్సెలింగ్ అందించే విధానాలను ప్రదర్శిస్తూ, ముందు వరుసలో పనిచేసే ఆరోగ్య కార్యకర్తల సేవా సామర్థ్యాన్ని మరింత మెరుగుపరిచేలా మార్గనిర్దేశం చేశారు.ఆరోగ్య రంగంలో ఆమె అందిస్తున్న సేవలను గుర్తించిన నిర్వాహకులు డాక్టర్ కాతి కావ్యకు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల నాణ్యతను పెంపొందించడంతో పాటు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వైద్యాధికారులు పేర్కొన్నారు.

# చర్లపల్లి చెరువు సుందరీకరణ పనులు వేగం

- అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 7 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** చర్లపల్లి చెరువులో కొనసాగుతున్న అభివృద్ధి, సుందరీకరణ పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా చెరువు పరిసరాల్లో జరుగుతున్న పనుల నాణ్యత, పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంతో పాటు, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని అధికారులకు సూచించారు.చెరువును ప్రజలకు ఆహ్లాదకరమైన విహార కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, పచ్చదనం పెంపు, వాకింగ్ ట్రాక్, లైటింగ్, పరిశుభ్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా చెరువుల పరిరక్షణ, సుందరీకరణకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. చర్లపల్లి చెరువు అభివృద్ధి పూర్తయితే స్థానిక ప్రజలకు మెరుగైన వాతావరణం, వినోద సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ లో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**ప్రజావాణి ఆగస్టు 7** కమలాపూర్ లో చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు చేనేత కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించి చెయ్ చెయ్ కలుపుదాం చేనేతకు చేయూతనిద్దాం చేనేత వస్త్రాలను దరిస్తాం చేనేత కళారంగాన్ని




ప్రోత్సహిద్దాం అని నినాదాలు చేశారు చేనేత కార్మికులకు పని కల్పించాలని కోరారు సంఘం అధ్యక్షుడు జనార్ధన్ కోశాధికారి రాంబాబు మేనేజర్ దామోదర్ డైరెక్టర్లను చేనేత కార్మికులు పాల్గొన్నారు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎల్‌నినో ప్రభావం.. రైతులు అప్రమత్తంగా ఉండాలి



మన ప్రజావాణి చౌడేపల్లి ఆగస్టు 07 ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ఈ ఏడాది వర్షపాతం అనిశ్చితంగా ఉండే అవకాశాలు ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని పుంగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శివకుమార్ సూచించారు. నీటి లభ్యతను అంచనా వేసుకుని పంటల ఎంపిక చేసుకోవడంతో పాటు నీటి వినియోగాన్ని పొదుపుగా నిర్వహిస్తే పంట నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.అధిక నీటి అవసరమయ్యే వరి పంటకు బదులుగా రాగి, సజ్జ, కొర్రలు, ఉలవలు వంటి ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతులను విస్తృతంగా వినియోగించడం ద్వారా నీటిని ఆదా చేసుకోవచ్చన్నారు. పంటల్లో చీడపీడలు, తెగుళ్లు కనిపించిన వెంటనే సమీప రైతు సేవా కేంద్రం లేదా వ్యవసాయ అధికారులను సంప్రదించి శాస్త్రీయ సలహాలు తీసుకోవాలని కోరారు.ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి రైతు సాగు ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసుకోవడం, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించడం ద్వారా ప్రతికూల పరిస్థితులను అధిగమించవచ్చని శివకుమార్ తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆయన రైతులకు ఎల్‌నినో ప్రభావం, నీటి యాజమాన్యం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై పలు సూచనలు చేశారు.

# డీసీఎం వ్యాన్ను ఢీకొన్న బైక్

- స్పాట్ లోనే తండ్రి మృతి... కొడుకుకు గాయాలు



మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 7, ప్రజావాణి:ముత్తారం మండలం కేశనపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి చెందగా కొడుకు గాయాలతో బయటపడ్డాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మేషన్ కూలీగా పనిచేస్తున్న జాడి రాజేందర్ (56) తన కుమారుడు శంకర్తో కలిసి ద్విచక్ర వాహనంపై (ఏపీ 15 ఏడబ్ల్యూ 7923)ఇంటికి వెళ్తుండగా కేశన్పల్లి సమీపంలో రోడ్డుపై ఆగి ఉన్న టీఎస్ యూడీ 0150 నంబరు గల డీసీఎం వ్యాన్ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో రాజేందర్ తీవ్రంగా గాయపడి ఘటనాస్థలంలోనే మృతి చెందగా శంకర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.ముత్తారం ఎస్సై రవికుమార్ ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# తల్లిపాలే శిశువు ఆరోగ్యానికి తొలి రక్షణ --

- చందపల్లి అంగన్వాడిలో తల్లిపాల వారోత్సవాలు



ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 7: పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత, శిశువు జీవితంలోని తొలి 1000 రోజుల ప్రాధాన్యం గురించి గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, తొలి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలే ఇవ్వాల్సిన అవసరాన్ని వివరించారు.
అనంతరం ఆరు నెలలు పూర్తి చేసుకున్న చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమం, మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 15వ వార్డు కౌన్సిలర్ పేంజర్ల రాకేష్, 16వ వార్డు కౌన్సిలర్ శ్రీను, 17వ వార్డు కౌన్సిలర్ తోట ఫణీందర్ హాజరయ్యారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు సదాశివం, సృజన్, అంగన్వాడి టీచర్లు జాపతి స్వప్న, స్వరూప, కనకలక్ష్మి, స్వరూపతో పాటు గర్భిణులు, బాలింతలు, ఆరు సంవత్సరాల లోపు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు. చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో అవసరమని, ప్రతి తల్లి ఈ విషయాన్ని గుర్తించి శిశువులకు తల్లిపాలు అందించాలని కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు సూచించారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ- SIR కార్యక్రమం పై అవగాహన సదస్సు



చందానగర్:( ప్రజావాణి )అగస్టు 7 మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ– SIR కార్యక్రమం పై జరిగిన అవగాహన కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్లు . సీనియర్ నాయకులతో కలిసి సమీక్షా సమావేశం జరిపిన గౌరవ పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మకంగా మారిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ– లో భాగంగా ప్రతీ ఒక్కరు తమ వివరాలను ఎన్యుమరేషన్ పత్రంలో పూర్తి వివరాలు నింపి , సంతకం చేసి దీూా లకు అందచేయాలని, ఆగస్టు 10 వ తేదీ చివరి తేదీ అని, నింపిన ఎన్యూమరేషన్ పత్రం ను BLO కు తప్పనిసరిగా అందచేయాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు SIR కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని, చివరి రోజులు చాలా కీలకం అని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ప్రత్యేక దృష్టి పెట్టి ,సమిష్టి కృషి తో అత్యధిక శాతం గా నమోదు అయ్యేలా కృషి చేయాలని, ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని బాగా కష్టపడాలి అని నాయకులకు, ప్రజలకు వారధిగా నిలవాలని తెలియచేశారు. SIR లో ప్రతి దశను స్పష్టంగా తెలుసుకొని సరైన వివరాలతో మీ ఫారమ్‌ను పూర్తి చేయాలని. ఏవైనా సందేహాలుంటే మీ బూత్ లెవల్ ఆఫీసర్లను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.ఓటరు జాబితా సవరణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా, ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, వేగవంతంగా పనులను పూర్తి చేయాలని పి ఏ సి చైర్మన్ గాంధీ గారు అధికారులకు సూచించారు. ఈ సదస్సులో మాజీ కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ గారు, హమీద్ పటేల్ ,నార్నె శ్రీనివాస రావు , ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి , పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం మొండి వైఖరి

- నల్లబ్యాడ్జీతో నిరసన తెలిపిన టీఎస్ యూటీఎఫ్ భద్రాచలం మండలం నాయకులు
- డిమాండ్లు పరిష్కరించే వరకు నిరసనలు కొనసాగిస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక











భద్రాచలం/మన ప్రజావాణి (07 ఆగస్టు 26): ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని టీఎస్ యూటీఎఫ్ నాయకులు తీవ్రంగా విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏల విడుదల, పీఆర్సీ ప్రకటన, సీపీఎస్ రద్దు తదితర ప్రధాన సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేయడం సరికాదని మండిపడ్డారు.యూపీఎస్సీ పిలుపు, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు భద్రాచలం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సామూహికంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. భోజన విరామ సమయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. భద్రాచలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీ గర్ల్స్ హైస్కూల్, ఎంపీయూపీఎస్ జగదీష్ కాలనీ, ఎస్ఆర్ నగర్ ప్రాథమిక పాఠశాల, ఎంపీపీఎస్ తాతపూడి సెంటర్, ఎంపీపీఎస్ కుర్రాజులగుట్ట, ఆశ్రమ పాఠశాల గర్ల్స్ తదితర పాఠశాలల్లో ఈ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఆరు డీఏలు పెండింగ్‌లో ఉంచడం తీవ్ర అన్యాయమని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగుల వేతనాలను సవరించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, కొత్త పీఆర్సీని ప్రకటించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని విమర్శించారు. అలాగే ఉద్యోగుల భవిష్యత్తుకు సంబంధించిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్‌ను ప్రభుత్వం తక్షణమే పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉంటే పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే వరకు ఈ నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని యూటీఎఫ్ నాయకులు స్పష్టం చేశారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉపాధ్యాయులు ఐక్యంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తారని హెచ్చరించారు. డీఏలు విడుదల చేయాలి. పీఆర్సీ ప్రకటించాలి. సీపీఎస్‌ను రద్దు చేయాలి అంటూ, ఉపాధ్యాయులు నినదిస్తూ ప్రభుత్వంపై తమ నిరసనను వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ఇకనైనా ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి విజయ్‌కుమార్, భద్రాచలం మండల అధ్యక్షుడు కొమరం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి పి.ఎస్.వి. ప్రసాద్‌బాబు, ఉపాధ్యక్షులు కరుణ్‌కుమార్, పుష్పలత, కోశాధికారిణి ఆశాలత, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ సైదులు, మైనార్టీ కళాశాల కన్వీనర్ బి. బాలాజీ, టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపురం అంగన్వాడి కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



చిలుకూరు ఆగస్టు 06:(ప్రజావాణి): చిలుకూరు మండలంలోని నారాయణపురం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జయమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ తల్లి పాల వల్ల అనేక ప్రయోజనాలున్నాయని తెలిపారు. తల్లిపాలు బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని ఇస్తాయని, ఎలాంటి ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడుతాయని చెప్పారు. తల్లిపాలు బిడ్డ యొక్క శారీరక, మానసిక, సాంఘిక అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని అన్నారు. అంతేకాకుండా తల్లి, బిడ్డ మధ్య అనుబంధం పెంపొందడానికి కూడా తల్లిపాలు ఎంతో ముఖ్యమని తెలిపారు.ప్రతి తల్లి కూడా పుట్టిన దగ్గర నుండి 6 నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలనే ఇవ్వాలని సర్పంచ్ జయమ్మ సూచించారు.బయటి పాలు, ఫార్ములా ఫుడ్ వల్ల బిడ్డ ఆరోగ్యం దెబ్బతింటుందని, తల్లిపాల వల్లనే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఎదుగుతాడని అన్నారు.గ్రామ కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఉత్సవాల్లో భాగంగా అంగన్వాడీ టీచర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తల్లులకు తల్లిపాలు ఇచ్చే సరైన పద్ధతులు, పోషకాహారం గురించి అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పాల్గొన్న గర్భిణీలు, బాలింతలకు పండ్లు, పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అంగన్వాడీ టీచర్లు, సహాయకురాలను సర్పంచ్ జయమ్మ అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, వైద్య సిబ్బంది శ్రీనివాస్, ఏఎన్ఎంలు అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములపై అక్రమ కబ్జాలపై విచారణకు వినతి





ప్రజావాణి ప్రతినిధి, నక్క సునీల్ కుమార్, ఆగస్టు 07,కౌటాల: మండలంలోని కనికి గ్రామ సర్వే నం. 83/ల్లాలో ఉన్న ప్రభుత్వ భూములు అక్రమ కబ్జాలకు గురయ్యాయనే ఆరోపణల నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామ ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. ఈ మేరకు కనికి గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, సర్వే నంబర్ 83/ల్లాలోని ప్రభుత్వ భూములపై కొందరు అక్రమంగా ఆక్రమణలకు పాల్పడినట్లు గ్రామస్థుల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. దీంతో సంబంధిత రెవెన్యూ అధికారులు అధికారిక సర్వే నిర్వహించి భూముల వాస్తవ పరిస్థితిని నిర్ధారించాలని కోరారు. ఒకవేళ విచారణలో ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలు జరిగినట్లు తేలితే, వాటిని వెంటనే తొలగించి ప్రభుత్వ ఆస్తిని పరిరక్షించేందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూములను కాపాడటం అధికారుల బాధ్యత అని, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకంగా విచారణ నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని కనికి గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ఆర్మూర్‌లో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు



ఆర్మూర్ టౌన్, ఆగస్టు 7(మన సమగ్ర ప్రజావాణి):-ఆర్మూర్ పట్టణంలోని గోల్ బంగ్లా శివాజీ చౌక్ వద్దగల పట్టు చేనేత సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టు చేనేత సహకార సంఘం అధ్యక్షులు బొచ్కర్ గంగా మోహన్ చక్రు, ఉపాధ్యక్షులు షికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఖాందేష్ శ్రీనివాస్ ఎస్ ఎస్ కె ప్రాంతీయ సమాజ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి, వైద్య సంజయ్ ప్రాంతీయ సమాజ్ కార్యదర్శి మరియు ఆర్మూర్ సమాజ్ కోశాధికారి ముఖ్య అతిథులుగా విచ్చేయగా చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని పదిమంది చేనేత కార్మికుల్ని, పట్టు చేనేత సహకార సంఘం మాజీ డైరెక్టర్లను, నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు బొచ్కర్ పాన్ శ్రీనివాస్, ఖాందేష్ ప్రశాంత్, ధోండి ఈశ్వర్, బారడ్ రమేష్ లను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టు చేనేత సహకార సంఘం అధ్యక్షులు గంగా మోహన్ చక్రు మరియు ఖాందేష్ శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టు చేనేత సహకార సంఘ భవనం శిథిలావస్థలో ఉన్నందున ప్రభుత్వ సహకారంతో నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. అర్హులైన చేనేత కార్మికులందరికీ ఐడెంటిటీ కార్డులు ఇప్పించి ప్రభుత్వ చేనేత పెన్షన్ వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టు చేనేత సహకార సంఘం కార్యదర్శి బొచ్కర్ వందన లక్ష్మీనారాయణ, కోశాధికారి బదం రాజ్ కుమార్, డైరెక్టర్లు పడాల్ నరేందర్, పడాల్ గణేష్, బచ్చేవాల్ రెడ్డి శ్రీనివాస్, పోహార్ శైలేష్ , ఖాందేష్ సత్యనారాయణ, మాజీ చైర్మన్ పోహార్ మన్మోహన్ మాజీ డైరెక్టర్లు కర్తన్ గణేష్యామ్, పోహార్ రాజ్ కరణ్, దమాంకర్ దశరథ్, మాజీ కౌన్సిలర్ జనార్దన్ రాజు, సాత్పుతే శ్రీనివాస్, పోహార్ విఠోబా శేఖర్, సంతని విజయ్, కర్తన్ నవీన్ చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గంగ పుత్ర సంఘం అద్వర్యం లో శ్రీ శ్రీ గంగలక్ష్మి భవాని కల్యాణం

- పాల్గొన్న ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 7 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి ) రామంతాపూర్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ గంగాలక్ష్మి భవానీ అమ్మవారి శాంతి కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి ఆశీర్వాదాలు పొందారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని అన్నారు. ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దిటి మల్లయ్య పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, గిరి బాబు , బోసాని పవన్ కుమార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకు దక్కిన గౌరవం

- కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా 'చిలువేరు సమ్మి గౌడ్'
- కష్టాల్లో తోడుండే ఆపద్బాంధవుడికి దక్కిన సముచిత స్థానం.
- సమ్మి గౌడ్ ఫౌండేషన్ ద్వారా ఎనలేని సామాజిక సేవలు.
- హర్షం వ్యక్తం చేస్తున్న కేసముద్రం మండల ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు.



**కేసముద్రం, ఆగస్టు 7,ప్రజావాణి.**సమాజంలో నిరుపేదలు, అణగారిన వర్గాల కష్టసుఖాల్లో నిరంతరం తోడుంటూ, తనదైన శైలిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రముఖ సామాజిక కార్యకర్త, సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మి గౌడ్ గారికి అరుదైన గౌరవం దక్కింది. ఆయనను కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమిస్తూ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకం పట్ల కేసముద్రం మండల ప్రజలతో పాటు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నాయి. అర్హులైన వ్యక్తికి.. సరైన సమయంలో దక్కిన గౌరవం అంటూ స్థానికులు పండగ చేసుకుంటున్నారు.

నిరంతర ప్రజాసేవకుడు.. మంచితనానికి మారుపేరు.

సమ్మి గౌడ్ అంటే కేసముద్రం మండలంలో తెలియని వారు లేరనడం అతిశయోక్తి కాదు. రాజకీయాలకు అతీతంగా, ఎవరికి ఏ కష్టం వచ్చినా తనే ముందుండి సాయం చేయడం ఆయన నైజం. ఎవరైనా ఆపదలో ఉన్నారని తెలిస్తే చాలు.. అర్ధరాత్రి అయినా సరే స్పందించి, వారికి అండగా నిలబడే గొప్ప గుణం ఆయన సొంతం. నిగర్వి, నిరాడంబరంగా ఉంటూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించే ఆయన మంచితనమే ఈరోజు ఆయనను ప్రజా హృదయాల్లో నిలిపింది.

సమ్మి గౌడ్ ఫౌండేషన్: పేదల గుండె చప్పుడు.

లాభాపేక్ష లేని సేవే పరమావధిగా సమ్మి గౌడ్ స్థాపించిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ ద్వారా కేసముద్రం మండల వ్యాప్తంగా ఎన్నో ఎనలేని సేవా కార్యక్రమాలు జరిగాయి.

విద్య, వైద్య సహాయం:

నిరుపేద విద్యార్థుల చదువుల కోసం ఆర్థిక సాయం అందించడం, ఆపదలో ఉన్న రోగులకు వైద్య ఖర్చులు భరించడం వంటి పనులతో ఎన్నో కుటుంబాల్లో ఆయన వెలుగులు నింపారు.

ఆపత్కాలంలో అండగా:

ఇంట్లో కుటుంబంలో ఎవరైనా చనిపోయిన కుటుంబానికి కొన్ని క్వింటాల బియ్యం ఆర్థిక సాయం అందించి వారికి ఎల్లప్పుడూ ఇంట్లో ఒక కొడుకుగా అన్నగా వారికి పెద్ద దిక్కే ఉండేవాడు.కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో మరియు వరదలు వచ్చిన సమయంలో ఫౌండేషన్ తరఫున నిత్యావసర వస్తువులు, ఉచిత ఆహార పంపిణీ చేసి వేలాది మందికి ఆకలి తీర్చారు.

యువతకు ఉపాధి, క్రీడలకు ప్రోత్సాహం:

గ్రామీణ ప్రాంతాల్లోని యువతను, క్రీడాకారులను ఆర్థికంగా ప్రోత్సహిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేశారు.

సేవకు లభించిన గుర్తింపు.. ప్రజల మెచ్చుకోలు.

పదవులు చూసి సేవ చేయడం కాదు.. చేసే సేవను చూసే పదవులు వెతుక్కుంటూ వస్తాయి అనే మాటకు సమ్మి గౌడ్ నియామకమే నిదర్శనం. నిరంతరం ప్రజల్లో ఉంటూ, వారి కష్టాలను తన కష్టాలుగా భావించినందుకే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆయనకు ఈ కీలక బాధ్యతలను అప్పగించింది. కేవలం ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా, తమ ఇంట్లో మనిషిగా భావించే సమ్మి గౌడ్ గారికి ఈ పదవి దక్కడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన నాయకత్వంలో కేసముద్రం మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, అలాగే ప్రజాసేవ మరింత విస్తృతంగా సాగుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

- మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి






**అనంతపురం బ్యూరో ఆగస్టు 07 ప్రజా వాణి :**డాగ్యురే ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతగా నిలిచిన ఏఎన్ఆర్ లెజెండ్స్ జట్టుకు విజేతల కప్‌ను, రన్నరప్‌గా నిలిచిన గూటీ జట్టుకు రన్నరప్ కప్‌ను చైర్ పర్సన్ బల్లా పల్లవి అందజేశారు.టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన ఫోటోగ్రాఫర్లందరినీ అభినందించారు.క్రీడలతో పాటు ఫోటోగ్రాఫర్లలో ఐక్యత, స్నేహభావం పెంపొందించేలా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని చైర్ పర్సన్ బల్లా పల్లవి పేర్కొన్నారు. నేటి యువతకు విద్యతోపాటు క్రీడలు ఎంతో అవసరమని ఆమె తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్యలోనూ, క్రీడల్లోనూ రాణించాలని బల్లా పల్లవి యువతకు సూచించారు.

# ఉప్పల్ నియోజకవర్గం ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

- జోన్ కమిషనర్ రాధిక గుప్త ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 7 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనుల కోసం అవసరమైన శ్రీనిధులను మంజూరు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జోన్ కమిషనర్ రాధిక గుప్త ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రోడ్లు,పారిశుద్ధ్యం, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు తగిన నిధులు కేటాయించి, పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటూ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా భువనేశ్వరి మాత బోనాలు

- పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ లు డి విజయేందర్ రెడ్డి,
- ఫైజాన్ అహమ్మద్





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 7 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** తెలంగాణ రాష్ట్రంలో ఆషాఢమాసంలో గ్రామ దేవతలకు భక్తి శ్రద్ధలతో జరుపుకునే రాష్ట్ర పండుగ అయిన బోనాల పండుగను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని భువనేశ్వరి మాత ఆలయంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అందరూ కలిసి పండుగను వేడుకగా జరుపుకున్నారు. పోతరాజులతో కలిసి అధికారులు, సిబ్బంది ఎంతో ఉత్సాహంగా నృత్యవిన్యాసాలతో పాటు డప్పు వాయిద్యాల మధ్య భోనాలను కార్యాలయం నుండి ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు. మహిళా సిబ్బంది అత్యంత భక్తి శ్రద్ధలతో బోనాలను అమ్మవారికి సమర్పించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చైతన్యపురి కాలనీలో నీటి నిల్వ సమస్యకు తక్షణ పరిష్కారం





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 7, ప్రజావాణి:**మంథని మున్సిపల్ పరిధిలోని చైతన్యపురి కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా కుంటలో మురికి నీరు నిల్వ ఉండడంతో అనేక రకాల దోమలు ఏర్పడి విష జ్వరాలు వస్తున్నాయని స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను కాలనీ వాసులు మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, స్థానిక కౌన్సిలర్ కుర్ర లింగయ్య దృష్టికి తీసుకువచ్చారు.సమాచారం అందిన వెంటనే చైర్మన్, వైస్ చైర్మన్, కమిషనర్, స్థానిక కౌన్సిలర్ సంఘటన స్థలానికి చేరుకుని సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం జేసీబీల సహాయంతో కుంటలో నిల్వ ఉన్న మురికి నీటిని తొలగించే పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేశారు.ప్రజల సమస్యపై వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టిన ప్రజాప్రతినిధులు, అధికారులను కాలనీ వాసులు అభినందిస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధి కల్పన ప్రభుత్వాల ప్రధాన బాధ్యత...

- రాష్ట్రాన్ని పెట్టుబడుల సామర్థ్యంగా చేసింది కేసీఆర్-కేటీఆర్ లే.



**ఆగస్టు 07 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు :**యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం రోజు నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ ఉపాధి కల్పన ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని , తెలంగాణ ను పెట్టుబడుల సామర్థ్యం గా మార్చిన ఘనత కేసీఆర్-కేటీఆర్ లే అన్నారు. రాష్ట్రంలో ఉపాధి , ఉద్యోగ అవకాశాల పరిస్థితి , ఐటీ రంగం , పెట్టుబడులు , పరిశ్రమలు , రియల్ ఎస్టేట్ , నిర్మాణ రంగం క్షేత్ర పై తమకుంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న నాయకులు కేసీఆర్ కేటీఆర్ అన్నారు. ఒకప్పుడు 2 లక్షల సాఫ్ట్వేర్ ఉద్యోగులను 10 లక్షలకు పెంచితే ప్రస్తుతం రాష్ట్రంలో తగ్గుతున్న సాఫ్ట్వేర్ ఉద్యోగాల తీరు ను ఎండగట్టడం జరిగింది.ఫాక్స్‌కాన్ , కైటెక్స్ వంటి సంస్థలను కేటీఆర్ తీసు కొస్తే , ఇప్పుడు ప్రభుత్వ వైఖరి కారణంగా పరి శ్రమలు ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నాయని ఆరో పించారు. గూగుల్ ఏఐ క్యాంపస్ వంటి భారీ పెట్టుబడులు కూడా తెలంగాణను వదిలి వైజాక్ తరలి వెళ్లి పోయాయి. స్వయంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క తన బడ్జెట్ ప్రసంగంలో 2023 లో 9.46 లక్షల ఐటీ ఉద్యోగులు ఉంటే , 2026 కల్లా 9.39 లక్షలు ఉన్నాయని బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ రైతుబంధు అధ్యక్షులు కొల్పుల అమరేందర్ , భువనగిరి పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏవి కిరణ్ , పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి , భువనగిరి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య , మాజీ ఎంపీపీ రమేష్ , మాజీ జెడ్పీటీసీ సందెల సుధాకర్ , మాజీ కౌన్సిలర్ ఇట్టబోయిన గోపాల్ , మాజీ ఎంపీటీసీ అబ్బగాని వెంకట్ , నాయకులు ర్యాకల శ్రీనివాస్ , వలిగొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి , వలిగొండ మాజీ రైతు బంధు చైర్మన్ డ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు మమతారెడ్డి , భువనగిరి పట్టణ కౌన్సిలర్లు నాకోటి నాగు , చీమల రాజు , చెన్న మహేష్ , నాయకులు గుజ్జ పవన్ , భగత్ , జిన్నియాల్ , పెంట నితీష్ , ముల్లె నాగేంద్ర బాబు , కంకల మహేష్ , ఇంద్ర శ్రీను , అజయ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాంతినికేతన్ స్కూల్లో ఘనంగా బోనాల పండుగ సంబరాలు





**ప్రజావాణి ఆగస్టు 7** కమలాపూర్ మండలం మర్రిపెల్లిగూడెంలో శాంతినికేతన్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు ప్రత్యేకంగా తయారుచేసిన అమ్మవారి ఫోటోతో పాటు విద్యార్థులు బోనాలు తలపై పెట్టుకుని నృత్యాలు చేశారు విద్యార్థులు పోతరాజు విన్యాసాలు, విద్యార్థుల ప్రత్యేక వేషధారణతో పాఠశాల సందడిగా మారింది ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పండుగలు మన ఆచార సంప్రదాయాలు తెలియజేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# తర్లాకోట లోని భద్రాక్షి బంధ మాయ మైపోయింది.

- కొందరు చెరువును జిరాయతీ భూమిగా మార్చేశారు?
- రెవిన్యూ రికార్డుల్లో చెరువును జిరాయతీ భూమిగా మారిపోయింది.
- చెరువును కప్పేందుకు ప్రయత్నము తో వెలుగు లోకి వచ్చిన చెరువు బాగోతం
- ఇదంతా రెవిన్యూ శాఖ కు తెలియకుండా చెరువు ఆక్రమణలు జరిగాయా ?
- ఆగ్రహము వ్యక్తము చేస్తున్న స్థానికులు,రైతులు

**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలోని పలాస మండలం తర్లాకోట పంచాయితీ లోని భద్రాక్షి బంద చెరువును మా యం చేశారు. కొందరు రెవిన్యూ అధికారులు అండతో ఇక్కడ చెరువును జిరాయతీ భూమిగా మార్చేశారు. ఏకంగా ఆక్రమణ దారులు పేరుతో చెరువు రిజిస్ట్రేషన్ కూడా జరిగి పోయింది. సర్వే నంబర్ 78బి6 లోని మూడు ఎకరాల తొమ్మిది సెంట్లు చెరువు భూమిని ఆక్రమంగా కాజేసేందుకు భూ బాగోతము ఆడుతున్నారు. మూడేళ్లుగా ఈ చెరువులో ఉపాధి హామీ పనులు కూడా జరగడం లేదని ఇక్కడ రైతులు వాపోతున్నారు. గుట్టు చప్పుడు కాకుండా చెరువును జిరాయతీ భూమిగా చేసుకుని భారీ స్థాయిలో మోసము చేస్తున్నారని ఆరోపణలున్నాయి.చెరువు కప్పేందుకు సన్నాహాలు జరగడం తో ఇక్కడ రైతులు అడ్డుకున్నారు.





రెవిన్యూ అధికారులకు గ్రామస్తులు ఫిర్యాదుతో చెరువు వద్ద కు రెవిన్యూ అధికారులు వచ్చారు.



చెరువు వద్దకు వచ్చిన అధికారులు నిజాలను పరిశీలించారు.

# డ్రైనేజీ లేదు.. మౌలిక వసతులు లేవు.. పారిగాం అభివృద్ధిలో గుండు సున్నా



**ప్రజావాణి ప్రతినిధి, నక్క సునీల్ కుమార్, ఆగస్టు 07:**సిర్పూర్ (టి) మండలం పారిగాం గ్రామంలోని 2వ వార్డులో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో చేతి పంపు వద్ద నిలిచే నీరు బయటకు వెళ్లే మార్గం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో నీరు నిల్వ కావడం ఉండేందుకు స్థానికులే తాత్కాలికంగా ఓ గుంట తవ్వారు. అయితే ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఆ గుంట పూర్తిగా నీటితో నిండిపోయి బురదగా మారింది. గుంటలో నీరు రోజుల తరబడి నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా పెరిగే అవకాశం ఉందని, దుర్వాసన కూడా వస్తోందని 2వ వార్డు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేతి పంపు వద్దకు వెళ్లి తాగునీరు తీసుకురావడానికి మహిళలు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షాల సమయంలో గుంట కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని భయపడుతున్నారు. గ్రామంలో మౌలిక వసతులలో భాగమైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొన్నదని స్థానికులు చెబుతున్నారు.

# తాళ్లపాకలో బ్రహ్మోత్సవ శోభ- అన్నమయ్యకు అక్షరాభ్యాసం చేసిన చెన్నకేశవ స్వామి ఆలయ విశేషాలు ఇవే!

ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లా, రాజంపేటకు 8 కి.మీ దూరంలో ఉన్న తాళ్లపాకలో శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం కలదు. సుప్రసిద్ధ వాగ్గేయకారుడు తాళ్లపాక అన్నమాచార్యుల జన్మస్థలంగా ఈ క్షేత్రం ప్రసిద్ధి చెందింది. దాదాపు 32 వేల కీర్తనలు రచించిన అన్నమయ్య చెన్నకేశవ స్వామి భక్తుడు. అంతేకాదు అన్నమయ్య పూర్వీకులు సైతం ఈ స్వామి భక్తులే. అన్నమయ్యకు స్వామి వారు స్వయంగా అక్షరాభ్యాసం చేయించారని స్థానిక పురాణాలు చెబుతాయి. జులై 25, శనివారం నుంచి చెన్నకేశవ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఈ చరిత్ర గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.





## ఆలయ చరిత్ర

తిరుపతికి దాదాపు 95 కి.మీ దూరంలో ఉన్న తాళ్లపాకలో వెలసిన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం శ్రీ వైష్ణవ దివ్యక్షేత్రాలలో ఒకటిగా భాసిల్లుతోంది. ఈ దేవాలయం చారిత్రక ప్రసిద్ధి చెందినది. దేవాలయం వద్ద లభించిన శాసనాల ప్రకారం హైహవ వంశీయులు ఈ ప్రాంతాన్ని పాలించినట్లు తెలుస్తుంది. ఈ దేవాలయంలో చెన్నకేశవ స్వామిని త్రేతాయుగంలో కార్తవీర్యార్జునుడు ప్రతిష్ఠించినట్లు స్థలపురాణం ద్వారా తెలుస్తోంది.

## ఉత్తర వాహినిగా చంద్రవంక

ఈ ప్రాంతంలో చంద్రవంక నది తన గమన దిశను మార్చుకుని ఉత్తరంగా ప్రవహించడం వలన ఈ నది ఉత్తర వాహిని అయ్యింది. అందుచేతనే ఈ ఆలయం మహిమాన్విత క్షేత్రంగా ప్రసిద్ధి పొందింది. శ్రీనాథుని పల్నాటి చరిత్రలో ఈ ఆలయం ప్రాధాన్యత గురించి వివరంగా వర్ణించి ఉంటుంది. శ్రీనాథుడు పల్నాటి వీరచరిత్రను ఈ ఆలయంలోనే రచించడం ప్రారంభించాడట. ఈ ఆలయంలో మంటప స్తంభాలు చోళ రాజుల కాలం నాటి శిల్పకళా శోభకు సాక్ష్యాలుగా నిలుస్తాయి.

## ఆలయ విశేషాలు

శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం ఆలయంలో కొలువై ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి నాలుగు చేతులలో శంఖు, చక్ర, గదా, అభయ హస్తాలతో భక్తులను అనుగ్రహిస్తున్నారు. అలాగే శ్రీకృష్ణుడు, సుదర్శన చక్రం, గోపాల స్వామి, ఆంజనేయ స్వామి వారి ఉపాలయాలను కూడా దర్శించుకోవచ్చు. ద్రావిడ నిర్మాణ శైలిలో అద్భుతంగా నిర్మితమైన ఈ ఆలయంలో నల్లరాతితో చెక్కిన సుదర్శన చక్రం, దాని కింద ఉన్న నవనీత కృష్ణుడు అంటే వెన్న ముద్ద పట్టుకున్న కృష్ణుడు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.

## అబ్బురపరిచే శిల్పకళా నైపుణ్యం

దాదాపు 13 వ శతాబ్దంలో నిర్మించబడిన ఈ దేవాలయ ప్రధాన ద్వారం వద్ద ధ్వజస్తంభం దీనిపై స్వామి విగ్రహం చెక్క, కంచుతో చేయబడి ఉంది. దేవాలయ గాలిగోపురం ముందు ధ్వజస్తంభం ప్రక్కన బ్రహ్మోత్సవాల సమయంలో స్వామి వారి కళ్యాణానికి వినియోగించే కళ్యాణ మండపం ఉంది. ప్రధాన దేవాలయం ముందు బలిపీఠం ఉంది. బలిపీఠానికి దక్షిణం వైపు కప్పక స్తంభం, ఉత్తరాన గిలకల బావి ఉన్నాయి. గర్భగుడి ముందు ఉన్న రంగ మండపంలో నాలుగు రాతి స్తంభాలు ఉన్నాయి. వాటిపై శ్రీ మద్భాగవతము, శ్రీమన్నారాయణ అవతారం, శ్రీ మహాభారతం, శ్రీమద్ రామాయణ గాథలు అద్భుతంగా చెక్కబడి ఉన్నాయి.

## కప్పక స్థంభం

ప్రధాన ఆలయానికి వెలుపల గరుడ ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠించు సమయంలో దాని పై భాగం కొంత విరిగింది. ఆ విరిగిన భాగాన్ని దేవాలయ ఆవరణ లోపన ధ్వజస్తంభం పక్కన ప్రతిష్ఠించారు. దీనిని కప్పక స్తంభంగా పిలుస్తారు. దీని చుట్టూ ప్రదక్షణలు చేస్తే కోరిన కోర్కెలు తీరతాయని భక్తుల విశ్వాసం.

## బ్రహ్మోత్సవాలు

ప్రతి ఏటా ఆషాఢ మాసంలో తొలి ఏకాదశి నుంచి 9 రోజుల పాటు శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఈ ఏడాది జూన్ 25 శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి.

## బ్రహ్మోత్సవాల షెడ్యూల్

శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలకు జూలై 24న అంకురార్పణతో శ్రీకారం చుడతారు. జులై 25 నుంచి ఆగస్టు 2 వరకు స్వామి, అమ్మవార్లు ప్రతిరోజూ వివిధ దివ్య వాహనాలపై మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శమిస్తారు. జూలై 30న సాయంత్రం 6 గంటలకు కల్యాణోత్సవం, ఆగస్టు 3న సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం జరగనుంది.

## ఆధ్యాత్మిక అనుభూతి

ప్రతిరోజూ వాహనసేవలు సందర్భంగా జరిగే భజనలు, కోలాటాలు, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తాయి. చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు మనం కూడా తరలి వెళ్దాం. ఆధ్యాత్మిక అనుభూతిని అందుకుందాం.

ఓం శ్రీ చెన్నకేశవ స్వామినే నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు

# సుబ్రహ్మణ్య స్వామికి ప్రీతికరమైన రోజు 'ఆడికృత్తిక'- ఈ పూజ చేస్తే కుజ, నాగ దోషాలు తొలగుతాయట!

జ్యోతిష్య శాస్త్రం ప్రకారం కుజ దోషం, నాగదోషం కారణంగా వివాహ సంబంధిత సమస్యలు, సంతానం కలగక పోవడం, జీవితంలో ఎదుగుదల లేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. పురాణాల ప్రకారం కుజ గ్రహానికి అధిపతి సుబ్రహ్మణ్యుడు. ఈ స్వామిని పూజిస్తే ఎలాంటి దోషాలైనా తొలగుతాయని విశ్వాసం. సుబ్రహ్మణ్యుని ఆరాధనకు ప్రతి మంగళవారం శ్రేష్టమైనది. అలాగే చవితి తిథి, ఆషాఢ మాసంలో వచ్చే కృత్తికా నక్షత్రం రోజు, మార్గశిర మాసంలో వచ్చే సుబ్రహ్మణ్య షష్ఠి మరింత ప్రత్యేకం. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యుని ఆరాధనకు విశిష్టమైన ఆడికృత్తిక గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.



## ఆడికృత్తిక అంటే?

స్కంద పురాణం ప్రకారం సుబ్రహ్మణ్యుని జన్మ నక్షత్రం కృత్తికా నక్షత్రం. ప్రతి మాసంలో కృత్తికా నక్షత్రం వచ్చినప్పటికీ ఆషాఢ మాసంలో వచ్చే కృత్తికా నక్షత్రం మరింత ప్రత్యేకం. ద్రవిడ సంప్రదాయం ప్రకారం తమిళులకు ఆషాఢ మాసం అత్యంత పవిత్రమైనది. ఈ మాసంలో వచ్చే కృత్తికా నక్షత్రాన్ని ఆడికృత్తిక అంటారు. 'ఆడి' అంటే తమిళంలో ఆషాఢం అని అర్థం. ఆడికృత్తిక అంటే సుబ్రహ్మణ్య స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన ఆషాఢ మాసంలో వచ్చే పండు గ. ముఖ్యంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లలో ఈ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఆషాఢ మాసంలో వచ్చే ఈ నక్షత్రం రోజు స్వామిని పూజిస్తే విశేష ఫలితాలు ఉంటాయని శాస్త్రం చెబుతోంది. ఆడికృత్తిక గురించి మరిన్ని విశేషాలు తెలుసుకుందాం.

## ఆడికృత్తిక ఎప్పుడు?

తెలుగు పంచాంగం ప్రకారం ఆగస్టు 7, శుక్రవారం ఆషాఢ మాసంలో వచ్చే కృత్తిక నక్షత్రం సందర్భంగా ఈ రోజునే ఆడికృత్తిక పర్వదినాన్ని జరుపుకోవాలని పంచాంగ కర్తలు సూచిస్తున్నారు.

## ఆడికృత్తిక విశిష్టత

వివాహం ఆలస్యం అవుతున్న వారు, సంతానం లేనివారు, జీవితంలో స్థిరత్వం లేక కష్టాలు ఎదుర్కొంటున్న వారు ఆడికృత్తిక రోజున ఉపవాసం ఉండి సుబ్రహ్మణ్యుడిని పూజిస్తే శుభ ఫలితాలు కలుగుతాయని భక్తుల నమ్మకం.

## ఆరుపడై వీడులలో ప్రత్యేక పూజలు

తమిళనాడులోని సుప్రసిద్ధ సుబ్రహ్మణ్యస్వామి ఆలయాలైన ఆరుపడై వీడు పళని, తిరుత్తణి, స్వామిమలై, తిరుచెందూర్, పాజమలై, తిరుప్పరంకుండ్రం మొదలైన ఆరు సుబ్రహ్మణ్య క్షేత్రాలు సుబ్రహ్మణ్య స్వామి నివసించే 6 ఇళ్లుగా చెబుతారు. తమిళంలో 'వీడు' అంటే ఇల్లు అని అర్థం. ఈ ఆరు సుబ్రహ్మణ్య క్షేత్రాలలో ఆడికృత్తిక పండుగను ఘనంగా నిర్వహిస్తారు.

## ఆడికృత్తిక పూజ విధానం

ఆడికృత్తిక పర్వదినం రోజు సంతానం కోరుకునే వారు నియమ నిష్టలతో ఉపవాసం ఉండాలి. సూర్యోదయానికి ముందే నిద్ర లేచి శుచియై ముందుగా పూజామందిరాన్ని శుభ్రం చేసుకొని వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి పటాన్ని గంధం కుంకుమలతో అలంకరించాలి. అలాగే వినాయకుడు, శివపార్వతుల చిత్రపటాలను కూడా ప్రతిష్ఠించుకోవాలి. సుబ్రహ్మణ్యుని ఎరుపు రంగు పూలతో పూజించాలి. ఎర్ర చందనం సమర్పించాలి.

## పిండి దీపాలు

ముందురోజు రాత్రే బియ్యాన్ని నీటిలో నానబెట్టి ఉంచుకోవాలి. పండుగ రోజు ఉదయాన ఈ బియ్యాన్ని ఇంట్లోనే పిండిగా తయారుచేసి అందులో బెల్లం, ఆవు నెయ్యి కలిపి, ఆ మిశ్రమంతో 5, 9 లేదా 11 ప్రమిదలు తయారు చేసుకోవాలి. ఈ ప్రమిదల్లో ఆవునెయ్యి పోసి వత్తులు వేసి దీపారాధన చేయాలి. ఈ దీపాలను సుబ్రహ్మణ్యస్వామి ఎదుట ఉంచి అక్షింతలతో దీపపూజ చేయాలి.

## ఈ పారాయణాలు చేయాలి

సుబ్రహ్మణ్య స్వామి అనుగ్రహం కోసం ఈ రోజు సుబ్రహ్మణ్య అష్టకం, సుబ్రహ్మణ్య భుజంగ స్తోత్రం, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి చరిత్ర విధిగా పారాయణ చేయాలి.

## ఈ నైవేద్యాలు సమర్పించాలి

సుబ్రహ్మణ్యునికి నువ్వులు, బెల్లం, నెయ్యి కలిపి చేసిన చిమ్మిలి, పచ్చి పాలు, వడపప్పు, అరటి పండ్లు నివేదించాలి. చివరలో తాంబూలం సమర్పించి నమస్కరించుకోవాలి. ఈ విధంగా సాయంత్రం వరకు ఉపవాసం ఉండి సాయంత్రం నక్షత్ర దర్శనం చేసుకుని దైవ ప్రసాదంగా పిండి దీపము, చిమ్మిలి, వడపప్పు, అరటి పండ్లు స్వీకరించాలి. అనంతరం భోజనం చేసి ఉపవాసాన్ని విరమించవచ్చు.

## ఈ నియమాలు తప్పనిసరి

ఆడికృత్తిక రోజు ఉల్లి వెల్లుల్లి తినరాదు. మద్య మాంసాలు ముట్టరాదు. ఆడికృత్తిక ముందు రోజు రాత్రి, పండుగ రోజు రాత్రి కూడా బ్రహ్మచర్యం పాటించాలి. ఇలా చేయడం వలన సుబ్రహ్మణ్య స్వామి వారి విశేష అనుగ్రహం కలుగుతుందని విశ్వాసం.

కావడి ఉత్సవాలు

ఆడికృత్తిక పర్వదినం రోజు సుబ్రహ్మణ్యస్వామి ఆలయాల్లో కావడి ఉత్సవం విశేషంగా జరుగుతుంది. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహం కోసం ఈ రోజు భక్తులు పాలు, పెరుగు, నీళ్లు వంటి పవిత్ర ద్రవ్యాలను కావళ్లలో నింపుకుని సుబ్రహ్మణ్య స్వామి ఆలయాలకు ఊరేగింపుగా వెళ్లి వాటిని సమర్పిస్తారు. అనంతరం ఈ పవిత్ర జలాలతో స్వామికి అభిషేకం నిర్వహిస్తారు. ఇలా కావడి మోయడం వలన సంతానలేమి సమస్యల నుంచి విముక్తి

# ఒత్తిడి వల్ల శరీరం విశ్రాంతి కోల్పోతుందా? - నాడీ వ్యవస్థను ప్రశాంతపరిచే మార్గాలు ఇవేనట!



ఒత్తిడి తీవ్రమైతే నాడీ వ్యవస్థ అతిగా స్పందిస్తుంది. దీంతో మనసు ఉద్రిక్తంగా మారుతుంది. శరీరం విశ్రాంతిని కోల్పోతుంది. ఈ క్రమంలో నాడుల స్పందనను నెమ్మదింపజేయడానికి ఎన్నో పరిష్కారాలు ఉన్నాయంటున్నారు నిపుణులు.

ఆలోచనల నుంచి వర్తమానంలోకి : ఒత్తిడి, ఆందోళన తరచూ శరీరంలో మొదలవుతుంది కానీ, మనసులో కాదు. ఇది నాడీ వ్యవస్థను శాంతపరచడం ద్వారా జరుగుతుంది. కాబట్టి, మన ఆలోచనల్ని దానిపై మళ్లించడం, శ్వాసను గమనించాలి. అలాగే, నేలపై మన పాదాలను అనుభూతి చెందడం, చుట్టూ ఉన్న పరిసరాలపై శ్రద్ధ పెట్టాలి. ఇది మిమ్మల్ని ఆలోచనల నుంచి బయటకు తీసుకువచ్చి, వర్తమానంలోకి తీసుకురావడానికి సహాయపడుతాయని నిపుణులు చెబుతున్నారు. తద్వారా, ఒత్తిడి తగ్గుతుందంటున్నారు.మానసిక స్థితిని అర్థం చేసుకోవడం : నాడీ వ్యవస్థ ఎప్పుడు ఉత్తేజితమవుతుందో మొట్టమొదట గుర్తించాలి. 'ఇప్పుడు నా శరీరంలో ఏం జరుగుతోంది? నేను కోపంగా, అశాంతితో లేదా ఆందోళనగా ఉన్నానా? అని మనల్ని మనం ఆత్మావలోకనం చేసుకోవాలి. ఇలా చేస్తే ప్రతిచర్య, ప్రతిస్పందన మధ్య ఓ విరామాన్ని సృష్టించి ఒత్తిడిని దూరం చేస్తుందంటున్నారు నిపుణులు

"ప్రెగ్నెన్సీ"లో నిద్ర పట్టడం లేదా? - ఇలా చేస్తే మంచిదట!వేగాన్ని తగ్గించుకోవడం : ఒత్తిడి, ఆందోళన అత్యవసరాన్ని సృష్టిస్తాయి. ప్రతి పని ముఖ్యమైనదిగా అనిపిస్తుందట. మన నాడీ వ్యవస్థ వేగానికి ప్రతిస్పందిస్తుంది. కాబట్టి, కదలికలు, మాటలు, శ్వాసను నెమ్మదిగా చేయడం ద్వారా మనం సురక్షితంగా ఉన్నామని శరీరానికి సంకేతం పంపొచ్చని నిపుణులు సూచిస్తున్నారు.మనం తరచూ ఒత్తిడి, ఆందోళనకు గురైనట్లు లేదా విశ్రాంతి లేనట్లుగా కనిపిస్తే, ఈ స్థితిలో ఎక్కువ సేపు గడిపామని దానర్థం. ఇలాంటప్పుడు ఒత్తిడి, ఆందోళన ఎక్కడ మొదలైందో ఆలోచించాలి. నాడీవ్యవస్థ స్తంభించడానికి కారణాలను తెలుసుకోవాలి. నాడీవ్యవస్థను నియంత్రించుకోవాలి. అంటే, మన శరీరం ప్రశాంతంగా ఉండటానికి తగినంత సురక్షితంగా భావించేలా సహాయపడాలి. - ఒవెన్ ఓ కెన్, బ్రిటన్?కు చెందిన సుప్రసిద్ధ మనోవైద్య నిపుణుడు

అంతర్గత సంఘర్షణకు చెక్ : ఒత్తిడి భావనను ప్రతిఘఆలోచనల నుంచి వర్తమానంలోకి : ఒత్తిడి, టించడానికి బదులుగా దాన్ని అనుమతించాలట. మన భావాలతో పోరాడినప్పుడు మరో పొర ఉద్రిక్తతను జోడించినట్లు లెక్క. ఆందోళనకు అడ్డుపడకుండా ఉండే అది అంతర్గత సంఘర్షణను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. నాడీ వ్యవస్థ కుదుటపడటానికి సహాయపడుతుందని అంటున్నారు.

బ్రేక్ తీసుకోవడం : ఒత్తిడి వలయంను ముందుగానే నిలువరించాలట. మనం తీసుకునే చిన్న బ్రేక్ కూడా ఈ వలయం తీవ్రం కాకుండా ఆపగలదు. ఈ క్రమంలో ఒత్తిడి సంకేతాలను ఎంత ముందుగా గమనిస్తే, స్పందన అంత సువుతుందని నిపుణులు సూచిస్తున్నారు.రోజువారీ అలవాట్లలో మార్పులు : రోజులో సురక్షితమైన క్షణాలను సృష్టించుకోండి. మన నాడీవ్యవస్థ నిరంతరం సంకేతాల కోసం వెతుకుతూ ఉంటుంది. ఏ విధమైన ఆటంకాలు లేకుండా కొన్ని నిమిషాలు నిశ్శబ్దంగా కూర్చోవడం, కొద్దిసేపు నడవడం, నిరంతర సమాచార ప్రసారానికి దూరంగా ఉండటం క్రమం తప్పకుండా చేసినప్పుడు, చిన్న విరామాలు కూడా ఆందోళన నుంచి ఉపశమనానికి తోడ్పడతాయని నిపుణులు సలహా ఇస్తున్నారు.

ఒత్తిడిలో ఓ సాధారణ ధోరణ ఏమిటంటే, మనం అనుకున్న రీతిలో దాన్ని పరిష్కరించాలనుకోవడం. కానీ ఇది తరచుగా మరింత ఒత్తిడిని సృష్టించగలదని నిపుణులు చెబుతున్నారు. ఆందోళన అనేది మానవ సహజమని, దాన్ని పూర్తిగా తొలగించాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు.

శరీరం సహజ ప్రతిస్పందన : ముప్పును పసిఆలోచనల నుంచి వర్తమానంలోకి : ఒత్తిడి, గట్టినపుడు శరీరం సహజంగానే పోరాటమైనా చేస్తుంది లేదా పలాయన మార్గాన్ని ఎంచుకుంటుంది. ఆ సమయంలో వేగవంతమైన శ్వాస, కండరాలు బిగువుగా మారడం, గుండె వేగంగా కొట్టుకోవడం, అప్రమత్తం కావడం లాంటివి ఉండొచ్చంటున్నారు నిపుణులు. ఇవన్నీ మనల్ని మనం రక్షించుకోవడానికి ఉద్దేశించినవట. కానీ, మన నాడీ వ్యవస్థ వాస్తవ ప్రమాదానికి, ఆందోళనకరమైన ఆలోచనలకు మధ్య తేడాను ఎల్లప్పుడూ గుర్తించదు. కాబట్టి, రోజువారీ ఒత్తిడి కూడా పోరాటం లేదా పలాయనం ప్రతిస్పందనను ప్రేరేపించొచ్చట. మనం పోరాటం లేదా పలాయన స్థితిలో చిక్కుకుపోయినట్లు భావిస్తే, దాని నుంచి బలవంతంగా బయటకు రావడం లక్ష్యం కాకూడదని నిపుణులు చెబుతున్నారు. దానికి బదులుగా, శరీరానికి సున్నితంగా భద్రతా సంకేతాలు ఇవ్వడంపై దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# వింధ్యవాసిని అమ్మవారి శక్తిపీఠం ఎక్కడుంది? శ్రీకృష్ణుడి సోదరిగా కొలువైన ఆ క్షేత్రం విశిష్టత, త్రికోణ దర్శనం గురించి తెలుసా?

ఉత్తర్‌ప్రదేశ్‌లోని మీర్జాపుర్ జిల్లాలో వింధ్య పర్వత శ్రేణుల్లో, పవిత్ర గంగానది ఒడ్డున వెలసిన వింధ్యవాసిని అమ్మవారి ఆలయం అత్యంత ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రంగా భక్తుల విశ్వాసంలో ప్రత్యేక స్థానం పొందింది. దుర్గాదేవి స్వరూపంగా కొలువైన వింధ్యవాసిని అమ్మవారిని శ్రీకృష్ణుడి సోదరి యోగమాయగా కూడా పురాణాలు పేర్కొంటాయి. సతీదేవి శరీర భాగం పడిన ప్రదేశాలతో అనుసంధానమైన శక్తిపీఠ సంప్రదాయంలో వింధ్యాచల్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. వింధ్యవాసిని ఆలయంతో పాటు అష్టభుజ దేవి, కాళికా గుహ ఆలయాలను దర్శించే త్రికోణ యాత్ర కూడా ఈ క్షేత్రంలోని విశిష్టమైన ఆధ్యాత్మిక సంప్రదాయంగా భావిస్తారు. ఈ కథనంలో వింధ్యవాసిని శక్తిపీఠం స్థల పురాణం, యోగమాయగా అమ్మవారి అవతారం, ఆలయ విశేషాలు, త్రికోణ దర్శనం, పరిసరాల్లోని ముఖ్యమైన పుణ్యక్షేత్రాల గురించి తెలుసుకుందాం.



## శక్తిపీఠంగా

గంగా నది ఒడ్డున మీర్జాపూర్ జిల్లాలో ఉన్న వింధ్యవాసిని దేవాలయం శక్తిపీఠంగా ప్రసిద్ధి చెందింది. వింధ్యాచల్ అత్యంత ప్రసిద్ధి చెందిన శక్తివంతమైన పుణ్యక్షేత్రమని పురాణాలు వర్ణిస్తున్నాయి. దుర్గా సప్తశతి గ్రంథంలో కూడా ఈ పుణ్య క్షేత్రం గురించి గొప్పగా ప్రస్తావించి ఉంది. వింధ్యవాసిని ఆలయ విశేషాలు, స్థల పురాణం గురించి తెలుసుకుందాం.

## స్థల పురాణం

వింధ్యవాసిని క్షేత్ర స్థల పురాణం ప్రకారం, వింధ్యాచల్ క్షేత్రంలో సతీదేవి ఎడమ చేతి బొటనవేలు పడిందని అంటారు. వింధ్యవాసిని అమ్మవారు దుర్గాదేవి దివ్య స్వరూపం. శివుడు సతీదేవి మృతదేహాన్ని భుజంపై వేసుకుని తాండవం చేస్తున్నప్పుడు, జగత్ కల్యాణం కోసం విష్ణుమూర్తి తన సుదర్శన చక్రంతో ఆమె శరీరాన్ని 51 భాగాలుగా ఖండించాడు. ఆ భాగాలు పడిన ప్రదేశాలే 51 శక్తిపీఠాలుగా మారాయి. ఆ క్రమంలోనే ఇక్కడ అమ్మవారి ఎడమ చేతి బొటనవేలు పడటం వల్ల ఇది అత్యంత పవిత్రమైన శక్తి పీఠాల్లో ఒకటిగా వెలిసింది. ఈ గుడిలో నిరంతరం చుక్క చుక్క నీరు కారుతూనే ఉండడం అంతుచిక్కని మిస్టరీగా మిగిలిపోయింది.

## ఈ క్షేత్రం మరో ప్రత్యేకత

భాగవతం ప్రకారం, తన సోదరి దేవకీదేవి అష్టమ గర్భంలో జన్మించే పుత్రుని వలన కంసునికి ప్రాణగండం ఉంటుందని ఆకాశవాణి చేసిన హెచ్చరికతో దేవకీ వసుదేవులను కంసుడు చెరసాలలో బంధించి ఉంచుతాడు. పుట్టిన బిడ్డలను పుట్టినట్లే చంపసాగాడు. అయితే చెరసాలలో దేవకీదేవి అష్టమ గర్భంలో శ్రీకృష్ణుడు జన్మించగానే వసుదేవుడు ఆ పసి బాలుణ్ని బుట్టలో ఉంచుకుని యమునా నది దాటి గోకులానికి చేరుతాడు. అక్కడ అప్పుడే ఒక ఆడబిడ్డను ప్రసవించిన యశోద పక్కన చిన్ని కృష్ణుని ఉంచి ఆ ఆడపిల్లను తీసుకుని బయల్దేరి వస్తాడు. యథావిధిగా దేవకీ ప్రసవించిన బిడ్డను సంహరించడానికి వచ్చిన కంసుడు పుట్టినది ఆడపిల్ల అని కూడా చూడకుండా ఆ పసిపాపను గోడకేసి కొడతాడు. అప్పుడు ఆ పాప యోగమాయగా మారి కంసునితో 'నిన్ను సంహరించేవారు గోకులంలో పెరుగుతున్నాడు' అని చెప్పి మాయమవుతుంది.

## వింధ్యవాసినిగా యోగమాయ

అక్కడ అంతర్ధానమైన ఆ యోగమాయ వింధ్యవాసినిగా వింధ్యాచల పర్వతంపై కొలువుదీరి పూజలందుకుంటోందని భాగవతం ద్వారా తెలుస్తోంది. శ్రీకృష్ణుడి సోదరిగా పిలిచే ఈ దేవత ఆలయం శక్తిపీఠంగా, కోరిన కోర్కెలు తీర్చే పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందింది.

ఆలయ విశేషాలుఇతర శక్తిపీఠాల్లో కేవలం పడిన శరీర భాగాన్ని మాత్రమే పూజిస్తారు. కానీ వింధ్యాచల్‌లో మాత్రం అమ్మవారు పూర్ణ స్వరూపంతో అంటే విగ్రహ రూపంలో కొలువై ఉండి పూజలందుకోవడం విశేషం.

త్రికోణ దర్శనంవింధ్యాచల్?లో లక్ష్మి, కాళి, సరస్వతి రూపాలను పూజించే మూడు ప్రత్యేకమైన ఆలయాలు ఉన్నాయి. వీటిని దర్శించడం అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు.

## అష్టభుజ ఆలయం

వింధ్యవాసిని ఆలయం నుంచి 3 కిలోమీటర్ల దూరంలో కొండపై అష్టభుజ ఆలయం వెలసి ఉంటుంది. ఈ పుణ్యక్షేత్రానికి ప్రధాన దేవత అయిన దుర్గాదేవి అవతారమైన అష్టభుజ దేవి ఇక్కడ పూజలందుకుంటుంది. ఈ మందిరం ఉన్న కొండ వద్ద సీతా కుండ్, గెరువా తలాబ్, మొటియా తలాబ్ వంటి మూడు పవిత్రమైన చెరువులు ఉన్నాయి. పూర్వంలో రాజులు తమ ప్రత్యర్థులను, శత్రువులను నాశనం చేసేందుకు, అమ్మవారి ఆశీర్వాదం పొందేందుకు ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించేవారంట!

## కాళికా ఆలయం

వింధ్యవాసిని ఆలయానికి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాళికా గుహ మందిరంలో మహాకాళి దేవత పూజలందుకుంటుంది. ఇది అష్టభుజ ఆలయం ఉన్న కొండ దిగువన వెలసి ఉంటుంది.సీతా కుండ్శ్రీ వాల్మీకి రామాయణం ప్రకారం వనవాసం సమయంలో సీతాదేవి వింధ్యాచల్?లోని చెరువులో స్నానం చేసినట్లుగా తెలుస్తోంది. ఆ తరువాత కాలక్రమంలో ఈ ప్రాంతం సీతా కుండ్?గా ప్రసిద్ధి చెందింది. వింధ్యాచల్?లో తప్పక చూడాల్సిన ప్రదేశాల్లో ఇది ఒకటి.

## రామేశ్వర్ మహాదేవ్ ఆలయం

రామ్ గయ ఘాట్?లో ఉన్న రామేశ్వర్ మహాదేవ్ ఆలయం వింధ్యవాసిని ఆలయానికి కిలోమీటరు దూరంలో ఉంటుంది. పురాణాల ప్రకారం వశిష్ట మహర్షి ఆదేశానుసారం శ్రీరాముడు మరణించిన తన తండ్రి జ్ఞాపకార్థం ఈ ప్రదేశంలో శివలింగాన్ని ప్రతిష్టించినట్లుగా తెలుస్తోంది.

ఎలా చేరుకోవాలి?

వింధ్యాచల్ ప్రముఖ పుణ్యక్షేత్రం వారణాసి నుంచి 63 కి.మీ దూరంలో, అలహాబాద్‌కు సమీపంలో ఉంది. ఇటు వారణాశి నుంచి, అటు మీర్జాపూర్ నుంచి, అలహాబాద్ నుంచి కూడా వింధ్యాచల్?కు రోడ్డు మార్గంలో సులభంగా చేరుకోవచ్చు. వింధ్య పర్వతంపై వెలసివున్న ఈ పుణ్యక్షేత్రం సందర్శన భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు ఆహ్లాదాన్ని కూడా పంచుతుంది. ముఖ్యంగా పర్వతారోహకులు పర్వతారోహణ అనుభవంతో పాటు వింధ్యవాసిని ఆశీర్వాదాన్ని కూడా పొందుతారు.

# ముంబై ఇండియన్స్‌కు సూర్యకుమార్ గుడ్ బై!



ముంబై ఇండియన్స్ స్టార్ ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్ ఆ జట్టు వీడేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందే అతను జట్టు నుంచి తప్పుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే ఆ జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యా.. టీమ్‌లో కొనసాగలేనని సమాచారమిచ్చినట్లు వార్తలు వచ్చాయి. హార్దిక్ పాండ్యాను ఇతర జట్టుకు ట్రేడింగ్ చేసి తమకు కావాల్సిన ఆటగాళ్లను తీసుకోవాలనే యోచనలో ముంబై ఇండియన్స్ ఉంది. ఇప్పటికే సీఎస్‌కే, కేకేఆర్, సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్‌తో హార్దిక్ పాండ్యా ట్రేడ్ డీల్‌కు సంబంధించి ముంబై ఇండియన్స్ సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే హార్దిక్ పాండ్యా ట్రేడ్ డీల్ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది ఇలా ఉండగానే సూర్యకుమార్ యాదవ్ ట్రేడ్ డీల్ వార్తలు కూడా తెరపైకి వచ్చాయి. ముంబై ఇండియన్స్ జట్టులో కొనసాగేందుకు సూర్యకుమార్ యాదవ్ సుముఖంగా లేడని, అతన్ని లక్నో సూపర్ జెయింట్స్‌కు ట్రేడ్ చేసేందుకు ప్రయత్నాలు జరిగాయని తెలుస్తోంది. అయితే లక్నో జట్టులో చేరేందుకు సూర్య విముఖత చూపినట్లు సమాచారం. ముంబై ఇండియన్స్ నుంచి అతని నిష్క్రమణ ఖాయమైనప్పటికీ.. అతను ఏ జట్టులో చేరుతాడనేది ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ పేలవ ప్రదర్శన కనబర్చింది. 14 మ్యాచ్‌ల్లో పదింటిలో ఓడి పాయింట్స్ టేబుల్‌లో 9వ స్థానంలో నిలిచింది. సూర్యకుమార్ యాదవ్ తీవ్రంగా నిరాశపర్చాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో 16 మ్యాచ్‌ల్లో 717 పరుగులు చేసిన సూర్య.. 2026 సీజన్‌లో మాత్రం 13 మ్యాచ్‌ల్లో 2 హాఫ్ సెంచరీలతో 270 పరుగులే చేశాడు. అతని పేలవ ఫామ్ ముంబై విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ నేపథ్యంలోనే సూర్యతో పాటు పలువురు కీలక ఆటగాళ్లను తొలగించాలని ముంబై మేనేజ్‌మెంట్ నిర్ణయించింది. హార్దిక్ పాండ్యాను కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు ట్రేడ్ చేసేందుకు చర్చలు జరుగుతుండగా.. సూర్య ట్రేడ్ డీల్‌పై క్లారిటీ లేదు. అయితే సూర్య నిష్క్రమణపై ముంబై ఇండియన్స్ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. పేలవ బ్యాటింగ్ ప్రదర్శనతో సూర్య.. టీమిండియా టీ20 కెప్టెన్సీతో పాటు జట్టులో కూడా చోటు కోల్పోయాడు.

# సన్‌రైజర్స్ ఆటగాళ్లపై ముంబై ఇండియన్స్ కన్ను!



ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ అంచనాలను అందుకోలేకపోయింది. టైటిల్ ఫేవరేట్‌గా బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ 14 మ్యాచ్‌ల్లో పదింటిలో ఓడి తీవ్రంగా నిరాశపర్చింది. దాంతో పాయింట్స్ టేబుల్‌లో 9వ స్థానంతో సరిపెట్టుకుంది. ఐదు సార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్‌కు ఇది ఏ మాత్రం ఆమోదయోగ్యమైన ప్రదర్శన కాదు. జట్టు నిండా స్టార్లు ఉన్నా అంచనాలకు తగ్గట్లు రాణించలేకపోయింది. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ వైఫల్యం ముంబై పతనాన్ని శాసించింది. ఈ ఘోర పరాజయాన్ని సీరియస్‌గా తీసుకున్న ముంబై ఇండియన్స్.. వచ్చే సీజన్‌లో టైటిల్ గెలవడమే లక్ష్యంగా జట్టును సిద్ధం చేస్తోంది. జట్టును వీడాలని నిర్ణయించుకున్న కెప్టెన్ హార్దిక్ పాండ్యాను అడ్డు పెట్టుకొని తమకు కావాల్సిన ఆటగాళ్లను ఇతర జట్ల నుంచి ట్రేడ్ చేసుకునేందుకు ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు చెందిన ఇషాన్ కిషన్, శివాంగ్ కుమార్ లేదా దేశీయ పేసర్, ఒక ఓవర్‌సీస్ పేసర్‌ను జట్టులోకి తెచ్చుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది. టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఈ ట్రేడ్ డీల్ గురించి తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా చెప్పడం తీవ్ర చర్చనీయాంశమైంది. 'సీఎస్‌కే, కేకేఆర్ కాకుండా ముంబై ఇండియన్స్ ఇతర జట్ల వైపు కూడా చూడవచ్చుహార్దిక్ పాండ్యాకు బదులుగా ఒక భారతీయ బ్యాటర్, ఒక విదేశీ/భారతీయ బౌలర్ కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ముంబై డీల్‌కు ప్రయత్నించవచ్చు. గతంలో ముంబై ఆటగాడిగా ఉన్నఇషాన్ కిషన్‌ను హార్దిక్ పాండ్యాకు బదులుగా వారు అడగవచ్చు. ఇషాన్ కిషన్, శివాంగ్ కుమార్ లాంటి ఆటగాడు వస్తే హార్దిక్ పాండ్యాకు సమాన విలువ లభిస్తుంది.'అని అశ్విన్ పేర్కొన్నాడు.అయితే అశ్విన్ చెప్పిన మాటలు వాస్తవమేనని పలువురు క్రికెట్ పండిట్స్ అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ముంబై ఇండియన్స్‌కు ఇషాన్ కిషన్ వంటి ఇండియన్ టాపార్డర్ బ్యాటర్ అవసరం ఉంది. అలాగే శివాంగ్ కుమార్ వంటి స్పిన్నర్‌తో పాటు ఓవర్‌సీస్ పేసర్, ఇండియన్ పేసర్ కూడా కావాలి. హార్దిక్ పాండ్యాను అడ్డు పెట్టి తమకు కావాల్సిన ఆటగాళ్ల కోసం ముంబై.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో సంప్రదింపులు జరపవచ్చు. అంతేకాకుండా ఇషాన్ కిషన్ గతంలో ముంబై ఇండియన్స్‌కు మెరుగ్గా ఆడాడు. ప్రస్తుతం అతను సూపర్ ఫామ్‌లో ఉండటమే కాకుండా ఇండియన్ ఐకాన్ ప్లేయర్‌గా ఎదుగుతున్నాడు. కాబట్టి అతని కోసం ముంబై గట్టిగా ప్రయత్నించే అవకాశం ఉంది. అయితే ఈ డీల్‌కు కావ్యమారన్ నేతృత్వంలోని సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ అంగీకరించపోవచ్చని ఆ జట్టు ఫ్యాన్స్ అంటున్నాడు. నితీష్ రెడ్డి రూపంలో జట్టులో మంచి పేస్ ఆల్‌రౌండర్ ఉన్నాడని, హార్దిక్ పాండ్యా కోసం ఇషాన్ కిషన్ వంటి కీలక బ్యాటర్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ వదులుకోదని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# వామప్ మ్యాచ్‌లో తేలిపోయిన భారత బౌలర్లు!



శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు సన్నాహకంగా సాగుతున్న వామప్ మ్యాచ్‌లో భారత బౌలర్లు తేలిపోయారు. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై శ్రీలంక ఎలెవన్ బ్యాటర్లు అద్భుతమైన బ్యాటింగ్‌తో భారీ స్కోర్ నమోదు చేశారు. ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక ఎలెవన్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్లకు 363 పరుగులు చేసింది. నిషాన్ ఫెర్నాండో(65 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్‌తో 66), రావిందు రసంతా(143 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 71), కెప్టెన్ సోనాల్ దినుషా(72 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 52) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(2/64), కుల్దీప్ యాదవ్(2/76), మానవ్ సుతార్(2/33) రెండేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, యువ బౌలర్ సరాన్ష్ జైన్ ఒక్క వికెట్ తీయలేకపోయారు. జస్‌ప్రీత్ బుమ్రా స్థానంలో జట్టులోకి వచ్చిన అకిబ్ నబీకి బౌలింగ్ చేసే అవకాశం ఇవ్వలేదు. భారత పేలవ ఫీల్డింగ్ కూడా శ్రీలంక బ్యాటర్లకు కలిసొచ్చింది. పలు క్యాచ్ డ్రాప్‌లతో శ్రీలంక బ్యాటర్లు ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక బ్యాటర్లను భారత బౌలర్లు ఇబ్బంది పెట్టలేకపోయారు. పూర్తిగా గ్రీనీష్ వికెట్‌పై సిరాజ్, ప్రసిధ్ కృష్ణ ప్రభావం చూపలేకపోయారు. దాంతో తొలి సెషన్‌లో శ్రీలంక బ్యాటర్లు పూర్తి ఆధిపత్యం చెలాయించారు. వన్డే తరహా బ్యాటింగ్‌తో చెలరేగిన ఓపెనర్ నిషాన్ ఫెర్నాండో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. సెంచరీ దిశగా సాగిన అతన్ని కేఎల్ రాహుల్ రనౌట్ చేశాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 110 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. తొలి సెషన్ ముగిసేసరికి శ్రీలంక ఎలెవన్ వికెట్ నష్టానికి 138 పరుగులు చేసింది. రెండో సెషన్‌లోనూ శ్రీలంక బ్యాటర్లు చెలరేగారు. రావిందు రసంతా(71) హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. పాసిందు సూరియాబండార రెండో వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. అతన్ని జడేజా క్లీన్ బౌల్డ్ చేశాడు. సెంచరీ దిశగా సాగిన రావిందు రసంతాను మానవ్ సుతార్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. పవన్ రత్నాయకే(39)ను గుర్నూర్ బ్రార్ ఔట్ చేయడంతో శ్రీలంక 246/4తో రెండో సెషన్‌ను ముగించింది. ఈ సెషన్‌లో ఇరు జట్లు సమంగా నిలిచాయి. మూడో సెషన్‌లో భారత స్పిన్నర్లు చెలరేగారు. కెప్టెన్ సోనాల్ దినుషా(52) హాఫ్ సెంచరీతో రాణించినా.. మిగతా బ్యాటర్లను పెవిలియన్‌కు చేర్చారు. అహన్ విక్రమసింఘే(31), అంజాలా బండార(13)ను కుల్దీప్ యాదవ్ ఔట్ చేయగా.. రమేష్ మెండీస్(32)ను జడేజా క్యాచ్ ఔట్ చేశాడు. సోనాల్ దినుషాను మానవ్ సుతార్ ఔట్ చేయగా.. దిలుమ్ సుదీర, కేశర నువాంత మరో వికెట్ పడకుండా తొలి రోజు ఆటను ముగించారు.



# తలుపు వేసి ఉంటే ఎవరికీ ఎంట్రీ లేదు

- ధోనీ రూమ్ రూల్ చెప్పిన అజింక్య రహానే

భారత క్రికెట్ చరిత్రలో ఎంఎస్ ధోనీ సృష్టించిన ఇంపాక్ట్ మరువలేనిది. మైదానంలో ఎంతో ప్రశాంతంగా ఉండే ధోనీ, మైదానం వెలుపల కూడా యువ ఆటగాళ్లకు సలహాలు సూచనలు ఇస్తుంటాడు. విదేశీ టూర్లు లేదా ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో జాతీయ, అంతర్జాతీయ ఆటగాళ్లు స్వేచ్ఛగా వచ్చి మాట్లాడటానికి, అతడి రూమ్ ఒక అడ్డాగా మారేది. ఈ క్రమంలో టీమిండియాతో పాటు చెన్నై సూపర్ కింగ్స్, రైజింగ్ పుణె సూపర్ జెయింట్స్ జట్ల తరఫున ధోనీతో కలిసి ఆడిన అజింక్య రహానే ఆయన రూమ్ కల్చర్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'ఓవర్‌ల్యాప్ క్రికెట్' యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన రహానే, ధోనీ ఎంతో ప్రశాంతమైన, సాధారణమైన మనిషి అని కొనియాడాడు. "హోటల్‌లో ఆయన గది తలుపులు దాదాపు 24 గంటలూ తెరిచే ఉండేవి. జట్టులోని 10 నుంచి 15 మంది ఆటగాళ్లు, ఒక్కోసారి జట్టు మొత్తం ఆయన గదిలోనే గడిపేవారు. అయితే అక్కడ అందరూ తప్పక పాటించాల్సిన ఒకే ఒక నిబంధన ఉంది. అదేమిటంటే ధోనీ రూమ్ డోర్ క్లోజ్ చేసి ఉంటే, ఎవరూ లోపలికి వెళ్లడానికి అనుమతి ఉండదు. ఇది పేపర్‌పై రాయని ఓ రూల్" అని రహానే వెల్లడించాడు. మరోవైపు, కాలి గాయం కారణంగా ఎంఎస్ ధోనీ ఐపీఎల్ 2026 సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. 40 ఏళ్లు పైబడ్డ ధోనీ ఐపీఎల్ 2026లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఒక్క మ్యాచ్ కూడా ఆడకపోవడంతో అతడి భవిష్యత్తు క్రికెట్ కెరీర్‌పై సందేహాలు నెలకున్నాయి. మేనేజ్‌మెంట్ లేదా ధోనీ నుంచి కూడా వచ్చే సీజన్లలో ఆడటంపై ఎలాంటి అధికారిక సమాచారం వెలువడలేదు. ఇక 38 ఏళ్ల అజింక్య రహానే ఇటీవల అన్ని రకాల క్రికెట్ ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే.భారత్ తరఫున చివరిగా ఆడిన మూడేళ్ల తర్వాత తన సుదీర్ఘ ప్రయాణానికి ముగింపు పలికాడు. 2011 నుంచి 2023 మధ్య కాలంలో రహానే 85 టెస్టులు, 90 వన్డేలు, 20 టీ20ల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. జట్టు సాధించిన పలు చారిత్రాత్మక విజయాల్లో కీలక పాత్ర పోషించాడు.



# తన్వీ శర్మకు షాక్

- రక్షిత శ్రీ చేతిలో అనూహ్య ఓటమి
- కొరియా ఓపెన్ మాస్టర్స్ బ్యాడ్మింటన్

**సియోల్ (దక్షిణ కొరియా):** తైపీ ఓపెన్ విజయంతో టైటిల్ ఫేవరేట్‌గా కొరియా మాస్టర్స్ సూపర్ 300 టోర్నమెంట్‌లో అడుగుపెట్టిన తన్వీ శర్మకు అనూహ్య షాక్ తగిలింది. శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో సహచర భారత షట్లర్ రక్షిత శ్రీ సంతోష్ రామ్‌రాజ్ చేతిలో తన్వీ శర్మ పరాజయం పాలైంది. మూడో సీడ్ తన్వీ శర్మ 21-18తో తొలి గేమ్‌ను గెల్చుకుని ముందంజ వేసినా.. రక్షిత శ్రీ తర్వాత వరుస గేముల్లో పుంజుకుంది. 21-19, 21-18తో ఉత్కంఠగా సాగిన గేముల్లో రక్షిత శ్రీ పైచేయి సాధించి సెమీఫైనల్లోకి ప్రవేశించింది. మహిళల సింగిల్స్ మరో క్వార్టర్‌ఫైనల్లో అస్మిత చాలిహ సత్తా చాటింది. గంటకు పైగా, మూడు గేముల పాటు సాగిన హోరాహోరీ మ్యాచ్‌లో 20-22, 21-15, 21-19తో టాప్ సీడ్ హినా అకెచి (జపాన్)పై మెరుపు విజయం సాధించింది. నేడు జరిగే సెమీఫైనల్లో అస్మిత చాలిహతో రక్షిత శ్రీ తలపడనుంది. ఇద్దరు భారత షట్లర్లు పోటీపడుతున్న సెమీఫైనల్ కావటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. మెన్స్ డబుల్స్‌లో కృష్ణ ప్రసాద్, పృథ్వీ కృష్ణమూర్తి జోడీ 7-21, 8-21తో మలేషియా షట్లర్ల చేతిలో ఓటమి చెందారు.




# నేడు ఇండియన్ ఫైట్ లీగ్

## గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఎంఎంఏ పోటీలు

హైదరాబాద్: మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ (ఎంఎంఏ) లీగ్‌లో ఫ్రాంచైజీ తరహా పోటీలు ఇండియన్ ఫైట్ లీగ్ (ఐఎఫ్‌ఎల్)కు హైదరాబాద్ వేదిక కానుంది. నేడు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా తొలిసారి ఇండియన్ ఫైట్ లీగ్ జరుగనుంది. ఐఎఫ్‌ఎల్‌లో హైదరాబాద్, నార్త్‌ఈస్ట్ జట్ల తరఫున 24 మంది ఫైటర్లు పోటీపడనున్నారు. ఈ పోటీల్లో భారత ఫైటర్లతో పాటు విదేశీ ఫైటర్లు సైతం బరిలోకి దిగుతున్నారు. ఇండియన్ ఫైట్ లీగ్ పోటీలతో హైదరాబాద్‌తో పాటు భారత్‌లో మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్‌కు ఆదరణ పెరుగుందనే విశ్వాసం నిర్వాహకులు వెలిబుచ్చారు. నేడు ఓవరాల్‌గా 12 ఫైట్స్ జరుగనుండగా.. అందులో రెండు మెగా ఫైట్స్ ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో

# చెమటోడ్చిన పేసర్లు

- శ్రీలంక ఎలెవన్ 363/8
- కుల్‌దీప్, జడేజా మాయాజాలం
- 3 రోజుల వార్మప్ మ్యాచ్ తొలి రోజు

**కొలంబో (శ్రీలంక):** శ్రీలంక గడ్డపై నాణ్యమైన స్పిన్‌ను ఎదుర్కొనేందుకు భారత బ్యాటర్లకు చక్కటి ప్రాక్టీస్ లభిస్తుందనుకున్న మూడు రోజుల వార్మప్ మ్యాచ్ తొలి రోజు మన పేసర్లు చెమటోడ్చాల్సి వచ్చింది. టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీలంక ఎలెవన్ పరుగుల వేటలో మెప్పించింది. ఏడుగురు బ్యాటర్లు 30 ప్లస్ పరుగులు చేయగా, ముగ్గురు బ్యాటర్లు అర్ధ సెంచరీలు సాధించారు. దీంతో వికెట్ల వేటలో భారత బౌలర్లకు చుక్కెదురైంది. ఆఖర్లో స్పిన్నర్లు కుల్‌దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, మానవ్ సుతార్ వికెట్లు పడగొట్టడంతో తొల రోజు ఆటలో భారత్‌కు కాస్త ఊరట దక్కింది. శ్రీలంక ఎలెవెన్ తొలి ఇన్నింగ్స్‌లో 90 ఓవర్లలో 8 వికెట్లకు 363 పరుగులు చేసింది. భారత స్పిన్నర్లు కుల్‌దీప్ యాదవ్ (2/76), రవీంద్ర జడేజా (2/64), మానవ్ సుతార్ (2/33) రెండేసి వికెట్లు పడగొట్టారు. పేసర్లలో గుర్నూర్ బరార్ (1/49) ఒక్కడే వికెట్ తీయగలిగాడు.

శనివారం , ఆగస్టు 08, 2026

మన ప్రజావాణి
ప్రజావాణి
తెలుగు డైలీ

15

## 'కొరియన్ కనకరాజు'కు అదిరిపోయే ఆరంభం




వరుణ్ తేజ్ హీరోగా నటించిన హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ 'కొరియన్ కనకరాజు' బాక్సాఫీస్ వద్ద శుభారంభం చేసింది. వినూత్నమైన ప్రచారంతో విడుదలకు ముందే మంచి హైప్ సంపాదించుకున్న ఈ చిత్రం, ఇప్పుడు బలమైన అడ్వాన్స్ బుకింగ్స్, ప్రీమియర్ షోల నుంచి వచ్చిన మంచి టాక్‌తో మంచి వసూళ్ల దిశగా దూసుకెళతోంది. వరుస పరాజయాల తర్వాత వరుణ్ తేజ్ కెరీర్‌కు ఈ సినిమా విజయం అత్యంత కీలకంగా మారింది. సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న ఆసక్తికి అడ్వాన్స్ బుకింగ్స్ అద్దం పట్టాయి. ముఖ్యంగా చివరి 24 గంటల్లో టికెట్ల అమ్మకాలు భారీగా పెరిగాయి. ప్రముఖ ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మైషోలో మాత్రమే సుమారు 33 వేలకు పైగా టికెట్లు అమ్ముడవడం విశేషం. దీనికి తోడు విడుదలకు ముందు రోజు హైదరాబాద్ సహా పలు నగరాల్లో ఏర్పాటు చేసిన పెయిడ్ ప్రీమియర్ షోలకు అద్భుతమైన స్పందన లభించింది. చాలా షోలు హౌస్‌ఫుల్ కాగా, సినిమా చూసిన ప్రేక్షకులు సోషల్ మీడియా వేదికగా ప్రశంసలు కురిపిస్తున్నారు. ముఖ్యంగా వరుణ్ తేజ్ కామెడీ టైమింగ్, ఆయన నటన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. సినిమాలోని కొన్ని కామెడీ సన్నివేశాలు థియేటర్లలో కడుపుబ్బా నవ్విస్తున్నాయని, హారర్‌తో కూడిన వినోదం బాగా వర్కౌట్ అయిందని పాజిటివ్ ఫీడ్‌బ్యాక్ వస్తోంది. ప్రమోషన్ల సమయంలో వరుణ్ తేజ్ వ్యక్తం చేసిన ధీమాకు తగ్గట్టుగానే సినిమా ఉందని ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద పెద్ద సినిమాల నుంచి గట్టి పోటీ లేకపోవడం కూడా 'కొరియన్ కనకరాజు'కు కలిసొచ్చే అంశంగా ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ సానుకూల పరిస్థితుల్లో తొలి వారాంతంలో సినిమా భారీ వసూళ్లను నమోదు చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మొత్తంగా మంచి బజ్, పాజిటివ్ టాక్‌తో మొదలైన 'కొరియన్ కనకరాజు' వరుణ్ తేజ్‌కు చాలా కాలంగా ఎదురుచూస్తున్న విజయాన్ని అందిస్తుందో లేదో చూడాలి.

# ఓటీటీ లోకి జన నాయగన్

తమిళనాడు ముఖ్యమంత్రి, కోలీవుడ్ సూపర్ స్టార్ దళపతి విజయ్ నటించిన ఆఖరి చిత్రం 'జన నాయగన్' (తెలుగులో 'జన నాయకుడు'). రాజకీయాల్లోకి పూర్తిస్థాయిలో అడుగుపెట్టడానికి ముందు విజయ్ నటించిన సినిమా కావడంతో, మొదటి నుంచి ఈ ప్రాజెక్ట్‌పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. వాస్తవానికి ఈ ఏడాది సంక్రాంతికి విడుదల కావాల్సిన ఈ సినిమా సెన్సార్ వివాదాలు, తదితర కారణాల వల్ల పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు అన్ని అడ్డంకులను దాటుకుని జూలై 23న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో థియేటర్లలో విడుదలైంది. మొదటి షో నుంచే మిక్స్‌డ్ టాక్ సొంతం చేసుకున్నప్పటికీ, విజయ్ క్రేజ్ కారణంగా ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద చెప్పుకోదగిన కలెక్షన్స్ రాబట్టింది. ఇప్పుడీ సినిమా ఓటీటీ ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అయింది. 'జన నాయగన్' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'జీ5' ఫ్యాన్సీ రేటుకు దక్కించుకుంది. లేటెస్ట్ రిపోర్ట్స్ మేరకు, ఈ సినిమా ఆగస్టు 21వ తేదీ నుంచి జీ5 లో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. ఒరిజినల్ తమిళ వెర్షన్‌తో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి ఈ చిత్రాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. త్వరలోనే దీనిపై ఓటీటీ సంస్థ నుంచి అధికారిక ప్రకటన రానుంది. మాస్ చిత్రాల దర్శకుడు హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ భారీ యాక్షన్ డ్రామాను కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె. నారాయణ దాదాపు రూ.500 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మించారు. ఈ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా, మమితా బైజు ఒక ముఖ్యమైన పాత్రలో ఆకట్టుకుంది. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ పవర్‌ఫుల్ విలన్‌గా మెప్పించారు. వీరితో పాటు ప్రకాష్ రాజ్, ప్రియమణి, గౌతమ్ వాసుదేవ్ మీనన్, నాజర్, నరైన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతం అందించారు.




## భావోద్వేగభరితంగా 'విశ్వనాథ్ & సన్స్' ట్రైలర్ !



తమిళ కథానాయకుడు సూర్య నటిస్తున్న స్ట్రయిట్ తెలుగు చిత్రం 'విశ్వనాథ్ & సన్స్' వెంకీ అట్లూరి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఆగస్టు 14, 2026న ప్రపంచవ్యాప్తంగా చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ చిత్రం ట్రైలర్‌ను శుక్రవారం (నేడు) విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్‌ను గమనిస్తే ఫ్యామిలీ ఎమోషన్స్‌తో రూపొందుతోన్న కుటుంబ కథా చిత్రంగా 'విశ్వనాథ్ & సన్స్' ప్రేక్షకుల ముందుకు రాబోతుందనే విషయాన్ని ట్రైలర్ ద్వారా మేకర్స్ మరోసారి స్పష్టం చేశారు. 'నా బాబు ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ కొట్టాలి' అంటూ రాధికా శరత్ కుమార్ డైలాగ్ నుంచి, గెలిచే వరకు ఆగకూడదు.. గెలిచిన తరువాత ఆ గెలుపు గురించి ఎక్కువ మాట్లాడకూడదు అంటూ సూర్య చెప్పే డైలాగ్ వరకు ట్రైలర్ ఆద్యంతం ఎంతో భావోద్వేగభరితంగా అనిపిస్తుంది. 'నీ సీటు చాలా స్ట్రాంగ్', 'ఇప్పుడు ఎందుకు చంద్రముఖిలో జ్యోతికలా బిహేవ్ చేస్తున్నావు' అంటూ కథనాయిక మమితా బైజు సూర్యను టీజ్ చేస్తూ చెప్పే సంభాషణలు ఫన్నీగా అనిపించాయి. ట్రైలర్‌లో ఎమోషన్స్, సెన్సిటివ్ ఎంటర్‌టైన్‌మెంట్, సెంటిమెంట్ ఇలా అన్నీ మిక్స్ చేసి దర్శకుడు సినిమా కథాంశాన్ని ఆడియన్స్‌కు ట్రైలర్ ద్వారా హింట్ ఇచ్చే ప్రయత్నం చేశాడు. నలభై ఏళ్ల వయసులో అంతర్జాతీయ పిస్టల్ షూటర్‌గా సూర్య ఎలా ఎదిగాడు? అనే అంశాన్ని ఈ చిత్రంలో చూపించబోతున్నారు. ట్రైలర్‌తో ఆసక్తి కలిగించి సినిమా గురించి వెయిట్ చేసే విధంగా దర్శకుడు వెంకీ అట్లూరి చేసిన ట్రైలర్ కట్ బాగుంది. జీవీ ప్రకాష్ కుమార్ నేపథ్య సంగీతం ఆహ్లాదంగా అనిపించింది.

## ట్రెడిషనల్ లుక్ లో క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్.. రితికా నాయక్ లేటెస్ట్ పిక్స్!



టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న ఢిల్లీ భామ రితికా నాయక్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. తన నటనతోనే కాకుండా, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో కుర్రకారు హృదయాలను దోచుకుంటోంది. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా షేర్ చేసిన ట్రెడిషనల్ ఫొటోషూట్ పిక్స్ నెట్టింట విపరీతంగా వైరల్ అవుతున్నాయి. సాంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోతూ అభిమానులను అలరిస్తున్న రితికా నాయక్ లేటెస్ట్ విశేషాలు మీకోసం. టాలీవుడ్‌లో లక్కీ హీరోయిన్‌గా ముద్ర: ఢిల్లీ నుంచి వచ్చిన రితికా నాయక్ చాలా తక్కువ సమయంలోనే తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ఇప్పటివరకు చేసిన సినిమాలన్నీ మంచి విజయాన్ని సాధించడంతో ఆమెను టాలీవుడ్‌లో లక్కీ హీరోయిన్‌గా అభివర్ణిస్తున్నారు. ఇక కెరీర్ ప్రారంభంలోనే వరుస విజయాలు అందుకోవడం వల్ల ఆమెకు అవకాశాలు వెల్లువలా వస్తున్నాయి. తన క్యూట్‌నెస్‌తో ప్రతి సినిమాలోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు.యంగ్ హీరో విశ్వక్ సేన్ నటించిన 'అశోకవనంలో అర్జున కళ్యాణం' సినిమాతో రితికా తెలుగు తెరపై మెరిశారు. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా, తన నటనతో మంచి మార్కులు కొట్టేశారు. ఆ తర్వాత నేచురల్ స్టార్ నాని నటించిన 'హాయ్ నాన్న' సినిమాలో ఆయన కూతురిగా చిన్న పాత్ర పోషించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఇక అనంతరం తేజా సజ్జ సరసన వచ్చిన 'మిరాయ్' చిత్రంతో బిగ్గెస్ట్ హిట్ కొట్టారు. ఇటీవల వచ్చిన 'కొరియన్ కనకరాజు' కూడా విజయం సాధించడంతో ఆమె హ్యాట్రిక్ సక్సెస్‌లను తన ఖాతాలో వేసుకున్నారు.

## నాగార్జున చేతుల మీదుగా 'పళ్ల బురుసు' ట్రైలర్..

### కథలో ఊహించని మలుపు



అక్కినేని నాగార్జున చేతుల మీదుగా 'పళ్ల బురుసు' సినిమా ట్రైలర్ విడుదలైంది. ఉదయ్ చౌహాన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఆగస్టు 14న సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. 'పళ్ల బురుసు' ట్రైలర్‌ను విడుదల చేసిన నాగార్జున.. ఇది కేవలం వినోదాత్మక చిత్రం మాత్రమే కాదని, ప్రతి కుటుంబానికి దగ్గరగా ఉండే భావోద్వేగాలను చూపించే సినిమా అని సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఆగస్టు 14 నుంచి థియేటర్లలో తప్పకుండా చూడాలని ప్రేక్షకులను కోరారు.ట్రైలర్ ఆరంభం నుంచే ఆసక్తిని పెంచుతోంది. తన కొడుకు టూత్‌బ్రష్ కొనివ్వలేదంటూ ఓ వృద్ధుడు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తాడు. చిన్న విషయానికి పోలీస్ కేసా అంటూ అక్కడున్న వాళ్లంతా ఆశ్చర్యపోతారు. అయితే కథ ముందుకు సాగేకొద్దీ తండ్రి మనసులోని బాధ బయటపడుతుంది. కొడుకుతో పెరిగిన దూరం, తన మాట వినిపించాలనే తండ్రి తపనను దర్శకుడు భావోద్వేగంగా చూపించాడు.'పళ్ల బురుసు' ట్రైలర్‌లో మరో సన్నివేశం మరింత ఆసక్తి కలిగిస్తుంది. కథానాయకుడు తన సమాధిని తానే తవ్వుకుంటూ కనిపిస్తాడు. ఆ సన్నివేశం వెనుక ఉన్న కారణం ఏంటన్న ఆసక్తిని ట్రైలర్ పెంచింది. హాస్యాన్ని, భావోద్వేగాలను సమంగా మేళవిస్తూ కుటుంబ బంధాల్లో వస్తున్న మార్పులను సినిమా చూపించబోతోందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. అన్నపూర్ణ స్టూడియోస్, ఎపిక్ స్టూడియోస్ సంయుక్తంగా ఈ 'పళ్ల బురుసు' చిత్రాన్ని నిర్మించాయి. గోమతి, ప్రజ్వల్ యాద్మ, సుజాత కీలక పాత్రలు పోషించారు. పవన్ సీహెచ్ సంగీతం అందించగా, వినోద్ కె. బంగారి సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహించారు.

## 'ధురంధర్' ప్రభంజనం..

### వరల్డ్ నెం.1 నాన్-ఇంగ్లీష్ చిత్రంగా రికార్డ్



బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' అంతర్జాతీయ స్థాయిలో అరుదైన ఘనతను దక్కించుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వీక్షణలు పొందిన నాన్-ఇంగ్లీష్ చిత్రంగా ఈ సినిమా రికార్డు సృష్టించింది. ఈ విషయాన్ని నెట్‌ఫ్లిక్స్ కో-సీఈవో టెడ్ సరాండోస్ వెల్లడించారు.'ఎక్స్‌ప్రెస్ అడ్డా' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, , ఈ ఏడాది అమెరికా, యూకే చిత్రాల తర్వాత అంతర్జాతీయంగా అత్యధిక వ్యూస్ సాధించిన చిత్రంగా 'ధురంధర్' నిలిచిందని పేర్కొన్నారు. గణాంకాల ప్రకారం, 2026 జనవరి నుంచి జూన్ మధ్య కాలంలో ఈ సినిమా ఏకంగా 37 మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకుంది. ఏకకాలంలో 22 దేశాల్లో నెట్‌ఫ్లిక్స్ చార్టులలో ఈ చిత్రం అగ్రస్థానంలో నిలవడం విశేషం.ఆదిత్య ధర్ దర్శకత్వంలో రెండు భాగాలుగా రూపొందిన ఈ ఫ్రాంచైజీ, ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద రూ. 3,100 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను రాబట్టి సత్తా చాటింది. 2025 డిసెంబర్‌లో విడుదలైన మొదటి భాగం ఘనవిజయం సాధించగా, ఈ ఏడాది మార్చిలో వచ్చిన సీక్వెల్ 'ధురంధర్: ది రివెంజ్' భారత్‌లో రూ. 1,000 కోట్ల నెట్ వసూళ్లు సాధించిన తొలి బాలీవుడ్ చిత్రంగా చరిత్ర సృష్టించింది.భారతీయ కంటెంట్‌కు అంతర్జాతీయంగా ఆదరణ విపరీతంగా పెరుగుతోందని టెడ్ సరాండోస్ కొనియాడారు. 2024 నుంచి ప్రతీ వారం ఏదో ఒక భారతీయ సినిమా లేదా సిరీస్ నెట్‌ఫ్లిక్స్ గ్లోబల్ టాప్-10 జాబితాలో స్థానం సంపాదించుకుంటోందని ఆయన గుర్తుచేశారు. 'స్క్విడ్ గేమ్' లేదా 'మనీ హీస్ట్' వంటి భారీ గ్లోబల్ హిట్స్ భారత్ నుంచి ఎప్పుడు వస్తాయని చాలామంది అడుగుతుంటారని, అయితే భారతీయ చిత్రాలు ఇప్పటికే ఆ స్థాయి ఘనతను తరుచూ సాధిస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com